




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 181 - గురువారం - 26 ఫిబ్రవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 24 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## ఏపీ ప్రజలకు మరో...
# గుడ్ న్యూస్..!!

**ఇకపై 24 గంటల పాటు సేవలు.. రాత్రి వేళల్లో కూడా..**

ఏపీ ప్రజలకు పోస్టల్ శాఖ తీపికబురు అందించింది. అదేంటంటే.. ఇక నుంచి ఎప్పుడైనా పోస్టులు పంపించుకోవచ్చు. పోస్టాఫీస్ పనివేళలతో ఇక నుంచి సంబంధం లేదు. రాత్రి వేళల్లో కూడా స్పీడ్ పోస్టులు, పార్శిల్స్ పంచుకోవచ్చు. ఈ మేరకు ఏపీ ప్రజలకు అవకాశం అందుబాటులోకి వచ్చింది.

ఏపీలోని ప్రజలకు పోస్టల్ శాఖ శుభవార్త అందించింది. ఇకపై 24 గంటల పాటు ఎప్పుడైనా పోస్టల్ సేవలు పొందవచ్చు. రాష్ట్రంలోని 11 నగరాల్లో 24/7 పోస్టల్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. విశాఖపట్నంతో పాటు విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, గుంతకల్లు సిటీల్లో నిరంతర పోస్టల్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు పోస్టల్ శాఖ అధికారులు తాజాగా ఈ సేవను ప్రారంభించగా.. ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఇక నుంచి 24 గంటల పాటు ప్రజలు స్పీడ్ పోస్టులు, పార్సిల్స్ పోస్టల్ శాఖ ద్వారా పంపించుకోవచ్చు. పని వేళలతో సంబంధం లేకుండా ఎప్పుడైనా సేవలు పొందవచ్చు. రాత్రి వేళల్లో కూడా అత్యవసరంగా ఏదైనా పంపించాలంటే వెంటనే పంపించవచ్చు.

**పనివేళల్లో మార్పులు...** ఇక ఏపీవ్యాప్తంగా ఉన్న 242 పట్టణాల్లో పోస్టాఫీస్ పనివేళల్లో మార్పులకు పోస్టల్ శాఖ శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న పనివేళలను 1 నుంచి 2 గంటల పాటు పొడిగించారు. దీని వల్ల ప్రజలకు మరింతగా పోస్టల్ శాఖలు

..2వ పేజీలో



# పునాది నాదే.. పూర్తిచేసేది నేనే..

## వెలిగొండకు జులై నాటికి శ్రీశైలం నీళ్లు తెస్తాం.. సీఎం చంద్రబాబు ప్రకటన

- రూ.436 కోట్లతో వెలిగొండ ఫీడర్ కాలువ ఆధునికీకరణకు శ్రీకారం
- ఐదేళ్లలో వైకాపా ఖర్చు పెట్టింది రూ.500 కోట్లే...
- ప్రాజెక్టు కట్టకుండానే జాతికి అంకితమంటూ జగన్ దొంగనాటకాలని ధ్వజం

**ఒంగోలు :** 'సుమారు 30 ఏళ్ల క్రితం మార్కాపురంలో పర్యటించా. ఇక్కడ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, శ్రీశైలం నీళ్లు అందించాలని కోరారు. 1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించా. వచ్చే జులైలో ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పూర్తికాని ప్రాజెక్టును 2024 మార్చిలో జాతికి అంకితం చేస్తున్నట్లు అప్పటి సీఎం జగన్ దొంగ నాటకమాడారని ఎద్దేవా చేశారు. మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె సమీపంలో రూ.436 కోట్లతో చేపట్టనున్న వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ ఆధునికీకరణ పనులకు బుధవారం సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం సొరంగంలో జరుగుతున్న పనులను దృశ్య మాధ్యమం ద్వారా పరిశీలించి, ఇంజినీర్లతో మాట్లాడారు. ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కాపురంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రధానాంశాలివీ..

**ఈ ఏడాది వెలిగొండ.. వచ్చే ఏడాది పోలవరం...**

పేదలకు దన్నుగా నిలవడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేయూతనివ్వడమే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం, పోలవరం, మదనపల్లె జిల్లాలను ఏర్పాటు చేశాం. గతేడాది హంద్రీనీవా ప్రాజెక్టుపై దృష్టి సారించాను. ఈ ఏడాది వెలిగొండ, వచ్చే సంవత్సరం పోలవరం పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. వెలిగొండకు



రూ.9 వేల కోట్లు కావాలి. ఇప్పటి వరకు రూ.5,455 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ఐదేళ్ల పాలనలో రూ.500 కోట్ల పనులే చేసింది. 2021 అక్టోబరు 7న ఒంగోలులో జరిగిన సభలో జగన్ మాట్లాడుతూ 2022 ఆగస్టు నెలాఖరుకల్లా వెలిగొండ పూర్తిచేస్తామని ప్రకటించారు. తర్వాత చీమకుర్తి, మార్కాపురం బహిరంగ సభల్లోనూ ఇదిగో ప్రాజెక్టు పూర్తి చేసేస్తున్నామంటూ ప్రజలను మభ్యపెట్టారు. చివరకు ప్రాజెక్టు కట్టకుండానే జాతికి అంకితం అంటూ మోసం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తిచేసేందుకు మరో రూ.2 వేల కోట్లు కావాలి. మేం వచ్చాక 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు పెట్టాం. మార్కాపురం జిల్లాలో ఫ్లోరైడ్ 2.5- 5 పీపీఎం, కొన్నిచోట్ల 4-7 వరకు ఉంది. ఫ్లోరైడ్ ప్రభావిత ఈ ప్రాంత ప్రజలకు తాగునీరందించేందుకు వచ్చే జులై నాటికి నీళ్లు పారిస్తాం. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు వద్దకు ఏడుసార్లు వచ్చి పరిశీలించారు. ప్రతి సోమవారం ఎంత మేర పని జరిగిందని నివేదిక తీసుకుని, పనితీరు పర్యవేక్షిస్తున్నాం. గోదావరి జలాలను నల్లమలసాగర్‌కు తీసుకొచ్చే పనులు చేపడతాం. రాయలసీమతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఇక్కడి నుంచి ఉద్యాన ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేందుకు చేయూతనిస్తాం.

**అసెంబ్లీకి రాకుండా గోల చేస్తున్నారు...** జనం ఓట్లు వేస్తేనే

..2వ పేజీలో

# జాబ్ మేళాలతో...
# లక్ష ఉద్యోగాలు..!!

క్లస్టర్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఒక పరిశ్రమతో పాటు అనుబంధ తయారీ రంగాలను కూడా అదే వ్యవస్థలోకి తీసుకురావాలనేది దీని లక్ష్యం. ఉదాహరణకు ఐఫోన్‌లో డిజైన్, మార్కెటింగ్ మినహా మిగిలిన తయారీ అంతా ఫాక్స్‌కాన్ చేస్తుంది. ఆ ఫోన్‌లో వివిధ విభాగాలను 2వేల మంది సరఫరాదారులు అందిస్తారు. వీరందరినీ ఒకే వ్యవస్థలోకి తీసుకురావడమే క్లస్టర్. భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా గ్లాస్ వినియోగం పెరుగుతుంది. దాని తయారీ యంత్రాలను ఉత్పత్తి చేసే సంస్థలను కూడా ఒకే క్లస్టర్‌లోకి తీసుకువస్తాం. ర్యాపిడ్ ప్రొటోటైపింగ్

..2వ పేజీలో

- 22 క్లస్టర్ల ద్వారా పరిశ్రమల విస్తరణ, ఉపాధి
- నైపుణ్యాభివృద్ధి శిక్షణతో 40 వేల మందికి కొలువులు
- మార్చినాటికి నైపుణ్యం పోర్టల్... శాసనసభలో మంత్రి లోకేశ్



**అమరావతి:** 'రాష్ట్రంలో ఇంతవరకు 1,587 జాబ్‌మేళాలు నిర్వహించి 1,08,747 మందికి ఉద్యోగాలిచ్చాం. నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్, సీడ్ యాప్ ద్వారా 74 వేల మందికి శిక్షణ ఇచ్చాం. అందులో 40 వేల మంది ఉద్యోగావకాశాలు కల్పించాం. వైకాపా ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉద్యోగులు వారి పార్టీ పనులు చేశారని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించలేదని సభ్యులు పేర్కొన్నారు. వీటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం' అని మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. బుధవారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, బుచ్చయ్య చౌదరి, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్‌రాజా, మద్దిపాటి వెంకట్రాజు తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పలు అంశాలు వెల్లడించారు. వివరాలివీ..

**22 క్లస్టర్ల ఆధారిత వ్యవస్థ ద్వారా అన్ని పరిశ్రమలూ ఏర్పాటు..**

'ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామనేది మన హామీ. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను గుర్తించాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ, సిమెంట్, కడప, చిత్తూరు జిల్లాల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ, నెల్లూరులో గ్లాస్, ఏసీలు, ప్రకాశం జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైజస్, స్టీల్ ఇలా...అనేక రకాల

అమెరికా ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇటు భారత్ తన నిజమైన స్నేహితుడి గడ్డపై అడుగుపెట్టింది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశం ఘన స్వాగతం పలికింది. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో మోదీ ప్రసంగిస్తుంటే.. ఎంపీలంతా మోదీ.. మోదీ.. అంటూ నినాదాలు చేయడం అందరినీ ఆకర్షించింది.



## భారత్‌కు ఇజ్రాయెల్
# నిజమైన స్నేహితుడు..

**పార్లమెంట్‌లో మోదీ ప్రసంగం.. చప్పట్లతో దద్దరిల్లిన సభ..**

ఇజ్రాయెల్ భారత్‌కు నిజమైన స్నేహితుడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ఆయన ప్రసంగించారు. కష్టకాలంలో ఇజ్రాయెల్ భారత్‌కు అండగా నిలిచిందని.. ఉగ్రవాదంపై పోరులో ఆ దేశం తమ భాగస్వామి అని చెప్పారు. ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి భారత్ పూర్తిగా వ్యతిరేకమన్న ప్రధాని.. దశాబ్దాలుగా ఉగ్రవాదంతో భారత్ పోరాడుతోందని తెలిపారు. కాగా ఇజ్రాయెల్‌కు మోదీ రావడం సంతోషంగా ఉందని ఆ దేశ ప్రధాని నెతన్యాహు అన్నారు. మోదీ తనకు సోదరుడిలాంటి వారని అన్నారు. తొలుత నమస్తే అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అధికార సభ్యులతో పాటు విపక్ష సభ్యులు కూడా ఆయన ప్రసంగానికి చప్పట్లు కొట్టారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య ఎంతో కాలం నుంచి స్నేహబంధం ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్

..2వ పేజీలో

# పునాదీ నాదే.. పూర్తిచేసేదీ నేనే..

**(మొదటిపేజి తరువాయి)** మేమంతా అసెంబ్లీకి వెళ్తున్నాం. జగన్ మాత్రం ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానంటూ గోల చేస్తున్నారు. నా తల్లిని, భార్యను తిడుతున్నారు. ఎవరెన్ని తిట్టినా లెక్క చేయను. రాష్ట్రం కోసం, రేపటి తరం భవిష్యత్తు కోసం పని చేస్తా. తెదేపాకు అండగా ఉన్న బీసీలను అన్ని రంగాల్లోనూ పైకి తీసుకొస్తా. సామాజిక న్యాయం కోసం ఎస్సీలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాం. ప్రజలు మరోసారి వైకుంఠపాళి ఆడొద్దు. కులం, మతం చూసి ఓటేస్తే రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుంది. ఓటుతో అండగా నిలబడితే అభివృద్ధి చేసి చూపిస్తాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



**నీరొస్తే కష్టాలు తొలగినట్లే: సీఎంతో రైతులు**

గంటవానిపల్లె సమీపంలోని ఫీడర్ కాలువ వద్ద హెలికాప్టర్ దిగిన ముఖ్యమంత్రికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల తెదేపా ఇన్‌ఛార్జులు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, అధికారులు స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు దోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గండి చెరువు నీటి సంఘం వైస్ ఛైర్మన్ అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భాజపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, రైతు సురవరం గండి వీరారెడ్డిలతో మాట్లాడారు.

## భారత్‌కు ఇజ్రాయెల్ నిజమైన స్నేహితుడు..

**(మొదటిపేజి తరువాయి)** ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తనకు ఆప్తమిత్రుడని మోదీ అన్నారు. భారత ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఇజ్రాయెల్ ఎంపీలు మోదీ.. మోదీ అంటూ నినాదాలు చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో మోదీకి ఘనంగా సన్మానం జరిగింది. అంతకుముందు ఇజ్రాయెల్‌లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. టెల్‌అవీవ్ ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ప్రధాని నెతన్యాహూ స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు ఇజ్రాయెల్‌లో మోదీ పర్యటిస్తారు. రెండు దేశాల మధ్య 10 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం జరగనుంది. ముఖ్యంగా ఐరన్ డోమ్ టెక్నాలజీని అందించేందుకు ఇజ్రాయెల్ ముందుకొచ్చింది. తొమ్మిదేళ్ల తరువాత ఇజ్రాయెల్‌లో మోదీ పర్యటిస్తున్నారు. ఇరాన్-అమెరికా మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. సతీసమేతంగా ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ స్వాగతం పలకడం అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రోటోకాల్‌ను పక్కనెట్టి నెతన్యాహూ ఎయిర్‌పోర్ట్‌లో మోదీని రిసీవ్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని మోదీ ఇజ్రాయెల్ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.



## వైకాపా పాలనలో ఆలయ వ్యవస్థ నాశనం

**శాసనసభలో ఎమ్మెల్యేల ధ్వజం**

**అమరావతి:** వైకాపా పాలనలో ఆలయ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని, పాలు, లడ్డూ, ప్రసాదాలు సహా అన్నీ కల్తీచేసి మహాపాపం చేశారని పలువురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. హిందూమత విశ్వాసాలను దెబ్బతీసేలా వ్యవహరించారని మండిపడ్డారు. శాసనసభలో బుధవారం దేవాదాయశాఖ బడ్జెట్ పై చర్చ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 2019-24 మధ్య రాష్ట్రానికి జె వైరస్ పట్టిందని విమర్శించారు. హుండీలో పడిన డబ్బులే స్వామికి, మిగిలినవన్నీ మావే అనేలా వ్యవహరించారని మండిపడ్డారు. 2024లో శ్రీకాళహస్తి ఆలయ రాబడి నెలకు రూ.20-90 లక్షల మధ్య ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3 కోట్లకు పైగా పెరిగిందని చెప్పారు. దేవుడి సొమ్ము బొక్కేసేవారిని నియంత్రిస్తే, ఆలయ రాబడి పెరిగిందని తెలిపారు.

**ఆలయాలపై వైకాపా నీచ రాజకీయం...** హిందూ ఆచారాలు, సంప్రదాయాలను వైకాపా ప్రభుత్వం మంటగలిపిందని, దేశంలో మరెక్కడా జరగని విధంగా అపచారాలు ఏపీలో జరిగాయని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. నాడు ఇతర మతాలకు చెందినవారిని ఆలయాల ఛైర్మన్లు, సభ్యులుగా నియమించారని విమర్శించారు. ఆలయ భూములను కాపాడేది కూటమి ప్రభుత్వమే అనే భరోసా ఇవ్వాలని కోరారు.

## ఏపీ ప్రజలకు మరో గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** అందనున్నాయని అధికారులు తెలిపారు. 24 గంటల సేవలతో పాటు పనివేళల పెంపు నిర్ణయం కూడా తీసుకున్నారు. ఇప్పటివరకు పోస్టాఫీస్ పనివేళల్లోనే స్పీడ్ పోస్టులు లేదా పార్సిల్స్ బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండేది. కానీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేందుకు పోస్టల్ శాఖ ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా సాంకేతికతను కూడా ఉపయోగించుకుంటోంది. ఇటీవల పోస్టల్ శాఖకు సంబంధఇంచిన ఐటీ 2.0 సాఫ్ట్‌వేర్‌ను జీపీవో, సబ్ పోస్ట్ ఆఫీసులకు లింక్ చేశారు. దీంతో పోస్టల్ సేవల్లో వేగం పెరిగింది.

**పోస్టల్ ఏటీఎంలు...** ఇక ఇప్పటివరకు పోస్ట్ మన ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులోకి లేకపోతే పోస్టల్ సిబ్బంది వెనక్కి తీసుకెళ్తారు. మనం మళ్లీ పోస్టాఫీసుకు వెళ్లి దీనిని తీసుకోవాల్సి ఉంటుంది. దూరపు ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఇంటికి పోస్ట్ వచ్చినప్పుడు, ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఇబ్బంది అవుతుంది. దీనిని పరిష్కరించేందుకు ఏటీఎంలను పోస్టల్ శాఖ అందుబాటులోకి వస్తుంది. దీని ద్వారా మీరు నెంబర్ ఎంటర్ చేసి మీ పోస్ట్ తీసుకోవచ్చు. హైదరాబాద్‌లోని కొన్ని సర్కిళ్లల్లో ఇలాంటి తరహా ఏటీఎంలను పోస్టల్ శాఖ ఇటీవల ప్రవేశపెట్టింది. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే పోస్టాఫీస్‌కు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

## కూటమి ప్రభుత్వంలో దేవాలయాలకు 150 శాతం పెరిగిన భక్తుల రద్దీ

**వైకాపా హయాంలో భక్తులకు మర్యాద, గౌరవం లేదు**

**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**అమరావతి:** కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాలకు వచ్చే భక్తులు 150% పెరిగారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. వైకాపా హయాంలో భక్తులకు గౌరవమే దక్కలేదని, అమర్యాదగా ప్రవర్తించారని.. దీంతో దేవాలయాలకు వెళ్లేవారి సంఖ్య కూడా తగ్గిపోయిందని విమర్శించారు. 'గత ప్రభుత్వంలో తగాదాలు, కొట్లాటలు చూశాం..కానీ భగవంతుడితో కూడా కొట్లాడే పరిస్థితి ఉంది. రామతీర్థం ఆలయంతో దేవాలయాల విధ్వంసం ప్రారంభించారు' అని ఆయన ధ్వజమెత్తారు. అసెంబ్లీలో బుధవారం ఆయన దేవాదాయశాఖకు గ్రాంట్ల అభ్యర్థనపై చర్చ అనంతరం మాట్లాడారు. 'శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 5వేల భజన మందిరాలకు శ్రీకారం చుట్టాం. 66 నియోజకవర్గాల్లో రూ.113.25 కోట్లతో 679 మందిరాలు నిర్మించాం. టిడ్కో కాలనీల్లో ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆలయాలు నిర్మిస్తాం' అని వివరించారు. గోదావరి పుష్కరాలను మహా కుంభమేళాకు మించి నిర్వహించేలా ప్రతిపాదనలు రూపొందించామని, వీటికి అదనపు నిధులు కేటాయించాలని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి నిధులు కోరాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సూచించారు. రాజమహేంద్రవరంలో ఉమామార్కండేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని, పట్టిసీమ దేవస్థానానికి ఫుట్‌బ్రిడ్జి నిర్మించాలని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి కోరారు. దళితవాడల్లో భజన మందిరాలను కల్యాణ మండపాలకు ఉపయోగించుకునేలా నిర్మించాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు.



## తిరుమల శ్రీవారి భక్తులకు అద్భుత అవకాశం..

**దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి.. ఛాన్స్ మిస్ అవ్వొద్దు..**

**తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్. తిరుమల శ్రీవారి వస్త్రాలను మీరు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. ఈ మేరకు టీటీడీ ఆన్ లైన్‌లో వేలం నిర్వహిస్తోంది. దీని ద్వారా భక్తులు వస్త్రాలను పొందవచ్చు. మార్చి 2వ తేదీ నుంచి ఇది ప్రారంభం కానుంది.**

తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త అందించింది టీటీడీ. తిరుమలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో స్వామివారికి భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఈ-వేలంలో విక్రయించనుంది. ఈ మేరకు ఆన్‌లైన్ ద్వారా వేలం నిర్వహించనుంది. ఈ వేలంలో భక్తులు తిరుమల శ్రీవారి వస్త్రాలను సంపాదించుకోవచ్చు. ఇక కొత్త వాటితో పాటు ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలను కూడా ఈ వేలంలో ఉంచనుంది. హాఫ్ సారీస్, సిల్క్, ఆర్డినరీ, ఆర్ట్ సిల్క్ చీరలకు ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించనున్నామని, భక్తులో పాల్గొని శ్రీవారి వస్త్రాలను సొంతం చేసుకోవచ్చని టీటీడీ తెలిపింది. మార్చి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ వేలం నిర్వహించనున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది. మొత్తం వారం రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది.



**ఎలా పాల్గొనాలంటే..?...** ఏపీ ప్రభుత్వం ఈ-కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అవ్వాలి. దాని ద్వారా ఈ వేలంలో పాల్గొనవచ్చు. ఇక అనుమానాల కోసం టీటీడీ వెబ్ సైట్ ష్ఫ్.అతీబమెుశ్రీఖ.శితీస్త్ర లేదా 0877-2264429 / 9959988470 నెంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఎన్నో ఏళ్లుగా టీటీడీలో స్క్రాప్ పేరుకుపోయింది. దీనిని తొలగించడంపై టీడీడీ దృష్టి పెట్టింది. 15 రోజుల్లో స్క్రాప్ గురించి సమాచారం అందించాలని అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులను టీటీడీ ఆదేశించింది. ఈ నివేదిక వచ్చిన ద్వారా వాటికి ఆన్ లైన్ వేలం నిర్వహించేందుకు టీటీడీ కసరత్తు చేస్తోంది. స్క్రాప్ మొత్తాన్ని విక్రయించేలా టీటీడీ సిద్ధమవుతోంది. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన స్క్రాప్‌ను క్లియర్ చేసే చర్యలు టీటీడీ చేపట్టింది. తాజాగా టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో 15 రోజులుగా స్క్రాప్‌కి సంబంధించిన సమాచారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

**అభిప్రాయ సేకరణ...** అటు టీటీడీ భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేపడుతోంది. టీటీడీ అందిస్తున్న సేవలు, రావాణా సౌకర్యాలు, అన్న ప్రసాదం, పారిశుద్ధ్య సేవలపై భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటుంది. దీనికి భక్తుల నుంచి అద్భుత స్పందన వస్తోంది. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా సేవలను మెరుగుపర్చేందుకు టీటీడీ ప్రయత్నిస్తోంది. అభిప్రాయ సేకరణ తర్వాత తిరుమలలో సేవలు మరింత మెరుగైనట్లు టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి స్పష్టం చేశారు. భక్తుల నుంచి ఎప్పటికప్పుడు అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు కేంద్రం భారీ శుభవార్త..

**వచ్చే నెల నుంచే.. ప్రతీఒక్క రైతుకు బెనిఫిట్**

**రైతలుకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించనుంది. త్వరలో పార్లమెంట్‌లో కొత్త విత్తన చట్టాన్ని ఆమోదించనుంది. ఇప్పటికే బిల్లు రెడీ అవ్వగా.. త్వరలో కేబినెట్ ఆమోదముద్ర వేయనుంది. అనంతరం పార్లమెంట్‌లో ఆమెదించి అమల్లోకి తీసుకురానుంది. ఈ బిల్లు వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలగనున్నాయి.**

రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త చట్టాన్ని త్వరలో తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లు తీసుకురానుంది. ఈ బిల్లుతో నికిలీ విత్తనాల సరఫరా, పంపిణీకి అడ్డుకట్ట పడనుండగా.. అలాంటి నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలు, భారీగా జరిమానా విధించనున్నారు. ఇప్పటివరకు ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారికి చట్టాలు కఠినంగా లేవు. దీంతో వారికి శిక్షలు పడటం లేదు. కేంద్రం కొత్తగా తీసుకురానున్న చట్టంతో వారికి భారీగా జరిమానా పడటంతో పాటు రైతులు నకిలీ విత్తనాలు కొని నష్టపోవడం తగ్గుతుంది. ఈ కొత్త బిల్లు ఏంటి..? ఏయే అంశాలు ఉంటాయి..? రైతులకు ఎలాంటి లాభం జరగనుంది? అనే విషయాలు చూద్దాం.



**కొత్త విత్తన చట్టం త్వరలోనే అమలు..** మార్చి 9వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు రెండో విడత బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కొత్త విత్తన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ బిల్లును కేంద్ర మంత్రివర్గ ఆమోదం కోసం ఏ క్షణమైనా వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ పంపనుంది. బిల్లుకు సంబంధించి చట్టపరమైన పరిశీలన ప్రక్రియ, సంప్రదింపులు ఇప్పటికే పూర్తవ్వగా.. త్వరలోనే బిల్లును కేబినెట్ ఆమోదించనుంది. కేబినెట్ ఆమోదం తర్వాత బిల్లును మార్చి 9 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. కొత్త బిల్లును ప్రవేశపెట్టడానికి 2004 నుంచి రాజ్యసభలో ఉన్న పాత విత్తన బిల్లును కేంద్రం ఇప్పటికే వెనక్కి తీసుకుంది. గత ఏడాది నవంబర్‌లో వ్యవసాయ మంత్రిత్వశాఖ విత్తనాల బిల్లు-2025 ముసాయిదాను విడుదల చేసి అభిప్రాయాలు సేకరించింది.

**రూ.30 లక్షలు జరిమానా...** ఆరు దశాబ్దాల క్రితం విత్తనాల చట్టం,1966 అమల్లోకి వచ్చింది. ఈ చట్టం స్థానంలో కొత్త విత్తన చట్టాన్ని కేంద్రం అమలు చేయనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే నకిలీ విత్తనాలు అమ్మేవారికి రూ.30 లక్షల జరిమానాతో పాటు మూడేళ్ల జైలుశిక్ష విధించే అవకాశముంటుంది. అలాగే కొత్త విత్తన రకాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నమోదుకాని విత్తనాలు అమ్మినా జరిమానా, జైలుశిక్ష విధిస్తారు. ప్రస్తుతం ఉన్న చట్టం నోటిఫైడ్ రకాలు, విత్తనాలను మాత్రమే నియంత్రిస్తుంది. పరిశోధన హైబ్రిడ్ రకాలు, నోటిఫై చేయని రకాలను నియంత్రించడానికి నిబంధన లేదు. ఇక పచ్చి ఎరువు విత్తనాలు, వాణిజ్య తోటలు, తోటల పంటలు ప్రస్తుత చట్టం పరిధిలో లేవు. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నేరాలు, జరిమానాలు తక్కువగా ఉన్నాయి. దీంతో నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు లబ్ధి చేకూర్చేందుకు కొత్త విత్తన చట్టాన్ని కేంద్ర అమల్లోకి తీసుకురానుంది.

# జాబ్ మేళాలతో లక్ష ఉద్యోగాలు

**(మొదటిపేజి తరువాయి)** డిజైన్ టెస్టింగ్ సెంటర్‌ను తిరుపతి ఐఐటీకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాం. తిరుపతి ఐఐటీలో సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో బీటెక్, ఎంటెక్‌తోపాటు పరిశోధన కోర్సుల ఏర్పాటుకు అక్కడి డైరెక్టర్‌తో మాట్లాడుతున్నాం.

**ఏసీల ఉత్పత్తిలో 50% వాటా ఏపీదే...** భారత్‌లో 100 ఏసీలు ఉత్పత్తవుతుంటే అందులో 50 ఏపీలోనే తయారవుతున్నాయి. పరిశ్రమల శాఖ మంత్రి భరత్ కృషి వల్ల డైకిన్, బ్లూస్టార్, ఎల్‌జీ కంపెనీలు రాష్ట్రంలో మరింతగా విస్తరించనున్నాయి. ఇవన్నీ పూర్తయితే 70% ఏసీలు ఏపీలోనే తయారవుతాయి. హీట్ పంపులు తయారుచేస్తామని పరిశ్రమలు ముందుకొస్తున్నాయి. వాటికి యూరప్‌లో డిమాండ్ ఉంది. వాటి పరీక్షలకు ఖర్చు ఎక్కువని, పరీక్షలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పరిశ్రమ కోరుతోంది. ఇప్పటికే వివిధ పెట్టుబడుల సదస్సులో వచ్చిన 770 ప్రాజెక్టులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం అనుశీలన చేస్తోంది. వారితో ఒప్పందాలు అయ్యాయి. వారు ఏ క్లస్టర్‌లోకి వస్తారు? ఎలాంటి పనివారు కావాలో పరిశీలించి, అందించే ప్రయత్నాలు చేస్తున్నాం నైపుణ్యం పోర్టల్‌లో ఉద్యోగార్థులను, ఉద్యోగం ఇచ్చేవారిని అనుసంధానిస్తాం. దీనిలో యువత తమ రెజ్యూమ్ తయారు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవచ్చు. ఈ పోర్టల్ ద్వారా ఏఐ ఆధారిత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఆధారిత కోర్సులు చేయొచ్చు. ఏఐ స్కిల్ ఎసెసర్‌తో నైపుణ్యాన్ని సొంతంగా అంచనా వేసుకోవచ్చు. మార్చి నెలాఖరుకు ఈ పోర్టల్ పూర్తిగా సిద్ధమవుతుంది.



**ఇంటర్న్‌షిప్ మెరుగుదలకు కమిటీ..** రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ అవసరమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చెప్పారు. నిజమే. నేను కూడా జి క్యాపిటల్, సింగపూర్ ప్రధాని ఆఫీసు ఇలా మూడు చోట్ల ఇంటర్న్‌షిప్ చేశాను. దాని వల్ల ప్రయోజనమేంటో కాదు అందులో ఇబ్బందులు కూడా తెలుసు. మన బాస్ మనకు సమయం ఇవ్వకపోతే, మెంటార్‌గా ఉండకపోతే ఇంటర్న్‌షిప్ ఉపయోగం ఉండదు. అందుకే ఎమ్మెల్యే వెంకట్రావు నాయకత్వంలో ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేద్దాం. ఉపసభాపతి మిగిలిన నలుగురి పేర్లు ఇవ్వాలి. వారి సిఫార్సుల ఆధారంగా ఇంటర్న్‌షిప్ అంశాన్ని మెరుగుపరుద్దాం. నేనొక్కడినే కాదు.. 175 మంది కలిసి అన్ని పనులూ పూర్తి చేద్దాం.

**5 లక్షల మందికి పారా మెడికల్ శిక్షణ...** పారా మెడికల్, నర్సింగ్ కోర్సులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. జపాన్, జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చాం. 5 లక్షల మందికి శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపాలనుకుంటున్నాం. వైకాపా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ, పార్లమెంట్ నియోజకవర్గానికో స్కిల్ కాలేజి ఏర్పాటు చేస్తామని చెప్పినా చేయలేదు. వారి హయాంలో 2019-24 మధ్య ఎంత మందికి శిక్షణ ఇచ్చారో నివేదిక సమర్పిస్తాం. స్కిల్ శిక్షణ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం. నైపుణ్య శిక్షణపై సభ్యులు మంచి ప్రశ్నలు అడిగారని, మంత్రి లోకేశ్ చక్కగా సమాధానాలు చెప్పారని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అభినందించారు.

# రాజకీయాలకు అతీతంగా లోకేశ్



**విజయవాడ :** ప్రస్తుత రాజకీయాల్లో పార్టీల మధ్య వైరం, విమర్శలు సర్వసాధారణం. కానీ, ప్రజాప్రతినిధి అంటే కేవలం తన పార్టీ వారికి మాత్రమే కాదని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడని మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించారు. రాజకీయ రంగులు చూడకుండా, మానవత్వమే పరమావధిగా ఆయన స్పందించిన తీరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, సోషల్ మీడియాలో ఆ పార్టీ తరపున చురుగ్గా ఉండే భాస్కర్ అనే యువకుడి తండ్రి ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తండ్రిని కాపాడుకోవడానికి భాస్కర్ తన వద్ద ఉన్న శక్తినంతా ధారపోశాడు. అయితే, వైద్య ఖర్చులు భారమవ్వడంతో ఆందోళన చెందిన అతను, నిస్సహాయ స్థితిలో తన పార్టీ అధినేత వైఎస్ జగన్‌తో పాటు మంత్రి నారా లోకేష్‌ను కూడా ట్యాగ్ చేస్తూ ఎక్స్ వేదికగా సాయం కోరాడు. భాస్కర్ ట్వీట్ చూసిన వెంటనే మంత్రి లోకేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించారు. అతను తనను గతంలో ఎంతగా విమర్శించాడు లేదా ఏ పార్టీకి చెందినవాడు అనే విషయాలను పక్కన పెట్టి, ఒక సాటి మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యం అని భావించారు. "మీ నాన్నగారికి జరిగిన ప్రమాదం గురించి విని బాధపడ్డాను భాస్కర్. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మా టీమ్ మిమ్మల్ని సంప్రదించి అవసరమైన సహాయం అందిస్తుంది" అంటూ భరోసా ఇచ్చారు. చెప్పినట్లుగానే లోకేష్ తన వ్యక్తిగత బృందాన్ని రంగంలోకి దింపారు. వెంటనే బాధితుడి కుటుంబాన్ని సంప్రదించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు, టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి స్థాయి వ్యక్తి స్వయంగా ఫోన్ చేయించి సాయం చేయడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ ఘటన నారా లోకేష్‌లోని పరిణతి చెందిన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తోంది. ఎన్నికల సమయంలో విమర్శలు ఉండవచ్చు, కానీ కష్టం వచ్చినప్పుడు మాత్రం అందరూ ఒక్కటే అనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు. ప్రభుత్వం అనేది అందరిది అని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రాధాన్యత అని ఆయన నిరూపించారు. సోషల్ మీడియాలో దూషణలు చేసుకునే కార్యకర్తలకు, నాయకులు ఒకరికొకరు ఎలా గౌరవించుకుంటారో, ఎలా సాయం చేసుకుంటారో ఈ ఘటన ఒక కనువిప్పులా నిలిచింది. లోకేష్ చేసిన సహాయానికి భాస్కర్ చలించిపోయాడు. "థ్యాంక్యూ నారా లోకేష్ అన్నగారు.. పార్టీ చూడకుండా మా నాన్న గారి పరిస్థితిని చూసి ఒక అన్నలా సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు" అంటూ తిరిగి ట్వీట్ చేశాడు. ఆపద సమయంలో పార్టీ జెండాలు కాదు, మనిషికి మనిషి తోడవ్వడమే ముఖ్యమని అతను కూడా గ్రహించాడు. నారా లోకేష్ చేసిన ఈ చిన్న సాయం ఒక కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ ఇలాంటి మానవీయ విలువలే నాయకుడిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబెడతాయి. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పిన లోకేష్ స్పందన నిజంగా అభినందనీయం. ఈ త-రహా రాజకీయ సంస్కృతి రాష్ట్రంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు=

# ఆ నాలుగు సీట్ల కోసం 40 మంది పోటీ



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి రాజ్యసభ వైపు మళ్లింది. వచ్చే జూన్ నెలలో ఖాళీ కాబోతున్న నాలుగు స్థానాలు అటు ఢిల్లీలోనూ, ఇటు అమరావతిలోనూ వేడి పుట్టిస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయం. అయితే, ఆ సీట్లు ఎవరికి దక్కుతాయి? అధినేతల మనసులో ఉన్న ఆ అదృష్టవంతులు ఎవరు? అన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నకూటమిలోని మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఒక అవగాహన కుదిరినట్లు తెలుస్తోంది. మొత్తం 4 స్థానాల్లో టీడీపీ 2, జనసేన 1, బీజేపీ 1 చొప్పున పంచుకోబోతున్నాయి. వైఎస్సార్‌సీపీకి చెందిన అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ సీట్లు ఖాళీ అవుతుండడంతో ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కసరత్తు వేగవంతమైంది. టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి ప్రస్తుత సభ్యుడు సానా సతీష్ కు దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. ఇక మిగిలిన ఒక్క సీటు కోసం అమరావతిలో భారీ ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే వర్ల రామయ్య ఈ రేసులో ముందున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న టీడీ జనార్ధన్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వీళ్లు కాకుండా పలువురు య-ువకులు కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. 2024 ఎన్నికల్లో సోషల్ మీడియా బాధ్యతలు చూసి, పార్టీ గెలుపుకు దోహదపడిన చింతకాయల విజయ్ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక లోకేశ్ స్నేహితుడు కిలారి రాజేష్ పేరు కూడా వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అంతర్గత వ్యవహారాల్లో కీలకంగా ఉండే సురేశ్ కోనేరు పేరు కూడా అమరావతిలో వినిపిస్తోంది. అంతేకాక భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ కూడా సీటు ఆశిస్తున్నారు. ఇక జనసేన కోటాలో ఒక సీటు ఉండటంతో ఆశావహుల జాబితా చాంతడంత ఉంది. ఇటు పవన్, అటు చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరు దాదాపు ఖాయమైందనే ప్రచారం చాలారోజులుగా వినిపిస్తోంది. అయితే ఇప్పుడు పవన్ కల్యాణ్ ఆలోచన మారినట్లు సమాచారం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఓ ప్రముఖుడిని రాజ్యసభకు పంపించే ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అది జరగకపోతే? పార్టీ గళాన్ని వినిపిస్తున్న వేములపాటి అజయ్ కుమార్ లేదా పార్టీ కోసం త్యాగాలు చేసిన ఇతర సీనియర్ నేతల పేర్లు కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక బీజేపీ తన సీటును సామాజిక సమీకరణాలకు వేదికగా మార్చుకోబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో అండగా నిలిచిన మందకృష్ణ మాదిగ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే అగ్రనాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. మందకృష్ణకు టీడీపీ, జనసేన కూడా సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సమాచారం. జూన్‌లో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ, ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని కూటమి భావిస్తోంది. ఫిబ్రవరి ఆఖరులో లేదా మార్చి మొదటి వారంలో ఈ పేర్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఈ నాలుగు సీట్ల కేటాయింపు కూటమిలోని అంతర్గత సమీకరణాలను, భవిష్యత్తు రాజకీయాలను ప్రతిబింబించబోతోంది.

# బుట్టా ఫ్యామిలీ దివాలా..!



**కర్నూలు :** ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ అత్యంత సంపన్నురాలుగా పేరుగాంచిన మాజీ ఎంపీ బుట్టా రేణుక ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఆమె దంపతులు తీసుకున్న వందల కోట్ల రుణాలు బకాయిలుగా మారడంతో, వారు తాకట్టు పెట్టిన ఖరీదైన ఆస్తులను వేలం వేసేందుకు బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు రంగం సిద్ధం చేశాయి. ముఖ్యంగా ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ వేలం ప్రక్రియను చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త బి.ఎస్.నీలకంఠ 2018లో తమ వ్యాపార అవసరాల కోసం ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ నుండి సుమారు రూ. 310 కోట్ల రుణాన్ని తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ వంటి తమ సంస్థల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించారు. 15 ఏళ్ల కాలపరిమితితో తీసుకున్న ఈ రుణానికి సంబంధించి ప్రారంభంలో కొన్ని వాయిదాలు చెల్లించినప్పటికీ, గత ఐదేళ్లుగా వారు చెల్లింపులను పూర్తిగా నిలిపివేసినట్లు సమాచారం. వడ్డీతో కలిపి ఈ బకాయిలు ప్రస్తుతం రూ. 340 కోట్ల నుండి రూ. 360 కోట్ల వరకు చేరాయివాయిదాలు చెల్లించకపోవడంతో బకాయిల వసూలు కోసం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ హైదరాబాద్‌లోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న పలు ఆస్తులను వేలానికి పెట్టింది. హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరిడియన్ స్కూల్ కొనసాగుతుంది. అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయ-బోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ. 65కోట్లుగా అధికారులు నిర్ణయించారు. బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బుట్టా రేణుక తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ.. ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. బంజారాహిల్స్‌లోని సుమారు 5,000 గజాల ఖరీదైన స్థలం వేలానికి వచ్చింది. దీని రిజర్వు ధర స-ుమారు రూ. 145 కోట్లుగా నిర్ణయించారు. మాదాపూర్‌లోని 7,205 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్రముఖ బుట్టా కన్వెన్షన్ సెంటర్ కూడా వేలం జాబితాలో ఉంది. గతంలో కూడా వీటిని వేలం వేయాలని ప్రయత్నించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల లేదా వేలం దారుల నుండి స్పందన లేకపోవడం వల్ల ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం...

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) తీసుకున్న నిర్ణయాలను కూడా కేబినెట్ ధృవీకరించింది. కొల్లేరు అభయారణ్య సరిహద్దుల ఖరారుకు సంబంధించి కేంద్రానికి పంపాల్సిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అలాగే, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఈ నెల 28న పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆ రోజు అసెంబ్లీకి సెలవు ప్రకటించాలని కూడా తీర్మానించారు. సమావేశం సందర్భంగా రాజమండ్రిలో కల్తీ పాల ఘటన, శ్రీకాకుళంలో డయేరియా కేసులు ప్రబలడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరో ఆసక్తికర అంశంగా, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రసంగాలను కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో విశ్లేషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై చర్చకు మంత్రులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని కూడా సూచించారు. తాజా నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి

## కల్తీ నెయ్యి మహాపాపం

-మొదటిపేజీ తరువాయి

23.01.2026న సీబీఐ ఛార్జిషీట్ వేసిందని తెలిపారు. ఇంక కల్తీ నెయ్యి తయారీకి చాలా రసాయనాలు వాడారని అన్నారు. మోనో గ్లిసరైడ్స్, లాక్టిక్ యాసిడ్ యానిమల్ వెజిటబుల్ ఫ్యాట్ నుంచి వస్తుందని, రంగు కోసం బీటా కెరాటిన్, వాసన కోసం ఎపిటిక్ యాసిడ్ ఈస్టర్, నెయ్యిలా కనిపించడానికి సింథటిక్ ఫ్లేవర్, నురుగు రావడానికి లబ్సా యాసిడ్ డిజర్టెంట్‌లో వాడతారని సీఎం వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని సిట్ ఏర్పాటు: రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించిందని అలానే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించిందని వెల్లడించారు. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించామని అన్నారు. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారని ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలిందని చెప్పారు. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారని వెల్లడించారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని తాను సొంతంగా ఏమీ చెప్పలేదు ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పానని ఆ భగవంతుడే నాతో చెప్పించాడని సీఎం చంద్రబాబు అన్నారు. వారికి అనుగుణంగా నిబంధనలన్నీ సడలించారని రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించారని సీఎం చంద్రబాబు అన్నారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారని అలానే రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ 8 టన్నులకు తగ్గించారని తెలిపారు. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ. 250 కోట్ల నుంచి రూ. 150 కోట్లకు పరిమితం చేశారని వెల్లడించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చి ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారని మండిపడ్డారు. వారికి తెలియకుండా జరుగుతాయా: పోమిల్ జైన్, విపిన్ జైన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రధాన సూత్రధారులని సీఎం వివరించారు. నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు ఏఆర్ డెయిరీ ఫుడ్స్, శ్రీవైష్ణవి డెయిరీ, మాల్ గంగా మిల్క్ డెయిరీ అని భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలు సహకరించాయని తెలిపారు. లంచం డబ్బుతో చిన్నప్పన్న దొరికిపోయారని ఈ కల్తీ నెయ్యి సరఫరాదారులకు చిన్నప్పన్న సహకారం అందించారని చెప్పారు. తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించి ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారని వివరించారు. ఇన్ని జరిగితే టీటీడీ బోర్డు ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా అని ప్రశ్నించారు. ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారని సీఎం తెలిపారు.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

**సెంట్రల్ మిలిటరీ కమిషన్**

మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

**రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం**

మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

## ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక డ్యాష్ బోర్డు తయారు చేసి అందుబాటులోకి తెచ్చేందుకు 20 నెలలు పట్టిందని వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల వారీగా ఎంత మంది పిల్లలు చదువుతున్నారు, ఎంత మంది అధ్యాపకులు ఉన్నారో డేటా తయారు చేశామని దీని ప్రకారం అవసరమైన పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. కళాశాలల్లో మిడ్ డే మీల్?ను ప్రారంభించి ల్యాబ్?లను ఆధునికీకరించామని, జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. డీఎస్సీ నిర్వహించి ఖాళీ పోస్టులు భర్తీ: ప్రతి ఏటా రిటైర్మెంట్ ప్రకారం ఖాళీలు గుర్తించి ఎప్పటి కప్పుడు టీచర్ల నియామకాలు చేపడతామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది డీఎస్సీని నిర్వహించి ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని కూటమి ప్రభుత్వం వచ్చాక 16,000 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో అధ్యాపకుల కొరత, సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, కావలి గ్రీష్మ, బీటీ.నాయుడు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎస్సీఈఆర్టీని కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్న మంత్రి పాఠశాలల్లో కరిక్యులమ్?ను మార్చి బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో ఇన్ ఫ్రా, డైట్?ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పిల్లల సత్ప్రవర్తన పెంచేందుకు చాగంటి కోటేశ్వ-రరావు ద్వారా ప్రవచనాలు అందిస్తున్నామని, ఏఐ సాంకేతికతను వినియోగించి విద్యార్థుల మెంటల్ హెల్త్ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ వివరించారు. లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస: మంత్రి నారా లోకేశ్ పని తీరును హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల్లో ఉపాధ్యాయుల జీతాలు పెంచి పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారని వ్యాఖ్యానించింది. సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపింది. వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారని కితాబిచ్చింది. మంత్రి ఆస్థాయిలో పనిచేస్తుంటే, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని హైకోర్టు మండిపడింది.





సంపాదకీయం

# ప్రజల పాలిట 'పాల'కూట విషం

**కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్లుగా తయారైంది నేటి పరిస్థితి. కల్లు, మద్యం, నూనెలు.. ఇలా అన్నీ విషతుల్యం అవుతున్న తరుణంలో, చివరకు అమృతంతో సమానమైన పాలు కూడా కల్తీ మాఫియా చేతుల్లో ప్రాణాంతకంగా మారుతున్నాయి. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించిన ఘటన సభ్య సమాజాన్ని నివ్వెరపరిచింది. ఇది కేవలం ఒక ప్రాంతానికో, ఒక డెయిరీకో పరిమితమైన సమస్య కాదు.. వ్యవస్థాగతంగా పేరుకుపోయిన నిర్లక్ష్యానికి పరాకాష్ట.**

పాలు.. స్వచ్ఛతకు ప్రతీక. పసికందు నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ తాగే ఆహారం. ఆరోగ్యానికి మూలాధారం. కానీ అదే పాలు కల్తీ రూపంలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారితే? రాజమహేంద్రవరంలో జరిగిన విషాదం ఈ ప్రశ్నను తీవ్రంగా ముందుకు తెచ్చింది. ఇటీవల కల్తీ పాలు తాగి ఐదుగురు మృతి చెందడం, మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందడం రాష్ట్రాన్ని కుదిపేసింది. అనూరియా (మూత్ర విసర్జన ఆగిపోవడం), కిడ్నీ సమస్యలు, డయాలసిస్ అవసరం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకోవడం ఆందోళనకరం. ఒకే డెయిరీ నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ సమస్యలు ఉత్పన్నమవడం కల్తీ దందాకు నిదర్శనం. ఈ రోజుల్లో కల్తీ కేవలం పాలకే పరిమితం కాదు. మద్యం, కల్లు, ఆహార పదార్థాలు అన్నీ కల్తీ బారిన పడుతున్నాయి. అయినా కఠిన చర్యలు కనిపించడం లేదు. అడపాదడపా దాడులు జరుగుతున్నా, కల్తీ వ్యాపారుల్లో భయం లేదు.

**ఒకప్పుడు పాలలో నీళ్లు కలపడం పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు యూరియా, ఫార్మలిన్, సోడా, బియ్యం పిండి, గ్లూకోజ్, జంతువుల కొవ్వు వంటి ప్రమాదకర రసాయనాలతో సింథటిక్ పాలను తయారు చేసి మార్కెట్‌లోకి దింపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్సిటోసిన్ వంటి నిషేధిత ఇంజెక్షన్లను పాల దిగుబడి పెంపునకు రహస్యంగా వాడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.**

గతంలో సహకార డెయిరీలు బలంగా ఉన్నప్పుడు పాల నాణ్యతపై ఒక నియంత్రణ ఉండేది. రైతులు స్వయంగా నిర్వహించే వ్యవస్థలో పారదర్శకత ఉండేది. కానీ సహకార రంగం క్రమంగా బలహీనపడడంతో ప్రైవేట్ డెయిరీలు పుట్టగొడుగుల్లా పెరిగాయి. ఇప్పుడు డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ దిశగా సాగుతోంది. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. కానీ సేకరించిన పాలను ప్రాసెస్ చేసి అమ్మే సంస్థలకు మాత్రం లాభాల పంట పండుతోంది. ఉత్పత్తి--వినియోగం మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో కొందరు కల్తీకి పాల్పడుతున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థ బలహీనంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే సమర్థవంతమైన వ్యవస్థ ఉందా అన్న సందేహం వ్యక్తమవుతోంది. తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లుగా పరిస్థితి కనిపిస్తోంది. పాల సరఫరా చేసే ప్రతి యూనిట్‌ను నమోదు చేసి, పాడి పశువుల సంఖ్య, ఉత్పత్తి వివరాలు ప్రభుత్వ వద్ద రికార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలి. అనుమతి లేని కేంద్రాలను మూసివేయాలి. నాణ్యత తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలి.

యూరియా వంటి రసాయనాలు మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఫార్మలిన్ జీర్ణకోశ వ్యవస్థను దెబ్బతీస్తుంది. ఇతర రసాయనాలు కాలేయం, ఉదర సంబంధిత వ్యాధులకు దారితీస్తాయి. చిన్నారులు, వృద్ధులు అత్యధికంగా ప్రభావితమవుతున్నారు. రాజమహేంద్రవరం ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, చికిత్స ఖర్చులను భరించడమే సరిపోదు. మూల సమస్యను నిర్మూలించాల్సిన అవసరం ఉంది. కల్తీ పాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. పటిష్ఠమైన తనిఖీ వ్యవస్థ, వేగవంతమైన న్యాయ చర్యలు, ప్రజల్లో అవగాహన– ఈ మూడు లేకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయి. పాలు ప్రజల ఆరోగ్యా నికి మూలాధారం. అదే పాలకూట విషంగా మారితే సమాజం మొత్తం ప్రమాదంలో పడుతుంది. కాసుల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో ఆటలాడే దందాకు తక్షణమే అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాజమహేంద్రవరం ఘటన ఒక హెచ్చరిక. ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకుంటేనే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడగలం.



**కంచర్ల అచ్యుత రావు**
**ఎడిటర్, మనసులో మాట,**
**తెలుగు దినపత్రిక**

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

- **అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు**
- **నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు**
- **అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**



**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్‌లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది. తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

- **యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు**
- **యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు, అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.

# కేరళ.. ఇక కేరళం

## కేంద్ర కేబినేట్ తీర్మానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

# భారత్‌ను అమ్మేశారు

## అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ

## మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్



**భోపాల్, ఫిబ్రవరి 24:** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెలి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# పట్టణ ఆవాస్ యోజన కింద కొత్తగా 2.88లక్షల ఇళ్లు మంజూరు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన- అర్బన్2.0 (పీఎంఏవై-యూ:2.0) కింద కొత్తగా 2.88లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసింది. కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మంజూరు చేసినవాటితో కలిపి పీఎంఏవై-యూ:2.0 కింద మంజూరు చేసిన మొత్తం ఇళ్ల సంఖ్య 13.61లక్షలకు పెరిగింది. కేంద్రం తాజా నిర్ణయంతో 16 రాష్ట్రాలు లబ్ధి పొందనున్నాయి. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి.

# దేశమంతటా ఒకే ఒక స్వచ్ఛమైన ఓటర్ల జాబితా

## ఎలక్షన్ కమిషన్ సమావేశంలో డిక్లరేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** దేశమంతటా ఒకే ఒక స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటించాలని కేంద్ర, రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు నిర్ణయించారు. మంగళవారం ఇక్కడ జరిగిన భారత ఎన్నికల కమిషన్, రాష్ట్రాల ఎన్నికల కమిషనర్ల రౌండ్ టేబుల్ సదస్సులో ఈ మేరకు జాతీయ డిక్లరేషన్-2026ను ఏకగ్రీవంగా ఆమోదించారు. 27 సంవత్సరాల అనంతరం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఇలాంటి రౌండ్ టేబుల్ సదస్సు జరగడం గమనార్హం. స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడం ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన, జాతీయ ప్రాధాన్యత గల విషయమని ఈ సదస్సు పేర్కొంది. పంచాయతీలు, మునిసిపల్ ఎన్నికల చట్టాలను పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల చట్టాలకు అనుగుణంగా రూపొందించాలని తెలిపింది. పారదర్శకంగా, సమర్థంగా, న్యాయపరంగా బలంగా ఉండే ఎన్నికల ప్రక్రియలు అమలు అయ్యేలా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 26 జనవరి 2026


## నేటి నుండి ఉపమాక వెంకన్న

# కళ్యాణోత్సవాలు

- టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాట్లు - 27వ తేదీన స్వామివారి కళ్యాణోత్సవం
- గుర్రంపై కూర్చొని దర్శనమిచ్చే అరుదైన వేంకటేశ్వరస్వామి ఆలయం
- వెంకటేశ్వరస్వామి తిరుపతికంటే ముందు తొలిఅడుగు వేసినది గరుడాద్రిపైనే
- కోర్కెల తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందిన కల్కి వెంకటేశ్వర స్వామి
- ఉత్తరాంధ్ర తిరుపతిగా ప్రసిద్ధి





**ఎస్. రాయవరం, ఫిబ్రవరి 25,(మనసులో మాట):** ఉత్తరాంధ్ర తిరుపతిగా పిలవబడే అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వెలిసిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 26వ తేదీన అంకురార్పణతో ప్రారంభమయ్యే కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా27 వతేదీ శుక్రవారం రాత్రి జరిగేస్వామివారి వార్షిక కళ్యాణోత్సవం వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహిస్తారు. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో సుమారు 15 రోజుల పాటు తీర్థం నిర్వహిస్తారు. రాష్ట్ర పరిసర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. మార్చి మూడవ తేదీ మంగళవారం స్వామివారి చక్రస్నానం, నాలుగవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు పుష్పయాగోత్సవాలు నిర్వహిస్తారు.

**ఉపమాక క్షేత్ర చరిత్ర..**

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామంలో శ్రీ కల్కివెంకటేశ్వర స్వామి క్షేత్రం అత్యంత పురాతనమైన స్వయంభూ క్షేత్రం. గరుడాద్రి పర్వతంపై వెలసిన ఈ క్షేత్రం ఆరవ శతాబ్దంలో శ్రీకృష్ణ భూపాలుడిచే నిర్మితమైనట్లు శిలఫలాకాలు ద్వారాతెలుస్తుంది.ఇక్కడ స్వామి వారు కలియుగ దైవంగా అశ్వ వాహనంపై ఆయుధాలు ధరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈక్షేత్రాన్ని ఉత్తరాంధ్ర తిరుపతిగా పిలుస్తారు. ఊపమాకలో స్వామి స్వయంభుగా కొలువై ఉన్నారు. ఉపమాక అనగా ఉపమానం లేనిది సాటిలేనిది అని అర్థం. ఉపమాక క్షేత్రం ప్రముఖంగా స్వామివారి( విశ్రాంతి) పవళింపు క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కాలానుగుణంగా చోళులు, విజయనగరం రాజులు, పాండ్యులు సంస్కరించారు. ఈ ఆలయం ద్రవిడ వాస్తు శిల్పంతో నిర్మించబడింది. కలియుగ దైవమైన వెంకటేశ్వరుడు కల్కి అవతారంలో భక్తులుకు దర్శనమిచ్చే ఆలయమే ఉపమాక వెంకటేశ్వర స్వామి క్షేత్రం. సంతానాన్ని ఇచ్చే అభయ ప్రదాతగా ప్రసిద్ధి పొందినఈ స్వామి వారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. సుమారు 1500 సంవత్సరాల చరిత్ర గల ఈ ఆలయానికి వేణుగోపాలస్వామి క్షేత్రపాలకుడు. పచ్చని ప్రకృతి మధ్య విశాలమైన గరుడాద్రిపై స్వామి దర్శనమిస్తాడు. స్వామి ఇక్కడ అశ్వం పై కూర్చుని ఆరు చేతులతో పంచాయిధాలను ధరించి, వరద ముద్ర తో లక్ష్మీదేవితో కలిసి భక్తులను అనుగ్రహిస్తారు.

**స్థల పురాణం......**

ద్వాపర యుగాంతంలో శ్రీకృష్ణుడు ని గరుత్మంతుడు తనను స్థిరనివాసముంచుకోమని కోరాడట. అనుగ్రహించిన శ్రీకృష్ణుడు గరుత్మతుండును పర్వతంగా మారిపొమ్మని, తాను వేటకు వచ్చినప్పుడు ఆ కొండపై స్థిరపడతానని చెప్పాడట. అలా గరుడాద్రి గా పిలవబడే కొండపై స్వామివారు కొలువదీరినట్లు బ్రహ్మావైవర్త పురాణంలో పేర్కొన్నారు. ఈ క్షేత్రంలో స్వామివారు ఉత్తర ముఖంగా కొలువై ఉండటంతో మిగిలిన ఆలయాల్లో ఏడాదిలో ఒకరోజు లభించే స్వామివారి ఉత్తరద్వార దర్శనం ఇక్కడ ఏడాదిపొడవునస్వామి ఉత్తర ద్వారంలోనేదర్శనం ఇవ్వటం విశేషం. 108 వైష్ణవ క్షేత్రాల్లో ఈ ఆలయం ఒకటి. ఇక్కడున్న క్షేత్రపాలకుడైన వేణుగోపాలస్వామి విగ్రహాన్ని నారద మహాముని ప్రతిష్ఠించినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఎత్తైన కొండపై కనిపించే ఈ ఆలయాన్ని చేరుకునేందుకు 350 మెట్లు ద్వారా పైకి వెళ్లి స్వామివారిని గర్భాలయంలో దర్శనం చేసుకుంటారు. ఇక్కడ స్వామివారికి నిర్వహించే పంచామృతాభిషేకం తరువాత తీర్థం తీసుకుంటే సంతానం కలుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వాసం.గరుడపర్వతం క్రింద శ్రీ సీతారామసమేత ఆంజనేయస్వామి ఆలయం ఉంది. దానికిఎదురుగా త్రిదండి శ్రీమన్నారయణ రామానుజ పెద్ద జియ్యారు స్వామిచే ప్రతిష్ఠించిన 48 వరామస్థూపం ఉంది.ప్రస్తుతం ఈ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. విశాఖపట్నం నుండి సుమారు 90 కిలోమీటర్ల దూరంలో, తుని నుండి 20 కిలోమీటర్లు, నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంది. 2017 వ సంవత్సరంలో ఈ ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి అప్పగించారు. ఇటీవల ఆలయంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల కోసం తిరుమల తిరుపతి



దేవస్థానం మూడు కోట్ల 80 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

కళ్యాణ్ ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండాటీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కల్యాణోత్సవం సందర్భంగా ఇక్కడ జరిగే తీర్థానికి ప్రత్యేకత నెలకొంది. 15 రోజులపాటు నిర్వహించే తీర్థం లో మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలను విక్రయిస్తారు. ఇక్కడ మసాలా దినుసులు సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు కొనుగోలు చేసేందుకు ఉత్తరాంధ్రలోని వివిధప్రాంతాలునుండి ప్రజలు తరలివస్తారు. 15 రోజులుపాటు స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిదర్శించుకుంటారు. కళ్యాణోత్సవాలు సందర్భంగాఆలయ మంతా పందిర్లువేసి రంగులుతో తీర్చిదిద్దారు. భక్తులు స్నానమాచరించేందు కు బంధుర సరస్సును తీర్చిదిద్దారు. ఉపమాక క్షేత్రన్ని టెంపుల్ టూరిజంగా తీర్చిదిద్దేందుకుగాను హోంమంత్రి అనిత చర్యలుచేపట్టారు.



## నారా లోకేష్ పర్యటనకు విశాఖ రేంజ్ ఐజి భద్రత ఏర్పాట్లు

# పరిశీలన

**రాంబిల్లి ఫిబ్రవరి 25 ( మనసులో మాట)..** మంత్రి నారా లోకేష్ పర్యటనకు భద్రతా ఏర్పాట్లును విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి పరిశీలించారు. రాంబిల్లి మండలం, లాలంకోడూరు పంచాయతీ పరిధిలోని సీతపాలెం వద్ద బ్లూ జెట్ ఫార్మా కంపెనీ ఈనెల 28వ తేదీన ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారి పర్యటన నిమిత్తం భద్రతా ఏర్పాట్లను పోలీసు యంత్రాంగం ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా బుధవారం విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ గారు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారితో కలిసి పర్యటన ప్రాంతాన్ని సందర్శించి, భద్రతా బందోబస్తుపై స్థానిక పోలీసు అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యున్నత స్థాయి భద్రతను ఏర్పాటు చేయాలని ఐజీ గారు ఆదేశాల మేరకు పరిశీలన చేశారు. రూట్ మ్యాప్ పరిశీలన: సభా ప్రాంగణం, హెలిప్యాడ్ మరియు కంపెనీ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ట్రాఫిక్ మళ్లింపు మరియు బందోబస్తు పాయింట్లపై దిశానిర్దేశం చేశారు. వివిఐపి పర్యటన దృష్ట్యా వివిధ విభాగాల పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పౌర ఇబ్బందులు కలగకుండా పర్యటన సాగేందుకు చర్యలు తీసుకున్నట్లు ఐజి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు, రాంబిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింగరావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి లో ప్రధాని నక్కపల్లి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### - హెలిపాడ్ వద్ద ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 25(మనసు లో మాట):** మార్చి నెలలో భారత ప్రధానమంత్రి జిల్లాలో పర్యటన సందర్భంగా నక్కపల్లి మండలం కాగిత విలేజీ వద్ద హెలిపాడ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ బుధవారం పరిశీలించారు. హెలికాప్టర్ ల్యాండింగ్ ప్రాంతం, భద్రతా ఏర్పాట్లు, రహదారి సౌకర్యాలు, తాత్కాలిక మౌలిక వసతుల సిద్ధతపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ హెలిపాడ్ పరిసర ప్రాంతాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, పోలీసు శాఖతో సమన్వయం బలోపేతం చేయాలని ఆదేశించారు. వీఐపీ రూట్‌లో రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, శానిటేషన్, వైద్య శిబిరం వంటి ప్రాథమిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అలాగే ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి ప్రతి అంశాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని పేర్కొన్నారు. పర్యటన విజయవంతం కావడానికి ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతం గా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, అడ్డురోడ్డు ఆర్డీవో వి.వి. రమణ తో పాటు పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, గ్రామపంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బిల్డింగ్ కట్టుకునేవారికి అనుమతులు తప్పనిసరి

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు రూరల్ ఫిబ్రవరి 25 మనసులో మాట :** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తన క్యాంప్ కార్యాలయం కార్యాలయం నుండి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లుడు జిల్లా, పోలవరం జిల్లాకు సంబంధించిన అన్ని శాఖల తో కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్మెంట్తో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. బుధవారం సాయంత్రం వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగము, మెడికల్ విభాగము, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, స్టాంప్స్ అండ్ రెవెన్యూ, డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, లీగల్ మెట్రాలజీ, మైండ్సెన్ జువాలజీ విభాగము, లీడ్ బ్యాంకు మేనేజర్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ మేనేజర్, మైన్స్ డిపార్ట్మెంట్, డీఈవో, మార్కెటింగ్ శాఖ మరియు ఇతర అధికారులతో పాల్గొనడం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ రెవెన్యూ పెంచటానికి అన్ని శాఖలు కలిసికట్టుగా పని చేయాలని సూచనలు ఇచ్చారు. పాత బకాయిలు జివిస్టి ఉన్నవారి యొక్క డీలర్లు ఆస్తులు వివరములు ఇచ్చి జీఎస్టీ అధికారులతో అటాచ్మెంట్స్ అవ్వాలని సూచించారు.(ఎం అర్ పి) ఉన్న వస్తువులను( జి ఎస్ టి) రేట్ తో కలిపి తగ్గింపు ధరలు అమ్మకలు జరగవలెనని తెలిపారు. జివిస్టి తో కలిపి రెట్టింపు ధరలు అమ్మకలు జరిగిన ఎడల అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు, కాంట్రాక్టర్లు నెలవారీ రిటర్న్స్ వేసి నిబంధనల ప్రకారం టాక్సు కట్టవలెనని సూచించారు. ఇంటి పన్ను చెల్లించేవారు, కొత్త బిల్డింగులు కట్టుటకు అనుమతులు పంచాయతీ నుండి తప్పనిసరిగా తీసుకోవాలని, అందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించాలని, తద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చు కోవాలని తెలిపారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డిఎంహెచ్ఓ, లీగల్ మెట్రాలజీ సకల సమన్వయంతో షాపులు,మెడికల్ ఫార్మా పై పర్యవేక్షించి తనిఖీలు నిర్వహించి లైసెన్సుల రెగ్యులర్టిని పరిశీలించి చూడాలన్నారు. ప్రతి నెలకు ఒకసారి వీటిపై సమీక్ష నిర్వహించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కే కృష్ణవేణి, రెండు జిల్లాల ఇంజనీర్ విభాగ అధికారులు,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు

### ప్రజలు,ప్రజాప్రతినిధులు జిల్లా అధికారుల భాగస్వామ్యంతో

## అభివృద్ధిలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతాం

### - జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు ఫిబ్రవరి 25, మనసులో మాట :** సంపూర్ణత అభియాన్ 2.0 ను జిల్లాను ఖచ్చితంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతామని నీటి అయోగ్ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని తెలిపిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటి అయోగ్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమనికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డిఈశ్వరి, సహాయ కలెక్టర్ కె సాహెత్, నీటి అయోగ్ అధికారిని శ్రేయ, రాష్ట్ర జానపద కలల సుజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, జిల్లా అధికారులు పాల్గొని సంపూర్ణత అభియాన్ 2.0, ఆస్పిరషనల్ జిల్లా అభివృద్ధి పై చర్చించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు భాగస్వంతో జిల్లాలో ఉన్న అన్ని వనరులనువినియోగించు కొని, అందుబాటులో ఉన్న వాటిని బట్టి పక్కా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.

ఆస్పిరషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ( ఏడిపి ) మరియు ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్

( ఏ బి పి ) లో భాగంగా, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి 'సంపూర్ణత అభియాన్ 2.0' కింద జిల్లా స్థాయి ప్రణాళికను సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధి ఫలాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకువెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలోని వెనుకబడిన మారుమూల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 'జిల్లా, మండల స్థాయి యాక్షన్ ప్లాన్' రూపొందించడమైనది. వైద్య ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు మౌలిక సదుపాయాల వంటి కీలక రంగాలపై ఈ ప్రణాళిక దృష్టి సారిస్తు ముందుకెళ్తామన్నారు. ప్రజాల భాగస్వామ్యం, అభివృద్ధి కేవలం అధికారులతోనే సాధ్యం కాదని ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే 'సంపూర్ణత' సిద్ధిస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని,

లక్ష్యాం సాధన కొరకు ఎంపిక చేసిన ఆస్పిరషనల్ బ్లాకుల్లో నిర్ణీత గడువులోగా 100% సంతృప్త స్థాయిని సాధించేలా చర్యలు చేపడుతున్నా మని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం, శిశువులకు వ్యాక్సినేషన్ మరియు రైతులకు సాంకేతిక సాయం అందించడంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ, పనుల అమలు తీరును నిరంతరం పర్యవేక్షిస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి కుగ్రామానికి అభివృద్ధి పథకాలు చేరాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, ఈ 'సంపూర్ణత అభియాన్ 2.0' ద్వారా జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాడేరు మాజీ శాసన సభ్యురాలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరాలంటే అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో అభివృద్ధి ఫాలాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్,నీటి యోగ అధికారి శ్రేయ, రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగయ్య మాట్లాడారు. ముందుగా సంపూర్ణత అభయాన్ కార్యక్రమంపై వారితో పాటు విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పశు వర్ధక శాఖ రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను వివరించారు. సంపూర్ణ అభియాన్ పోస్టర్ విడుదల చేశారు. చివరిగా సిపిఓ ప్రసాదరావు సంపూర్ణత అభియాన్ 2.0 అధికారులందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఐసిడిఎస్, ఏర్పాటు చేసిన పోషక అభియాన్,రక్తహీనత, న్యూట్రిషన్ వినియోగం వాటిపై ఐసిడిఎస్ సిడిపిఓ సిబ్బంది అధికారులకు వివరించారు. సంపూర్ణ ఆరోగ్యము, విద్య, ప్రకృతి వ్యవసాయము ఆరోగ్య పోషకాలు, పశువర్ధక శాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే, ఇతర అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో నీటి అయోగ్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పై

## క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి

### - రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలనకే ప్రాధాన్యం

### - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి, ఫిబ్రవరి 25(మనసు లో మాట):** రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని మరియు రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డి.ఆర్వో. ,ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రెవెన్యూ, సర్వే మరియు భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా మరియు గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ లలో వచ్చిన అర్జీల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. నీటి తీరువ పన్ను వసూలు కోసం ప్రతి మండల,గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆలాగే మండల స్థాయి సమన్వయ కమిటీలు యొక్క పని తీరును పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.అర్వో., వై.సత్యనారాయణరావు, ఎన్ ఎ ఓ బి, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు కె.మనోరమ, ఎస్. సుబ్బలక్ష్మి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, ఎడి సర్వే గోపాలరాజా, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు పౌర సరఫరాల సంస్థ డి.ఎం.లు కె.ఎన్.మూర్తి, కె జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలక్టరేట్ మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



## దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

### 50 రోజు లలో ఆదాయం 4,26,767 రూపాయలు

**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసు లో మాట):** అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. ఆలయ ప్రాంగణంలో జరిపిన లెక్కింపు లో హుండీ ఆదాయం 50 రోజులలో 4,26,767 రూపాయలు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారులు కె చంద్ర తేజ, బి మురళీకృష్ణ తెలిపారు. విశాఖపట్నం నుంచి విచ్చేసిన శ్రీవారి భక్తులతో పర్యవేక్షణలో హుండీ లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పులకడం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం



**కొయ్యూరు, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఉన్న జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తేదీ గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా ప్రారంభం కానుందని, పార్టీ బలోపేతంతో పాటు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళల యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకుని సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ కవరేజ్ అందిస్తున్న ఏకైక పార్టీగా జనసేన నిలుస్తోందని జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షుడు సాగిన బుజ్జిబాబు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతమైన అరకుపాడేరు పార్లమెంటరీ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. జానపద కథలు & సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు కొయ్యూరు మండలంలో "ఉద్యమి, సాధక్, ప్రదాత"లుగా 13 మందిని నియమించినట్లు వారు చెప్పారు. రేపు జరిగే ప్రారంభ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ఎక్కువ మందికి ప్రయోజనం కలిగేలా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసుకోవాలని, సభ్యత్వంతో పాటు అందించే ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాలకు భరోసానిస్తుందని వారు పేర్కొన్నారు.

## నేడు నల్ల మారమ్మ దుర్గాలమ్మ పండుగలు

అచ్యుతాపురం ఫిబ్రవరి 25 మనసులో మాట.
మండలంలో గొల్ల ధర్మవరం లో నల్లమారమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు అలాగే మాటూరులో దుర్గాలమ్మ పండుగ మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన జరుపటకు నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఆయా గ్రామాలలో విద్యుత్ దీపాలంకరణ భారీగా కొల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు తెల్లవారుజాము నుండి మహిళలు అమ్మవార్లకు పసుపు కుంకుమలతో పూజ చేయుటకు అన్ని ఏర్పాట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

### అనకాపల్లి లో ఘనంగా సిరై ( జైలు) చిత్ర

# గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం

- ఉత్తమ విలువలు తో కూడిన తమిళ తెలుగు అనువాద చిత్రం
- 28 న అనకాపల్లి పాత బెల్లం మార్కెట్ సమీపాన మినీ హాల్ లో ప్రదర్శన



**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసు లో మాట):** అనకాపల్లి పాత బెల్లం మార్కెట్ సమీపం లోని మినీ హాల్లో ఈనెల 28 న సాయంత్రం పదర్శించబోయే సిరై ( జైలు) తమిళ తెలుగు అనువాద సినిమా గోడ పత్రిక ను అనకాపల్లి లో బుధవారం ఫిల్మ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ఘనంగా అవిష్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ గౌరవాధ్యక్షులు తమ్మన సుబ్బారావు మాట్లాడుతూ సమాజాన్ని కలుషితం చేసే రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని, చివరికి స్మగ్లింగ్ వ్యాపారాన్ని సైతం చిత్రీకరిస్తూ సినిమాలు వస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ సినిమా దక్షిణ భారతదేశీ నుంచి రావడం సంతోషకరమన్నారు. సుప్రసిద్ధ సినీ నటుడు శివాజీ గణేషన్ మనవడు ఒక సాధారణ ఆర్మడు రిజర్వుడ్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ గా నటించి యువనటులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ అధ్యక్షురాలు ఎస్. సూర్యకుమారి మాట్లాడుతూ ఉత్తమ విలువలతో కూడిన చిత్రాలను ప్రజలు అదరించాలన్నారు. ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి పి.ఎస్ అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ లో భాగస్వాములైన న్యాయవాదులు, కక్షిదారులు తప్పనిసరిగా ఈ సినిమాని చూడవలసిన అవసరం ఉందన్నారు. యువదర్శకుడు సురేష్ రాజకుమారి ఎంతో ప్రతిభవంతంగా న్యాయవ్యవస్థ ను ఆర్ముడు రిజర్వుడ్ కానిస్టేబుల్స్ జీవితం నుంచి చూపించే ప్రయత్నం చేశారన్నారు. ఇటువంటి ఉత్తమ చిత్రాలను ప్రజలు ఆదరించి నప్పుడే మరిన్ని ఉత్తమ చిత్రాలు వస్తాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు జి ఎల్ ఎన్ శాస్త్రి, సీనియర్ న్యాయవాది ఐ ఆర్ గంగాధర్, పట్టణ వైద్యులు డాక్టర్ దివ్య తేజ, ఫిలిం సొసైటీ కోశాధికారి శ్రీధరాల సూర్యనారాయణ, రచయిత డాక్టర్ చక్రపాణి, పొన్నాడ సుధాకర్, పి. సుధీర్, అజయ్ సేల్యూష్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

### - పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసు లో మాట):** జిల్లా లో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం అనకాపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ల పరిశీలన విధానం, ప్రశ్నాపత్రాల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పని తీరు, ఇన్విజిలేటర్ల నియామకం, హాజరు నమోదుల విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా గదుల్లో విద్యార్థులు కూర్చునే విధానం, సీటింగ్ అమరిక, మాల్ ప్రాక్టీస్ నివారణ చర్యలు, స్క్వాడ్ బృందాల పర్యవేక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్యాన్లు, సరిపడ వెలుతురు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరిరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ప్రాథమిక చికిత్స కిట్ సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణం లో, క్రమశిక్షణతో నిర్వహించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వినోద్ బాబు, అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ వెహికల్ లోడర్స్ వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలి

### - జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదుట లోడర్స్ ధర్నా



**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసు లో మాట):** జివిఎంసి అనకాపల్లి జోనల్ లో పనిచేస్తున్న క్లాప్ వెహికల్ లోడర్ ల 5 నెలల వేతన బకాయిలు ను వెంటనే ఇవ్వాలని జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు క్లాప్ వెహికల్ లో పనిచేస్తున్న లోడర్స్ 28 మందికి ఐదు నెలలు జీతాలు ఇవ్వకపోవడంతో పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతిసారి ఐదు నెలలు బకాయి పెట్టడం సరికాదన్నారు. ఏ నెలకి ఆనెల వేతనాలు ఇవ్వాలని, డిమాండ్ చేసారు. లోడర్స్ అందరిని ఆప్కాస్ లో కలపి 21000 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోడర్ వేతనాలు సకాలంలో అందలేదని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరారు. వేతనాలు ఇవ్వకుండా పనులు చెప్పడం సరైన కాదన్నారు. ప్రతిరోజు పని చేస్తే రోజుకి 450 చొప్పున మాత్రమే వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. కనీసం నెలలో ఒక్కరోజు కూడా సెలవు ఇవ్వడం లేదని నెలకి 30 రోజులు పని చేయవలసి వస్తుందన్నారు. అంత నిర్బంధంలో పనిచేస్తున్నప్పటికీ ఏ నెలకి ఆ నెల వేతనం ఇవ్వకపోతే కార్మికుల జీవన పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటి నుంచైనా సకాలంలో వేతనాలు ఇవ్వాలని లేదంటే ఆంధోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు సింగంపల్లి భారతి, వై ప్రసాదు , భాస్కరరావు, బి. అప్పారావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

### మైనరు డ్రైవింగుకు పాల్పడిన వారిపై గడిచిన ఏడాది కాలంలో

# 1300 కేసులు నమోదు - జిల్లా ఎస్పీ




**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి 24 :** మైనరు డ్రైవింగుతో చట్టపరమైన చిక్కులు తప్పవని, 18సం.లు లోపు వయస్సు కలిగిన వ్యక్తులు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులు డ్రైవింగు చేయుట వలన రహదారి ప్రమాదాలు, అనర్ధాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బుధవారం అన్నారు.

మైనర్లు వాహనాలు నడపడంలో తగినంత అనుభవం, ప్రమాదాలను అంచనా వేసే నేర్పు లేకపోవడం, వాహనాల వేగాన్ని నియంత్రించలేక పోవడం, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు తరుచూ ఉల్లంఘించడం, రహదారి భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడుపుట వలన కలిగే అనర్ధాలకు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులు చట్టరీత్యా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైతే ప్రమాద భీమాను చెల్లించేందుకు సదరు భీమా కంపెనీలు నిరాకరిస్తాయన్నారు. మైనర్లుకు వాహనాలు నడిపే అర్హత లేని కారణంగా భీమా చెల్లింపులు నిరాకరిస్తే, ఆ ఆర్థిక భారం కుటుంబంపైనే పడుతుందని, భీమా చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే పడుతుందన్నారు. ఈ కారణంగా కుటుంబ సభ్యులు ఆర్థికంగా సొమ్మును నష్టపోవాల్సి వస్తుందన్నారు. మైనర్లు వాహనాలు నడుపుటలో అనుభవం లేని కారణంగా ఇతరుల ప్రాణాలకు, రహదారిలో నడిచే వ్యక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.

వాహనదారులు, మైనర్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడిపే అర్హత (లైసెన్సు) లేకుండా డ్రైవింగుకు అనుమతించవద్దన్నారు. డ్రైవింగుకు సంబంధించి శిక్షణ పూర్తయి, నిర్దేశించిన వయస్సు వచ్చిన తరవాత లైసెన్సు పొంది, వాహనం నడిపే అర్హత సాధించిన తరువాతనే డ్రైవింగుకు ఉపక్రమించాలని కోరారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగు వలన కలిగే ఇబ్బందులు, అనర్ధాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపేందుకు మైనర్లు దూరంగా ఉండాలన్నారు. చట్టపరమైన నిబంధనలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కావున, వాహనాలను డ్రైవింగు చేసేందుకు మైనర్లును అనుమతించవద్దని, వాహన యజమానులు, తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.

మైనరు డ్రైవింగును జిల్లా పోలీసు యంత్రాంగం తీవ్రంగా పరిగణించి మైనరు డ్రైవింగుకు పాల్పడిన వారిపై గడిచిన ఏడాది కాలంలో 1300 కేసులు నమోదు చేసామని తెలిపారు.



# దిమిలిలో లేగ దూడల ప్రదర్శన

రాంబిల్లి ఫిబ్రవరి 25 ( మనసులో మాట ) మండలంలోని దిమిలి గ్రామంలో రాష్ట్ర గోకుల్ మిషన్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కోపరేటివ్ సొసైటీ ఆవరణలో లేగ దూడల ప్రదర్శన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ లో భారత్ పశు దాన్ యాప్ ద్వారా ప్రతి పార్టీ రైతు తన పశువులకు 12 అంకెలు గల (ఆధార్ నంబర్ )ఇవ్వడం జరుగుతుందని ఈ ఆధార్ నెంబర్కు తన ఫోన్ నెంబర్ను లింకు చేయించుకోవాలన్నారు అటువంటి రైతులు తమ పశువులకు ప్రభుత్వ వైద్య సేవలు ఇతర సేవలు చేసే వీలు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరానికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, విశాఖ డి ఎల్ డి ఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 69 లే గ దూడలు దిమిలి పశు వైద్యశాల పరిధిలో రైతులు ప్రదర్శనకు తరలించి కొచ్చారు. వీటిలో మూడింటికి ఎంపిక చేసి బహుమతులు అందజేశారు అలాగే 40 దూడలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి సహాయ సంచాలకులు డాక్టర్ సి హెచ్ ఎం ఎం గంగాధర్, పశు వైద్య అధికారులు డాక్టర్ రఘునాథ్, ఎల్ కన్నయ్య నాయుడు వి శిరీష ఇంకా వెటర్నరీ సహాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం

# ఇరవై ఆరువేలు ఇవ్వాలి

### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద అంగన్వాడీ లు నిరహర దీక్ష




**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసు లో మాట):** అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎదుట బుధవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ల అధ్వర్యంలో అంగన్వాడీ లు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె. కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్వాడీ లకు కనీస వేతనం 26000 పెంచాలని, పెండింగ్ ఉన్న 1810 మినీ వర్కర్ల కు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్ లోఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా, వేతనాలు పెంచలేదన్నారు. రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలని, డిమాండ్ చేశారు. అన్ని యాపులు ఒకే యాప్ గా చేయాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు కె కృష్ణవేణి, తనూజ, కాసులమ్మ, గంగవేని, పార్వతి, విజయ, భవాని, ఉమా నారాయణమ్మ, కృష్ణవేణి,పుష్ప తదితరులుపాల్గొన్నారు.

## తాకాశివీధి నూకాంబిక అమ్మవారి జాతర ముహూర్తపు రాట కార్యక్రమం



**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** అనకాపల్లి తాకాశివీధి లోని స్వయం భూ శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా బుధవారం రాట ముహూర్తం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాకాశి రాజేష్,ఆలయ ధర్మకర్త తాకాశి కన్నబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ తాకాశి కిషోర్, కమిటీ సభ్యులు , తాకాశివీధి పెద్దలు తాకాశి కొండలరావు, తాకాశి సూర్యారావు, బేతి ఈశ్వరరావు, బోయిన వరహాలు, గంగుపాం మహేష్ దొర, తాకాశి సత్యం దొర, తాకాశి నాగేష్,తాకాశి విశ్వేశ్వరావ్, ఎ రమణబాబు, పలకా చంటి, చింతల శ్రీనివాస్, వీర్ల శ్రీనివాసరావు ,దొండ రామారావు, తాకాశి నరేష్, తాకాశి అనిల్, కారుకొండ కన్నా, పల్లెల సురేష్, బలిరెడ్డి సత్య,చల్లపల్లి శ్రీహర్ష, తాకాశి రవి,చింతల నవీన్,బుర్ర అశోక్, తాకాశి సతిష్,బుగత అశోక్,తాకాశివీధి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవరంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సిసి రోడ్లకు శంకుస్థాపన



**అచ్యుతాపురం ఫిబ్రవరి 25 మనసులో మాట.** మండలంలో గల ఎర్రవరం పంచాయతీలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవతో పది లక్షలు సీసీ రోడ్లు మంజూరు చేయడంతో ఆర్ఎంబి రోడ్డు నుండి చెరువుగట్టు వరకు రోడ్లు వేయడానికి బుధవారం కూటమి నాయకులు అగల భాస్కరరావు గుడిలో కనకారావు అగాల హనుమంతరావు నిర్మల కోట బాబు కొల్లాటి బాబురావు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో ఏయూ శతాబ్ది ఉత్సవాల ఖో ఖో పోటీలు

### ఏయూ పరిధిలో కళాశాలల ఖో ఖో జట్లు పాల్గొంటాయి

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ బాబు


అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 25 (మనసులో మాట): దేశంలో పేరొందిన ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక, క్రీడలతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ ఖో ఖో పురుషుల పోటీలు ఈనెల 26 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. క్రీడలకు పెట్టింది పేరైన స్థానిక కళాశాలలో ఖో ఖో పోటీలు భారీ ఎత్తున జరగనున్నాయి. ఈ పోటీలలో 200 మంది పైగా క్రీడాకారులు పైగా పాల్గొంటారని, మైదానం తో పాటు క్రీడాకారులకి కావలసిన ఏర్పాట్లు అన్ని చేసినట్టు ఆయన వివరించారు. పోటీలకు ముఖ్య అతిథిలుగా, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ మోహన్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎ పల్లవి తో పాటు ఏయూ అధికారులు పాల్గొంటారన్నారు. ఖో ఖో పోటీలు ప్రారంభోత్సవానికి అతిథులుగా అనకాపల్లి వర్తక సంఘం తరపున కళాశాల అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు( శ్రీను), పాలకవర్గం సభ్యులు, కళాశాల సిబ్బంది పాల్గొంటారని డాక్టర్ జి జయ బాబు తెలిపారు.

## అనకాపల్లిలో అవతార్ మెహర్ బాబా జయంతి వేడుకలు ఆలరించిన సంస్కృత కార్యక్రమాలు




అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 25 (మనసులో మాట): ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అవతార్ మెహర్ బాబా 132 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్తూరు కళాశాల కూడలి లో ఉన్న అవతార్ మెహర్ బాబా మందిరంలో ఈ సందర్భంగా పలు కార్యక్రమాలునిర్వహించారు. ప్రధాన నిర్వహకురాలు మాజీ ఎంపీపీ గంగుపాం జలజ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ అవతార్ మెహర్ బాబా వారు సూచించిన ప్రేమ తత్వం మార్గం అత్యంత పవిత్రమైనదని నేటి యువత ఆచరించాలని, దీంతో సమాజానికి మేలు జరుగుతుందన్నారు. తుమ్మపాల ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకురాలు దంతులూరి మెహర్ బేబీ మాట్లాడుతూ కోరికలు నిగ్రహించుకున్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని బాబా సూచించారన్నారు. ఈ ఉత్సవాలను కొత్తూరు, అనకాపల్లి, తుమ్మపాల, కేంద్రాల భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

## సేల్స్ మెన్స్ డీలర్స్ ఎస్ హెచ్ జి తో నెలవారి సమీక్ష సమావేశం



పెదబయలు ఫిబ్రవరి25 మనసులో మాట : తహశీల్దార్ కార్యాలయం లో నెలవారి సమీక్ష సమావేశం మండలం లో గల 39 రేషన్ షాపులు సేల్స్ మేన్స్, డీలర్స్, ఎస్ హెచ్ జి లతో తహశీల్దార్ వి. త్రినాధరావు. నిర్వహించారు. 26.02.2026 నుండి 65 సంవత్సరం వయస్సు గల కార్డు దారులకు ఇంటి వద్ద రేషన్ సరఫరా చేయాలని తహశీల్దార్ సేల్స్ మేన్, డీలర్స్, ఎస్ హెచ్ జి లకు తెలిపారు. పిడిఎస్ డిస్ట్రిబ్యూషన్ మార్చి నెల 01.03.2026 నుంచి పంపిణీ చేయాలని తహశీల్దార్ వి. త్రినాధ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్, డీలర్స్, ఎస్ హెచ్ జి లు ఆర్ ఐ.వి. పూర్ణయ్య లు పాల్గొన్నారు.

# చెట్టుపల్లి జడ్పీ హైస్కూల్లో జాతీయ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

### అబ్బురపరిచిన విద్యార్థుల మోడల్స్



నర్సీపట్నం రూరల్, ఫిబ్రవరి 25, ( మనసులో మాట) : జాతీయ సైన్స్ దినోత్సవం ఈనెల 28న జరగనున్న నేపథ్యంలో మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కమిటీ చైర్మన్ పి ఈశ్వరరావు ఈ ప్రదర్శనను ప్రారంభించారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ వి రాజగోపాల్, జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు రాఘవ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 6 నుండి 9 తరగతుల విద్యార్థిని విద్యార్థులు 118 వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రధానోపాధ్యాయిని సరోజినీ మాట్లాడుతూ, ప్రదర్శనలో విజేతలైన వారికి ఈనెల 28న బహుమతి ప్రధానం చేస్తామన్నారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణయతలుగా నూకరాజు, భాస్కర్, చిరంజీవి వ్యవహరించారు. సమీపంలోని నిండుగొండ ,వెలంకాయలపాలెం పాఠశాలల విద్యార్థులు పాఠశాలను సందర్శించి ప్రదర్శనలు తిలకించారు. ప్రదర్శనను తిలకించిన గ్రామస్తులు అబ్బురపరిచిన విద్యార్థుల సృజనాత్మకతను కొనియాడారు.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం

### విశాఖ రేంజ్ పోలీసుల ఉక్కుపాదం - ఐజీ గోపీనాథ్ జట్టి

### - భారీ స్థాయిలో గంజాయి నిర్మూలన - గత 20 నెలల ప్రగతి నివేదిక

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట )ఫిబ్రవరి 25::**

విశాఖపట్నం రేంజ్ ఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి బుధవారం మీడియా సమావేశంలో గంజాయి నిర్మూలనకు చేపట్టిన బహుముఖ వ్యూహాలను మరియు సాధించిన అద్భుత ఫలితాలను వెల్లడించారు. జూన్ 2024 నుండి జనవరి 2026 వరకు రేంజ్ వ్యాప్తంగా (ఙూ=, ౌఖూ, ఽవీ,ౌఘూవీ, ౌఖూవీ) సాగిన గంజాయి వ్యతిరేక పోరాట వివరాలను వివరించారు.

భారీ స్థాయిలో గంజాయి ధ్వంసం ఆంధ్రప్రదేశ్ డీజీపీ గారి ఆదేశాల మేరకు, నేడు (25.02.2026) అనకాపల్లి జిల్లా, పరవాడ లోని కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద ఇన్సినరేషన్ (×అఎఅవతీఫఅశీఅ) పద్ధతిలో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను ధ్వంసం చేయనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా: 451 కేసులకు సంబంధించి 35,268.374 కిలోల గంజాయి, 132.157 లీటర్ల హాషిష్ ఆయిల్. అనకాపల్లి జిల్లా: 332 కేసులకు సంబంధించి 17,068.24 కిలోల గంజాయి, 10.03 లీటర్ల హాషీష్ ఆయిల్.

:అనకాపల్లి మరియు అల్లూరు సీతారామరాజు జిల్లాలతో కలిపి 783 కేసులకు సంబంధించిన 52,336.614 కిలోల గంజాయి మరియు 142.187 మీటర్ల హసిష్ ఆయిల్ ను ధ్వంసం చేయడం జరుగుతుంది.

రికార్డు స్థాయి రికవరీ మరియు అరెస్టులులి (జూన్ 2024 – జనవరి 2026)

గత 20 నెలల్లో పోలీసులు జరిపిన మెరుపు దాడుల్లో గంజాయి స్మగ్లర్ల వెన్ను విరిచారు:

మొత్తం కేసులు: 976 । అరెస్టులు: 2,405 మంది.

స్వాధీనం చేసుకున్న గంజాయి: 55,346.292 కిలోలు.

హాషీష్ ఆయిల్: 56.275 కిలోలు.

సీజ్ చేసిన వాహనాలు: 685.

ముఠాల గుట్టురట్టు: 24 అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి, 129 మంది సభ్యులపై నిరంతర నిఘా ఉంచారు.

ఆర్థిక మూలాల పై దెబ్బ రూ. 9.19 కోట్ల ఆస్తుల జప్తు

మత్తు పదార్థాల వ్యాపారం ద్వారా గడించిన అక్రమ ఆస్తులపై చీణూూ చట్టం కింద వేటు వేశారు. ఇప్పటివరకు 14 మంది ప్రధాన నిందితులకు సంబంధించి రూ. 9,19,17,290/- విలువైన ఆస్తులను గుర్తించి, వాటిని ఫ్రీజ్ చేస్తూ కన్ఫర్మేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కఠిన చట్టాల ప్రయోగం లి అలవాటు పడ్డ నేరస్థులపై 92 ప్రతిపాదనలు సిద్ధం చేయగా, 34 డిటెన్షన్ ఆర్డర్లు అమలయ్యాయి. 1599 మందిపై హిస్టరీ షీట్లు తెరిచారు.

డ్రోన్ నిఘా: 33 అత్యాధునిక డ్రోన్ల ద్వారా 129 హాట్స్పాట్లపై 1360 సార్లు నిఘా పెట్టి, నిందితులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

సాంకేతికత: నేరస్థుల డేటా ట్రాకింగ్ కోసం ఖఌూజీ, చీ×ణూూచీ మరియు చీూ+=×ణ వంటి యాప్లను సమర్థ వంతంగా వినియోగిస్తున్నారు.

సామాజిక మార్పు డీ-అడిక్షన్ & ప్రత్యామ్నాయ పంటలు

పోలీసు యంత్రాంగం కేవలం శిక్షలకే పరిమితం కాకుండా, బాధితులకు పునరావాసం కల్పిస్తోంది:

పునరావాసం: 6 డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా 401 మంది బాధితులకు కౌన్సెలింగ్ ఇచ్చి, 244 మందిని కేంద్రాలకు పంపారు.

రైతులకు ప్రోత్సాహం: గంజాయి సాగు మాన్పించి, 29,840 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేయించేలా 1.59 కోట్ల మొక్కలను పంపిణీ చేశారు.

ముగింపు సందేశం:

"యువత తమ బంగారు భవిష్యత్తును మత్తుకు బలి చేయవద్దు. గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు సహకరించాలి. సమాచారం కోసం 1972 (జూూ+ూజు టోల్ ఫ్రీ) లేదా 1933 నంబర్లను సంప్రదించండి. మీ వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి." ఐజీ శ్రీ గోపీనాథ్ జట్టిఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, డీఎస్పీలు జి.ఆర్.ఆర్.మోహన్, వి.విష్ణు స్వరూప్, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహనరావు మరియు పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యరావు, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చేనెల 2న యూత్ పార్లమెంట్

**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట):** ఫిబ్రవరి 25::విజయనగరం స్థానిక జేఎన్టీయూ జీవీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మార్చి నెల రెండవ తారీఖున యూత్ పార్లమెంట్ నిర్వహిస్తామని జిల్లా యువజన అధికారి ప్రేమ భరత్ కుమార్ ఓ అధికారిక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జేఎన్టీయూ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగంతో కలిసి మైభారత్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. వర్సిటీ కేంద్రంగా వికసిక్ భారత్ యువ పార్లమెంటు 2026 పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను విసి ప్రొఫెసర్ వివి సుబ్బారావు గారు ఆవిష్కరించారు. యూత్ పార్లమెంట్ తో పాటు విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. 18 నుండి 25 ఏళ్లలోపు విజయనగరం జిల్లా యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 28 తేదీలోగా తమ పేర్లను మైభారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. భారత అత్యవసర పరిస్థితి మరియు భారత ప్రజాస్వామ్యం నేర్చుకున్న పాఠాలు అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరుగుతాయి అన్నారు జిల్లా స్థాయిలో ఎంపికైన పదిమంది రాష్ట్రస్థాయి పోటీలు ఎంపిక చేస్తారని రాష్ట్రస్థాయిలో ముగ్గురిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక పార్లమెంటరీ సభ్యుడు శ్రీ కలిసేటి అప్పలనాయుడు గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరంలో పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్న యువజన సంఘాలకు స్పోర్ట్స్ కిడ్స్ ను అందిస్తారని తెలిపారు ఆసక్తిగల యువజన సంఘాలు మైభారత్ ఆఫీసును ఈనెల 28 తేదీ లోపల సంప్రదించగలరని పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ గారైన డాక్టర్ జి జయసుమ గారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర మణికుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి




పాడేరు రూరల్ ఫిబ్రవరి 25 మనుసులో మాట.. రక్త దాతలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఆదేశాల తో జిల్లా వ్యాప్తంగా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పాడేరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తహసిల్దార్ ఎంపీడీవోలు ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గిరిజన ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. అనేకమంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు మీరిచ్చే రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని వారి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. అపోహలకు తావు లేకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని రక్తదానం చేసేందుకు అనేకమంది ఉద్యోగులు ముందుకు వస్తున్నారని అన్నారు. ఎక్కడ లేని విధంగా జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సహకారంతో సేకరించిన రక్తాన్ని ఉచితంగా రోగులకు అందిస్తున్నామని తెలిపారు. అందరూ అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహించే ఈ రక్తదాన శిబిరాలకు అధికారులు రక్తదాతలు సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ తహసిల్దార్ వైద్యులు రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

### - అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్షురాలు సత్యవతి డిమాండ్




గూడెం /సీలేరు ఫిబ్రవరి 25(మనసు లో మాట ). అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయాలనీ అంగన్వడివర్కర్, వెల్పర్స యునియన్ మండల అధ్యక్షురాలు ఎల్ సత్యవతి డిమాండ్ చేశారు.

సత్యవతి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కుటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ అంగన్వాడి సమస్యలు వంద రోజుల్లో పరిష్కరిస్తానని ఆమె ఇచ్చారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్న హామీలు మాత్రం అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగనవాడి సమస్యలు పరిష్కరించియాల్సిందిగా కోరరు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమలి అప్పలనరస మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని వారి యొక్క స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి రవణమ్మ పిభవాని తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ స్కూల్స్ లో చేర్పించాలి

**కోటవురట్ల (మనసులో మాట ఫిబ్రవరి) 25:** తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోటవురట్ల మండలం పాములవాక జడ్పీ హైస్కూల్ హెచ్ఎం మరియు మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ గోడ పత్రిక ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం, పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఫర్నిచర్ సౌకర్యం కూడా ఉందన్నారు. విశాలమైన క్రీడా మైదానం ఉందన్నారు. పాఠశాలలో క్రీడలకు తగిన ప్రోత్సహం అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యాబోధన ఉచితంగా జరుగుతుందన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అఖిలభారత అంతర విశ్వవిద్యాలయాల టైక్వాండో పోటీలకు డైట్ విద్యార్థిని జయశ్రీ




**అనకాపల్లి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** ఇటీవల జేఎన్టీయూ జీవి విశ్వవిద్యాలయ అంతర కళాశాల టైక్వాండో పోటీలకు అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్)అటానమస్ కళాశాల విద్యార్థిని యు.జయశ్రీ ఎంపికైంది. బి .టెక్, ఈసిఈ బ్రాంచ్ థర్డ్ ఇయర్ చదువుచున్న జయశ్రీ ఎంపికవడం పట్ల కళాశాల ఛైర్మెన్ దాడి రత్నాకర్ అభినందనలు వ్యక్తం చేశారు. కాగా మార్చి 16, 17 తేదీలలో ఒడిశా రాష్ట్రం లోగల ఫకీర్ మోహన్ యూనివర్సిటీ లో జరుగు అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ టైక్వాండో పోటీలలో పాల్గొన్నట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. టైక్వాండో పోటీలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంతరావు, కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది హర్షం తెలియజేశారు.

## రాజుగారు బీడులో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**పాయకరావుపేట ఫిబ్రవరి 25 మనసులో మాట.** పట్టణంలోని రాజుగారు బీడులో రూ.10 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణానికి బుధవారం కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు మాట్లాడుతూ పట్టణంలోని 14 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ ఆర్ జి ఎస్ గ్రాంట్ రూ.93 లక్షలు శాంక్షన్ అయినట్టు తెలిపారు.మార్చ్ 15, 16 వ తేదీల కల్లా ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణాలు పూర్తికానున్నట్లు తెలిపారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను,మజ్జూరి నారాయణరావు,జూరెడ్డి ప్రసాద్,మండల యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,నారపురెడ్డి పద్మావతి,మలిపెద్ది వెంకటరమణ,గుల్లా నాగరాజు,శ్రీదేవి,సాదు శ్రీను,శివలంక నాగమల్లి,చిరుకూరి పేర్రాజు,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**చీడికాడ, ఫిబ్రవరి 25, (మనసులో మాట)..** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు అన్నారు మండలంలో అడవి అగ్రహారం గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను చిన్నంనాయుడు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కృషి వల్లన గ్రామాల్లో సిసి రోడ్డులు పనులు జరుగుతున్నాయి అన్నారు మొదటి విడతలో చాలా గ్రామాలకు నిదులు ఇవ్వడం జరిగింది అన్నారు రెండవ విడతలో అడవి అగ్రహారం గ్రామానికి 30 లక్షలు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగింది అన్నారు ఈ నిధులతో గ్రామంలో రోడ్లు బాగుపడతాయన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఆదివాసీ మాతృభాష ఉపాధ్యాయుల ఐటీడీఏ రిలే నిరాహార దీక్ష

**- ఐటీడీఏ ఎదురుగా మాతృభాష వాలంటర్లు రిలే దీక్షలు**

**పాడేరు రూరల్, ఫిబ్రవరి 25 (మనసులో మాట)..** ఆదివాసీ మాతృభాష ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం ఐటీడీఏ పరిధిలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 ఐటీడీఏలలో ఒకేసారి ఈ నిరసన చేపట్టినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మర్రి చిట్టిబాబు మాట్లాడుతూ, జిల్లాలో వివిధ మాతృభాషల్లో సుమారు 676 మంది ఉపాధ్యాయులు గత 67 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ, ఇప్పటికీ కనీస వేతనాలు కూడా సకాలంలో చెల్లించని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో కుటుంబ పోషణ తీవ్రంగా ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రతి విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభానికి ముందే రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు జగన్ అధ్యక్షత వహించారు.ముఖ్య డిమాండ్లు: కనీస వేతనం రూ.26,000 అమలుకు సంబంధించిన జి.ఓ. తక్షణమే జారీ చేయాలి మాతృభాష ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రతి విద్యా సంవత్సరానికి రెన్యువల్ తప్పనిసరి చేయాలి ఈ దీక్షలో జి.మాడుగుల మండలం నుంచి జి.చిన్నమీ, పి.మహేష్, పాడేరు నుంచి ఎస్.జగన్, కె.కొండబాబు, పెదబయలు నుంచి కె.విర్రయ్య, పి.బంగార్రాజు, జోగాబాబు, చింతపల్లి మండలం నుంచి డి.రాజు, ఎం.బాలరాజు, డుంబ్రిగుడ నుంచి టీ.సత్యనారాయణ, పి.కుమారి, అరకు వ్యాలీ నుంచి కె.రమేష్, జి.ప్రకాష్‌తో పాటు వివిధ మండలాల నుంచి అనేక మంది మాతృభాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యితో శ్రీవారికి కళంకం తెచ్చిన వైసీపీ నాయకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

**- ప్రసాదుల శ్రీనివాస్**



గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 25 హిందువుల మనోభావాలు దెబ్బ కొట్టి కలియుగ వెంకటేశ్వర స్వామికి కళంకం తీసుకొచ్చి కల్తీ నెయ్యి ద్వారా లడ్డులు తయారు చేయించి 250 కోట్ల రూపాయలు భక్తుల ధనాన్ని దోచుకుతున్న వైసిపి నాయకులు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదు శ్రీనివాస్ అన్నారు. ఈరోజు 73వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింగూరు అనంతరావు అధ్యక్షతన పైడి మాంబ కాలనీ లో సమావేశం నిర్వహించి వైసిపి పాల్పడిన అపచారాన్ని ప్రజలకు వివరించారు. . ఈ సమావేశంలో పాల్గొన్న గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో ఉన్న దేవాలయాలపై అరాచకాలకు పాల్పడింది వైసిపి నాయకులు అని అన్నారు. కల్తీ నెయ్యి విషయంలో రాష్ట్ర ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి విష ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కల్తీ నెయ్యికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదలకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి నంబారు దేముడు క్లస్టర్ ఇంచార్జ్,బలగా బాలు నాయుడు, గుంటపల్లి ప్రసాద్ వార్డు టిడిపి నాయకులు, వెంకట అప్పారావు,లక్కోజు దేవి, కురవదాస్ కృష్ణ,జ్యోతి, ముత్యాలమ్మ, పరిటాల శీను శ్రీను పంచదారల ప్రకాష్,ప్రకాష్, అనిల్ శ్రీను,వరలక్ష్మి,జగదీష్, నరసింహ,నర్సింగ్,అప్పారావు, పెంటరావు, సాయిరాం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీలో ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**నక్కపల్లి, ఫిబ్రవరి 25: మనసులో మాట.** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం చిన్న బోదుగల్లం గ్రామం కాలనీలో ఉపశమనం మరియు పునరావాసం ( ఆర్ & ఆర్ ) క్రింద మూలపర్ర, పాటిమీద గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో జరుగుచున్న ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపశమనం మరియు పునరావాస కొలనీలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని మరియు లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణయించిన నిర్ణీత సమయంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎ పి ఐ ఐ సి, రెవెన్యూ అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమం లో నక్కపల్లి అడ్డు రోడ్డు ఆర్డీఓ వి.వి.రమణ, తహసీల్దార్, ఎ.పి.ఐ.ఐ.సి. జెడ్.ఎమ్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### అటవీ హక్కులను,మానవ వనరులను ఉపయోగించుకొని

# గిరిజన కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాగలి

**-జాతీయ మానవహక్కుల కమీషన్ స్పెషల్ పర్యవేక్షకులు ఆర్. హేమంత్ కుమార్**



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 25 మనుసులో మాట..** గిరిజనులు వారి యొక్క అటవీ హక్కులు, భూ యాజమాన్య హక్కులు క్షేత్ర స్థాయిలో ఏ విధముగా అమలవుతున్నాయో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలో ఏ విధముగా అమలవుతున్నాయో ప్రత్యక్ష పరిశీలన చేయడం జరుగుతుందని జాతీయ మానవహక్కుల కమీషన్ స్పెషల్ పర్యవేక్షకులు ఆర్. హేమంత్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం పాడేరు మండలం మోదాపల్లి, జి మాడుగుల మండలం కె. కొడాపల్లి గ్రామాలలో పర్యటించి, స్థానికులతో అటవీ హక్కులు, సంరక్షణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గిరిజన పౌరలకు తను పనిచేసుకునే భూమిపై హక్కులు కల్పించడమే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. భూమిపై యజమాన్య హక్కు కల్పించడం వలన మానవ హక్కులు పునరావృతం అవుతాయన్నారు. ఆ ఉద్దేశ్యంతో అటవీ హక్కుల చట్టం అనేది రావడం జరిగిందన్నారు. జిల్లాలో 1.89 లక్షల ఎకరాల భూమిని గిరిజనులకు ఇప్పటివరకు అందివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి భూమిని సక్రమంగా వినియోగించుకుంటున్నారా లేదా,భూమి వలన అటవీ హక్కు పరిధి పెరుగుతుందా లేదా, అతనికి నష్టం జరుగుతుందా, అనేది పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రకృతి అమ్మ, దేవత లాంటిదని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మానవుడి ఉనికి కాపాడుతుందన్నారు. ప్రకృతిని కాపాడుకుంటే మనకు కావలసిన వరాలను అందిస్తుందన్నారు. అలాగే ప్రకృతికి మనం నష్టం కలిగిస్తే మనల్ని శపిస్తుందన్నారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన భూములను మనం కాపాడుకుంటూ మన చుట్టుపక్కల ఉన్న భూములను, చుట్టుపక్కల ఉన్న అడవులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, భూమి, విద్య ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించి గిరిజన కుటుంబాలు ఉన్నతంగా ఎదగాలన్నారు. భూమిపై యాజమాన్య హక్కులు పొంది, వ్యవసాయం, ఫల సాయం పొంది భూమిని అడవులను, అడవులపై హక్కులను ఇచ్చే ప్రభుత్వాలను గౌరవించాలన్నారు. మీ పిల్లల, వారి భవిష్యత్ తరాలకు మంచి విద్యను, ఉద్యోగాలును , మంచి జీవితం పొందుటకు ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, పాడేరు ఐటిడిఏ ఏపివో వెంకటేశ్వర్లు, పాడేరు ఐటిడిఏ కాఫీ విభాగం ఏడి బొంజిబాబు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000కు పెంచాలి



**బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 25 (మనసులో మాట);** అంగనవాడి టీచర్లకు కనీస వేతనం రూ.26000 కు, ఆయాలకు రూ.20000కు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆద్వర్యంలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో మాడుగుల ప్రాజెక్టులో బుధవారం మూడో రోజు రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు జిల్లా అంగన్వాడి యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగ శేషు మాట్లాడుతూ ముందర పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, చట్టబద్ధమైన గ్రాట్యూటీ అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు. గత ప్రభుత్వంలో, అంగన్వాడి ఆందోళనకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కుప్పం లో జరిగిన అంగన్వాడి ధర్నాలో పాల్గొని మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా, వేతనాలు పెంచలేదన్నారు. ధర్నాలోఐ సి డి ఎస్ కి బడ్జెట్, అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేసింది స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేవలం 4259లో కోట్లు కేటాయించారు ప్రస్తుతం అవసరాలకు ఈ బడ్జెట్ కేటాయింపు సక్రమంగా లేదన్నారు పౌష్టికమైనటువంటి ఆహారానికి కూడా ఈ బడ్జెట్ సరిపోదన్నారు. అంగనవాడీలకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మకమైనటువంటి సమ్మెను నిర్వహించారు ఈ సందర్భంగా 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకంగా మినిట్స్ఇచ్చిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో పెంచకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ గా అప్డేట్ చేశారు ఇంకా కొంతమంది అర్హతకు ఉన్న మినీ వర్కర్లకు 10వ తరగతి పాస్ అయినా మెయిన్ సెంటర్ కి అప్డేట్ చేయలేదు రాష్ట్రంలో మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫై లేదని మెయిన్ సెంటర్ గా మార్చకపోవడం అన్యాయం అన్నారు. 2024 లో మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి, అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చట్టాన్ని అమలు చేయడానికి గైడ్లైన్స్ మాత్రం రూపొందించకపోవడం దుర్మార్గమన్నారు . 2025లో డిసెంబర్ తర్వాత కొంతమందిని కూడా రిటైర్మెంట్ అయ్యారు మరి కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు వారికి ఎటువంటి బెనిఫిట్ రాలేదన్నారు, రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు.సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలని, డిమాండ్ చేశారు. అన్ని యాపులు ఒకే యాప్ గా చేయాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కావున ఈ సమస్యల పరిష్కారం కావాలని అన్ని ప్రాజెక్టుల దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తా ఉన్నాం అదేవిధంగా కలెక్టరేట్ వద్ద ఈనెల 26, 27, కలెక్టర్ కార్యాలయం వద్ద, ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నిరాహార దీక్షలు, విషయం తెలుసుకొని, కోడూరు మండల తాసిల్దార్, అమర్నాథ్, దీక్షా శిబిరాన్ని, సందర్శించి, మీ న్యాయమైన కోర్కెలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు, సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు వి మాడుగుల మండల కార్యదర్శి ఈ నరసింహమూర్తి యూనియన్ నాయకులు అధ్యక్షులు ఎం జానకి రామలక్ష్మి కొండాజి భాగ్యలక్ష్మి తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

### పెదబయలు మండలంలో

# భారీగా తెలుగుదేశం పార్టీలో చేరికలు

**పసుపు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన**

**టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు తేజోవతి , అసెంబ్లీ ఇంచార్జ్ దొన్ను దొర**



**పెదబయలు ఫిబ్రవరి25 మనసులో మాట :** పెదబయలు మండలంలో వివిధ పంచాయతీలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వి.కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనేక పంచాయతీల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. పెదబయలు మండల కేంద్రంలో కార్యక్రమంలో వివిధ పంచాయతీల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు మోజూరు తేజోవతి,అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ లిసియ్యారి దొన్ను దొర లి సంయుక్తంగా వారందరికీ పసుపు కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వారందరినీ హృదయపూర్వకంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో క్రమశిక్షణ గల ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని చెప్పారు. పార్టీ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం అనేది తెలుగుదేశంలోనే ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి చేసే నాయకులకు తగిన సమయంలో ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని అది కేవలం తెలుగుదేశం పార్టీలో మాత్రమే ఉంటుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాల నచ్చక జగన్మోహన్ రెడ్డి నియంత్రత్వ పద్ధతులు వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. చంద్రబాబు నాయుడు ఆదర్శప్రాయాలు, పాలన విధానాలు ఆదర్శప్రాయాలు, పాలన విధానాలు నచ్చి పార్టీలోకి చేరినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ నమ్మకంతో అయితే తెలుగుదేశం పార్టీలో మీరంతా చేరారో మీ నమ్మకాన్ని ఒమ్ము చేయబోమని పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయండి అని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెదబయలు మండల క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన వారు కొరవంగి గ్రామం నుండి పోయిభ మత్స్యలింగం, కొరవంగి రామన్న, పోయిభ చిన్నారావు,పోయిభ చంద్రుబాబు, కొరవంగి పరమేశ్వరరావు,పోయిభ సాగర్ జామి గూడా నుండి

ఇంతెంగి లక్ష్మణరావు, కిల్లో సత్యారావు, మొండిపల్లి చంద్రబాబు, లిబొండాపల్లి పంచాయితీ నుండిలికుర్రాడి చిట్టన్న, నూకరాజు,

వెదురు గుప్ప గ్రామం నుండి నాయుడు చిట్టన్న, కొర్ర దశరధి, నాయుడు చిట్టన్న ,నాయుడు నారాయణ, దెబంగి బొంజన్న, కొర్ర కొండలరావు, జర్సింగి నారాయణ, జర్సింగి ప్రసాద్ రావు, జర్సింగి రాజేంద్ర, పుర్సకారి గణేష్ , పుర్సకారి రాజు, డెంబంగి బాలు రాజు, పుర్సకారి మత్స్యరాజు , వంతల నందు, గిన్నెలు తోట పంచాయతీ నుండి

గొల్లోరి శ్రీరాములు, కరిదేసి శ్రీనివాసు, పాంగి సన్యాసిరావు, పాంగి రూప్నా, పాంగి రామదాసు, పాంగి ఆసు పాంగి సత్యరావు వంతల నాగేశ్వరరావు, లసంగి చిన్న బాలన్న, గుడితూరి బాలకృష్ణ, అమిడేలు హరి, ఆవిడేలు వినాయక రావు, గడుతూరి వినాయకమ్మ, తెరవాడ, కైకమ్మ, కిల్లో సుమన్, కిల్లో రాము, గడుతూరి సూరమ్మ, తమర్బ బాలరావు, గడుతూరి నారాయణ పడాల్, ఉడ్డు శేఖర్, పాంగి ప్రసాద్, గడుతూరి రామ్మూర్తి పడాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.:



## వడ్డాది వెంకన్న ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**- జిల్లా దేవాదాయ అధికారి సుధారాణి**

25ఎజెక్2ఒఒ ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా దేవాదాయ అధికారి సుధారాణి

బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 25(మనసులో మాట); మండలంలోని వడ్డాదిలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి 153వ వార్షిక కళ్యాణ మహోత్సవాలకు అంగరంగ వైభవంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా దేవాదాయ శాఖ అధికారి కేఎల్ సుధారాణి తెలిపారు. బుధవారం ఆమె ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం రాత్రి ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమై మార్చి 4 పుష్పాంజలితో ముగుస్తాయన్నారు. చంద్రగ్రహణం సందర్భంగా మూడవ తేదీ గుడి మూసివేస్తారన్నారు. సంప్రోక్షణ అనంతరం నాలుగో తేదీ తెల్లవారుజామున భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారన్నారు.ఈనెల 27న తిరువీధి ఉత్సవం నిర్వహించి స్వామివారి కల్యాణం జరిపిస్తారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.భక్తులకు త్రాగునీరు క్యూలైన్లు, వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు, పిఆర్, రెవిన్యూ అధికారుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రంలో ఆమె వెంట ఈవో టిఎన్ఎస్ శర్మ, ఎస్ఐ శ్రీనివాసరావు, అర్చకులు అంగర శ్రీకాంతాచార్య పాల్గొన్నారు.

## వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో సాంస్కృతిక కార్యక్రమాలు



బుచ్చియ్యపేట, ఫిబ్రవరి 25(మనసులో మాట); వడ్డాది వెంకటేశ్వర స్వామి 153వ వార్షిక కల్యాణ మహోత్సవాలు సందర్భంగా వడ్డాది నాలుగు రోడ్ల కూడలిలో ఈ నెల 27,28,మార్చి 1,2 తేదీలలో నాలుగు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సంబంధిత పోస్టర్లను బుధవారం గ్రామ పెద్దలు ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సీసీ కెమెరాలతో పాటు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల సహకరించాలన్నారు.యువకులు అనవసరంగా గొడవలకు దిగి పోలీసు కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు.మూడవ తేదీ చంద్రగ్రహణం సందర్భంగా నాగవల్లి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఉపసర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు దొండా నరేశ్, టిడిపి నేత దొండా గిరిబాబు, స్టేట్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరిశెట్టి శ్రీరామ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.ఏ

## ఉపమాక వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్

**- ఉత్సవాల భద్రతపై క్షేత్రస్థాయి సమీక్ష**



**నక్కపల్లి, ఫిబ్రవరి 25:** తిరుమల తిరుపతి దేవస్థానం (ఋఱ) ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 4వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ కలికి వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు బుధవారం నాడు స్వయంగా పరిశీలించారు.

ముందుగా ఎస్పీ గారు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దర్శనం అనంతరం, ఎస్పీ గారు ఉన్నతాధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:

ఫిబ్రవరి 27న జరిగే కళ్యాణ మహోత్సవానికి సుమారు 1.6 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, క్యూ లైన్ల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

మార్చి 3న రాజయ్యపేట సముద్ర తీరంలో జరిగే చక్రస్నానం సమయం లో భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉత్సవాల సమయంలో ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగించేలా అశ్లీల నృత్య ప్రదర్శనలకు తావులేకుండా చూడాలని, కేవలం సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎం.దేవ ప్రసాద్, ఎస్.బి. డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, నర్సీపట్నం డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, నక్కపల్లి ఇన్స్పెక్టర్ మురళి, ఎస్సై సన్నీ బాబు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
గురువారం 26 జనవరి 2026


# అబ్బబ్బే నాకు సస్పెన్షన్ విధించలేదు..

## - ఆ ప్రచారంలో వాస్తవం లేదు.. - పరిపాలనా కారణాల రీత్యా మార్పు

## - డాక్టర్ పీ సత్యనారాయణ వివరణ - అంటే ఎమ్మెల్యే వాసు చెప్పిందీ అబద్ధమేనా?!

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** కల్తీ పాల వ్యవహారం విషయంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది తగు రీతిలో స్పందించకపోవటం పట్ల ప్రభుత్వం సీరియస్ అయింది. ఇంత జరుగుతున్నా విధి నిర్వహణ పట్ల ఇంత అశ్రద్ధ ఏంటని ప్రభుత్వం ఒకింత అసహనాన్ని వ్యక్తం చేసింది. దీనికి తోడు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిలో అసౌకర్యాలపైనా, వైద్యుల కొరత పట్ల తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వైపు కల్తీ పాలు ఘటనలో మృతుల సంఖ్య పెరగుతుండటం కూడా ప్రభుత్వం అసహనానికి ఒక కారణం. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సూపరింటెండెంటు డాక్టర్ పీవీవీ సత్యనారాయణపై సస్పెన్షన్ వేటు పడినట్టు నగరంలో విస్తృత ప్రచారం జరిగింది. బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన వ్యాఖ్యలు.. ఆసుపత్రి సూపరింటెండెంటు సస్పెండ్ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేస్తే ఎవరినీ వదిలేదు అన్న భావనతో చెబుతూ..సూపరింటెండెంటు సస్పెండ్ కు కారణాన్ని చెప్పకనే చెప్పారు. పాల కల్తీ వ్యవహారం వెలుగులోకి రాగానే ప్రభుత్వ యంత్రాంగం సరైన విధంగా స్పందించకపోవడంతోనే జీజీహెచ్ సూపరింటెండెంటు పై సస్పెండ్ వేటు వేయడం జరిగిందని సుస్పష్టంగా తెలిపారు. ప్రతిపక్ష నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూడా సూపరింటెండెంటు సస్పెన్షన్ ప్రస్తావన తీసుకొచ్చారు. ప్రభుత్వం తన నిస్సహాయతను, చేతగాని తనాన్ని కప్పి పుచ్చుకునేందుకు హాస్పిటల్ సూపరింటెండెంటు ను సస్పెండ్ చేసిందన్నారు. సరైన సౌకర్యాలు, వైద్య సిబ్బంది లేకపోతే సూపరింటెండెంటు మాత్రం ఏమి చేయగలరని భరత్ ప్రశ్నించారు.

**నన్ను సస్పెండ్ చేయలేదు..**

మరి..రాజమండ్రి జీజీహెచ్ సూపరింటెండెంటు డాక్టర్ పీ సత్యనారాయణ మాత్రం.. అబ్బబ్బే నాపై సస్పెండ్ వేటు పడలేదని పత్రికా ప్రకటన ఇవ్వటం విడ్డూరంగా అనిపించింది. సస్పెన్షన్ విధించారనే వార్తలలో ఎటువంటి వాస్తవం లేదని డాక్టర్ సత్యనారాయణ ఆ ప్రకటనలో ఖండించారు. స్థానిక గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరో సర్జరీ డాక్టర్ జీ రాజశేఖర్ కెనడీని పరిపాలనా కారణాల రీత్యా ప్రత్యామ్నాయ ఏర్పాటుగా రాజమండ్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ-ఇన్చార్జి) అప్పగిస్తూ డైరెక్టర్, మెడికల్ అండ్ హెల్త్ జీ రఘునందన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే డాక్టర్ పీవీవీ సత్యనారాయణ రాజమహేంద్రవరం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ జనరల్ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్ గా కొనసాగడం జరుగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ చేశారని డాక్టర్ పీవీవీ సత్యనారాయణ ఆ ప్రకటనలో తెలియజేశారు. అంటే డాక్టర్ పీవీవీ సత్యనారాయణ ఏ పదవిలో ఉన్నట్టో..

**ఎమ్మెల్యే వాసు నేరుగా చెప్పారు కదా..**

ఇదంతా సరే.. ఏవేవో కారణాలతో అటు ఇటుగా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మార్పు చేసి ఉండొచ్చు గాక. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంటు సత్యనారాయణ సస్పెన్షన్ అన్న వార్తలలో వాస్తవం లేకపోవచ్చు గాక. మరి సాక్షాత్తూ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పిన 'సూపరింటెండెంట్ పై వేటు వేయడం జరిగిందని' సుస్పష్టంగా చెప్పిన మాటలను ఎలా అర్ధం చేసుకోవాలి డాక్టర్ గారు. ఎమ్మెల్యే మాటల్లో కూడా వాస్తవం ఉందా లేదా అనేది డాక్టర్ పీవీవీ సత్యనారాయణే చెప్పాలి.



## బాధితులకు మెరుగైన వైద్యం అందుతోంది..

- పలువురు కోలుకొంటున్నారు..
- పాల కల్తీ విషయంలో మా ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది
- ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** ప్రజల ఆరోగ్యం... ప్రాణాల విషయంలో ఎవరైనా తప్పులు చేస్తే... చూస్తూ ఊరుకునేది లేదు.. ఉపేక్షించబోమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రోజులుగా నగరంలో పాల కల్తీ వ్యవహారంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. ప్రభావిత ప్రాంతాల్లో 300కు పైగా శాంపిల్స్ తీసుకుని ఎవరు ఈ పాల కల్తీకి గురయ్యారో గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక శిబిరాలను నిర్వహించి నిపుణుల పర్యవేక్షణలో శాంపిల్స్ తీసుకుని పరీక్షిస్తున్నారన్నారు. రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు పిల్లల పరిస్థితి మెరుగుపడిందన్నారు. వైద్య పరంగా ఎక్కడా వెనక్కు తగ్గవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. డెల్టా ఆసుపత్రిలో ఒకరు ఇంకా వెంటిలేటర్పై ఉన్నారని, కిమ్స్ లో 8 మందిలో నలుగురి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందన్నారు. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ నుండి ఎక్విప్మెంట్ తీసుకువచ్చారన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారాన్ని నిన్ననే అందించామన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సంబంధించి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ పాల కల్తీకి సంబంధించి నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. తాజా ఘటనతో రాజమహేంద్రవరంలో టెస్టింగ్ ల్యాబ్ ను పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో శాసన సభ సమావేశాలు జరుగుతున్నప్పటికీ అక్కడికి వెళ్లకుండా స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామన్నారు. పాల కల్తీ వ్యవహారం వెలుగులోకి రాగానే ప్రభుత్వ యంత్రాంగం సరైన విధంగా స్పందించకపోవడంతోనే జీజీహెచ్ సూపరింటెండెంటు పై వేటు వేయడం జరిగిందన్నారు. ఒక పక్క శాసన సభ సమావేశాలు జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఎప్పటికప్పుడు స్థానికంగా పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచే విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని సూచించినట్టు తెలిపారు. కాగా నగరంలోని వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ ని కలిసిన ఎమ్మెల్యే జోగేశ్వరరావు, లీలాకృష్ణ

**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఫిబ్రవరి 25..** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో శాసన సభ విరామ సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు , రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల మెరుగుదల, సాగునీటి సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వీరేశ్వర స్వామి సేవలో ఐ జి. అశోక్ కుమార్




**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట) ఫిబ్రవరి 25..** మురమళ్ల లో నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారిని ఏలూరు ఐజి. జి.వి.జి. అశోక్ కుమార్, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా,అమలాపురం డి యస్ పి టి.యస్.ఆర్.కే ప్రసాద్, బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిత్యం కొన్ని వందల మంది భక్తులు ఇక్కడ కళ్యాణాలు జరిపించుకొంటు ఉంటారన్నారు. ఆలయ వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత వీరికి ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందించి వేద ఆశీర్వచన చేశారు. వీరి వెంట ముమ్మిడివరం సి.ఐ,మోహన్ రావు ,ఐ. పోలవరం యస్ ఐ. రవీంద్ర బాబు.తదితరులు పాల్గొన్నారు..



## ప్రకృతి వ్యవసాయానికి కొత్త ఊపునిచ్చిన..

# కొనుగోలు దారులు-విక్రేతల అనుసంధాన సమావేశం

- ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, మాజీ స్పెషల్ సీఎస్ టీ విజయ కుమార్






**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** రాజమహేంద్రవరంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై స్థానిక జేఎన్ రోడ్డు లోని (సూర్య గార్డెన్స్) 'కొనుగోలు దారులు - విక్రేతల అనుసంధాన సమావేశం' ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలియజేశారు. అందుకు అనుసరించి తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కొనసీమ, కృష్ణా, కాకినాడ (డెల్టా ప్రాంతం) జిల్లాలకు చెందిన 'బయో రిసోర్స్ సెంటర్' (బీఆర్సీ) ఉత్పత్తులు, ఇన్‌పుట్‌ల స్టాల్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ

డెల్టా ప్రాంత రైతులు, అగ్రిగేటర్లు, ప్రాసెసర్లు, రిటైలర్లు, సర్వీస్ ప్రొవైడర్లు పరస్పర అనుసంధానం కావడానికి ఈ సమావేశం వేదికగా నిలిచిందన్నారు. రైతు ఉత్పత్తులకు ప్రత్యక్ష మార్కెట్ కల్పించడమే లక్ష్యంగా ఈ నెట్‌వర్కింగ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన రహిత, నాణ్యమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించవచ్చని ఆమె తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మాత్రమే కాకుండా మార్కెటింగ్ వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. రైతు నుండి వినియోగదారుడికి నేరుగా అనుసంధానం ఏర్పడితే రైతు ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్య పరిస్థితుల్లో కూడా మంచి ఫలితాలు వస్తాయి అన్నారు. రైతులు ధైర్యంగా ముందడుగు వేసి ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతు స్వావలంబన సాధిస్తారని, సమాజానికి ఆరోగ్యభద్రత కల్పించగలమని అన్నారు. ప్రతి రైతు ఒక మార్పు దూతగా మారి, తన పొలంలో ప్రారంభించిన ప్రకృతి వ్యవసాయాన్ని పక్క రైతులకు కూడా పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం అనేది కేవలం పంటల ఉత్పత్తి కాదు- ఇది భూమి, మనిషి, ప్రకృతి మధ్య సమతుల్యతను నిలబెట్టే సుస్థిర జీవన విధానం అని ఉద్ఘాటించారు.

మాజీ స్పెషల్ ప్రధాన కార్యదర్శి, రైతు సాధికార సమితి కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు, టీ విజయ్ కుమార్ (రిటైర్డ్ ఐఏఎస్) జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొని రైతులు, వ్యాపారవేత్తలు, కొనుగోలు దారులతో ప్రత్యక్షంగా సంభాషించారు. విత్తనం నుండి పంట కోత వరకు ప్రకృతి వ్యవసాయ విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. భూమి ఆరోగ్యం కాపాడుతూ స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులు పండించడంలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని చెబుతూ, ఇది కేవలం ఒక పద్ధతి మాత్రమే కాకుండా రైతు జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకువచ్చే ఉద్యమమని వివరించారు. రసాయనాల అధిక వినియోగంతో భూమి సారవంతత తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రకృతి వ్యవసాయం భూమికి మళ్లీ జీవం పోసే సాధనమని తెలిపారు. జీవామృతం, ఘనజీవామృతం, వృక్ష కషాయాలు వంటి సహజ పద్ధతుల ద్వారా నేలలోని సూక్ష్మజీవులను సంరక్షించి, భూమి ఉత్పాదకతను దీర్ఘకాలికంగా పెంచుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, దిగుబడులు స్థిరంగా లభిస్తాయని, మార్కెట్‌లో రసాయన రహిత ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండు రైతుకు మెరుగైన ఆదాయాన్ని అందిస్తుందని వివరించారు. భూమిని తల్లిలా భావించి దానిని రక్షించడం ప్రతి రైతు బాధ్యత అని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన నేల, స్వచ్ఛమైన ఆహారం అందించడం మనందరి కర్తవ్యమని స్పష్టం చేశారు.


**రైతుల అనుభవాలు..**

రైతులు సత్యనారాయణ, శ్రీనివాస్, రాంబాబు, మల్లికార్జునరావు తమ ప్రకృతి వ్యవసాయ అనుభవాలను వివరించారు. ఇతర రైతుల నుండి ఉత్పత్తులు సేకరించి వ్యాపారవేత్తలుగా ఎదిగిన విధానాన్ని తెలియజేశారు. రాంబాబు తన వద్ద దేశీ వరి, మిల్లెట్స్, పండ్లు, బెల్లం, తేనె తదితరంగా 4045 ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కే రాబర్ట్ పాల్, ప్రతి రైతు ఉత్పత్తి దశతో పాటు మార్కెటింగ్ దశలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. రైతు ఒక ఉత్పత్తిదారుడిగానే కాకుండా వ్యాపారవేత్తగా కూడా ఆలోచించే దిశగా ముందుకు రావాలన్నారు. ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా మార్కెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ నుండి సాంకేతిక మార్గదర్శకత్వం, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ అనుసంధానం, ప్రభుత్వ పథకాల ద్వారా పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. రైతులు సమూహాలుగా ఏర్పడి పనిచేస్తే ప్రభుత్వ సహకారం మరింత సమర్థవంతంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు సీ చంద్రశేఖర్ (ఎస్టీఎల్), ప్రణయ్ భార్గవ్ (సీనియర్ కన్సల్టెంట్ ఈడీపీ), బిజయ్ నరసింగ్ దేవ్ (టీఎల్), అలాగే జిల్లా అధికారులు కే రాబర్ట్ పాల్ (డీఏఓ), మల్లికార్జునరావు (డీహెచ్ఓ), చక్రధర్ (డీడీఎం నాబార్డ్), ఎం సునీల్ వినయ్ (ఏడీ మార్కెటింగ్), తూర్పు గోదావరి జిల్లా డీపీఎం తాతారావు, డెల్టా జిల్లాల డీపీఎంలు వెంకటేష్, నూకరాజు, ఎలియజార్, శ్రీనివాసరావు, శంకర్ నాయక్, ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, సహాయ సంచాలకులు, ప్రాజెక్ట్ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన యాంటీ డోస్ ఇంజెక్షన్ అందుబాటులో..

## ఇంటింటి సర్వేలో కొత్తగా కేసులు నమోదు కాలేదు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** కలుషిత పాలు కారణంగా వైద్య సహాయం అవసరమయ్యే రోగులకు అవసరమైన యాంటీ డోస్ ఇంజెక్షన్ అందించటం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవి రాజు సూచనల ప్రకారం రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఈ ఇంజెక్షన్ ఉపయోగించవచ్చు అని తెలియజేశారు. రాష్ట్రంలోను, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇది అందుబాటులో లేకపోవడంతో, సంబంధిత ఏజెన్సీల ద్వారా ప్రత్యేకంగా తీసుకు రావడం జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు.



**ఇంటింటి పర్యవేక్షణ ఫలితాలు..**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభావిత ప్రాంతాలలో కలుషిత పాలు వినియోగించిన కుటుంబాల కోసం విస్తృత ఇంటింటి పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు.

ఆర్ఎంసీ కమిషనర్ రాహుల్ మీనా ప్రత్యక్ష పర్యవేక్షణలో 9 వైద్య బృందాలు పాల్గొని, మొత్తం 110 కుటుంబాలు, 307 మంది ప్రజలపై సమగ్ర విచారణ చేపట్టామన్నారు.

**లాక్ చేసిన ఇళ్లు:** 6 (ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు ఎటువంటి లక్షణాలు లేవని గుర్తించబడింది). నేడు డోర్ టూ డోర్ సర్వే లో కొత్త కేసులు నమోదు కాలేదన్నారు. కుటుంబ సభ్యులకు పాలు, పాల ఉత్పత్తులు వినియోగించకుండానే సురక్షితంగా పారవేయాలని సూచనలు చేశామన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు గమనించినట్లయితే వెంటనే నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ను సంప్రదించమని లేదా ఫోన్ నెంబర్ "94940 60060" ద్వారా సమాచారం అందుకోవచ్చనని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

'కల్తీ పాలు' ఘటనలో..

# 'వరలక్ష్మి డైరీ' యజమాని గణేశ్వరరావు అరెస్టు

## -14 రోజులు రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** రాజమహేంద్రవరంలో 'కల్తీ పాల'ను సరఫరా చేసిన కోరుకొండ మండలం నరసాపురంలోని 'వరలక్ష్మి డైరీ' యజమాని అడ్డాల గణేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. ప్రస్తుతం అతను జైలులో ఉన్నాడు. డైరీలో పాలు నిల్వ చేసే ఫ్రీజర్ నుంచి ఇథిలీన్ గ్లైకాల్ అనే కెమికల్ లీకై పాలలో కలవడం వల్లే ఈ విషాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పాలు చేదుగా ఉన్నాయని వినియోగదారులు ఫిర్యాదు చేసినా, లాభాపేక్షతో నిందితుడు అవే పాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కల్తీ పాలు సేవించిన వారిలో అయిదుగురు మృతిచెందారు. ప్రస్తుతం సుమారు 15 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో 7గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొందరికి కిడ్నీలు దెబ్బతినడంతో డయాలసిస్ నిర్వహిస్తున్నారు. అలాగే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు డాక్టర్ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ, ఆయన స్థానంలో డాక్టర్ కెనడిని నూతన సూపరింటెండెంట్‌గా నియమించారు. ఆసుపత్రిలో బాధితులకు 24 గంటల పాటు ప్రత్యేక వైద్య బృందాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.



# జాతీయ కబడ్డీ పోటీలకు రాజమండ్రి క్రీడాకారుడు దుర్గారావు ఎంపిక

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** ఈ నెల 26, 27, 28 తేదీలలో గుజరాత్‌లో నిర్వహించబోయే 72వ నేషనల్ పురుషుల కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీం తరపున రాజమహేంద్రవ రానికి చెందిన పిట్టా దుర్గారావు ఎంపిక అయ్యాడని తూర్పు గోదావరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పేరం రవీంద్ర, సెక్రటరీ బురిడీ త్రిమూర్తులు తెలిపారు. పిట్టా దుర్గారావు శ్రీ స్వామి వివేకానంద మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ రీడింగ్ రూమ్ నుండి అనేక సార్లు నేషనల్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడని తెలిపారు. కబడ్డీ క్రీడాకారుడు దుర్గారావు ఆంధ్రప్రదేశ్ కబడ్డీ టీం కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడని, ఇది చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా పేరం రవీంద్ర, చైర్మన్ చంద్రశేఖర్, సెక్రటరీ బురిడి త్రిమూర్తులు, అసోసియేషన్ సభ్యులు దుర్గారావుని అభినందించారు.

# ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ ముప్పు

**-'కల్తీ పాలు' బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** రాజమహేంద్రవరంలో 'కల్తీ పాలు' ఘటన రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, అయిదుగురు మృత్యువాత పడటానికి కారణం కూడా ప్రభుత్వ అసమర్థతే కారణమని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐయూడబ్ల్యూఈసీ-కేకేసీ ఏపీ ఉపాధ్యక్షుడు జేటీ రామారావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. బుధవారం స్థానిక కిమ్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న 'కల్తీ పాలు' బాధితులను కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. జేటీ రామారావు, రాష్ట్ర కార్యదర్శి కేవీ ఆనంద్ కుమార్, అనపర్తి కోఆర్డినేటర్ గుండాపు ఏసు తదితరులు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా జేటీ రామారావు మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, ఇది ప్రభుత్వ మౌన సహకారంతో జరిగిన ప్రజలపై నేరమన్నారు. పాలు కాదు, విషం ప్రజల గొంతుల్లో పోసి ఐసీయూలకు నెట్టేసిన పాల మాఫియాను ఈ ప్రభుత్వం కాపాడేందుకు వత్తాసు తీసుకుందని ఆరోపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రలో ఉన్నారా?, ఆరోగ్య శాఖ చేతకానిదా?..లేక లంచాలతో కళ్లుమూసుకుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష సాక్ష్యమే ఈ ఐసీయూ మంచాలన్నారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పాలకులు మౌనంగా ఉండటం నేరంలో భాగస్వామ్యం కాదా..అని జేటీ రామారావు ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు వెంటనే రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాధితుల చికిత్స ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలని, కల్తీ పాల సరఫరాకు బాధ్యులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. బాధ్యత వహించాల్సిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. ఇవి అమలు చేయకపోతే-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని కుదిపేసే ప్రజా ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు. రోడ్డెక్కుతాం..ప్రభుత్వాన్ని నిలదీస్తాం బాధ్యులను జైలుకి పంపే వరకు ఆగమన్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడితే.. కుర్చీలు ఊగక తప్పదని..ఇది విజ్ఞప్తి కాదు.. చివరి అల్టిమేటమ్ అని జేటీ రామారావు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# లండన్ అగ్నిప్రమాదంలో పెద్దాపురం యువకుడు మృతి



**పెద్దాపురం ( మనసులో మాట) ఫిబ్రవరి 25;** లండన్ లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బుధవారం తెలిపారు. లండన్ లోని కురువయ్య డాన్ లోని డబ్బాస్ హిల్ టెర్రస్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్దాపురం యువకుడు జి.అభిషేక్ తో పాటు మరొక యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపారు. 2023లో యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ యునైటెడ్ కింగ్డమ్ లో ఎంబీఏ నిమిత్తం అభిషేక్ లండన్ వెళ్లినట్లు మిత్రులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న ఆస్కారావు కుమారుడే అభిషేక్. అభిషేక్ మృతి పట్ల పెద్దాపురం కొండయ్యపేట శోక సముద్రంలో మునిగింది. అందరితో కలిసిమెలిసి తిరిగే యువకుడు అభిషేక్ ఇక లేడనే విషయాన్ని అతని మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ అస్కరరావు కుమారుడు మృతి పట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాల కోసం ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో

# మార్చి 4న ఛలో విజయవాడ

**ఏపీడబ్ల్యుజెఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి. ఆంజనేయులు**



**కాకినాడ (మనసులో మాట )ఫిబ్రవరి 25.** అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమంలో ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి. ఆంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నంలోని ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ డైరీని సంఘ సభ్యులతో కలిసి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఏపీడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి ఎన్నికల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించడంతోపాటు ఇల్లు కూడా మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంబి నాథన్ మాట్లాడుతూ మార్చి 4న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ సెక్రటరీ మెరుగుమాల రాఘవులు,మైలవరం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు సల్మాన్, వి. సురేష్, ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అడపా శివ, చల్లా రవీంద్ర,ఏపీడబ్ల్యుజెఎఫ్ మైలవరం నియోజకవర్గం నాయకులు అవుట్ బాబు, టంగుటూరి శ్రీను, దాసి ప్రతాప్, ఎస్. నాగరాజు, గుంజ నాగరాజు, నరేష్, మేకల భాను, ఎం. రమేష్, వేముల నాగరాజు, వంశీ, బొమ్మ గోపి, అష్రఫ్,జి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహం నుండి మొట్టమొదట ఆడపిల్లను దత్తత ఇచ్చాం - కలెక్టర్



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 25:** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో శిశు గృహ ఏర్పాటైన తరువాత మొట్ట మొదటిగా ఆడపిల్లను దత్తత ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ శిశు గృహ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 15 నెలల పాప సంజనను దేశవ్యా ప్తంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పిల్లలలేని దంపతులకు పిల్లలు దత్తత ఇచ్చే కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఆన్లైన్ ప్రాధాన్యతలో కేరళకు చెందిన మిస్టర్ బాదుషా సమీనా దంపతు లు ఎంపికయ్యారని వారికి ఈ యొక్క పాపను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా శిశు గృహం ద్వారా దేశవ్యా ప్తంగా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న పిల్లలు లేని దంపతులకు పిల్లల దత్తత కార్యక్రమం చట్టబద్ధంగా సమర్థ వంతంగా నడుస్తోందన్నారు. ఈ కార్యక్ర మం ద్వారా అసహాయ పిల్లలకు సుఖమైన గృహం, ఉజ్వల భవిష్యత్తును అందించడం జరుగుతుం దన్నారు. పిల్లలు లేని దంపతులు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసి, అర్హతలు వయసు, ఆర్థిక స్థితి, మానసిక ఆరోగ్యం తనిఖీ చేయించుకోవాలన్నారు. సీనియారిటీ, అర్హత ఆధారంగా జిల్లా శిశు గృహాల నుంచి పిల్లలు కేటాయించబడతారన్నారు. పిల్లలులేని దంపతులు పోర్టల్‌లో దరఖాస్తు చేసి చట్టబద్ధ దత్తత తీసుకో వాలన్నారు. దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డలుగా ప్రేమతో చూసుకుని, వారికి మంచి విద్య, భవిష్యత్తు అందించాలని దత్తత తీసుకున్న దంపతులకు సూచించారు. జిల్లా శిశు గృహం ఈ ప్రక్రి యలో దత్తత తీసుకునే వారికి పూర్తిగా సహకరి స్తుందన్నారు. దయచేసి ఈ పవిత్ర ప్రయత్నంలో పాల్గొ ని పిల్లలు లేని దంపతులు శిశు గృహ చిన్నారులను దత్తత తీసుకోవాలన్నారు. ఈ శిశు గృహం ద్వారా సామాజిక న్యాయం, పిల్లల సంక్షేమా నికి ఐసిడిఎస్ ఆధ్వర్యం లో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దంపతుల అభీష్టాలు సఫలమవ్వాలని కోరు కుంటున్నానన్నారు. దత్తత పిల్లల్ని కన్నబిడ్డలు లాగా చూసుకోవాలన్నారు. దత్తత తీసుకున్న తర్వాత పిల్లల పోస్ట్ అడాప్షన్ ఫాలో-అప్ ప్రక్రియ జూా=ూా మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పిల్లల సంక్షేమం, దత్తత తీసుకున్న తల్లిదండ్రుల సామర్థ్యం నిరంతరం పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె నాగమణి,, జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి బి ఉమా లక్ష్మి ప్రొటెక్షన్ ఆఫీస్ నాన్ ఇన్స్టిట్యూషన్ కేర్ శిరీష, శిశు గృహ మేనేజర్ ఎం వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక చికిత్సా కేంద్రాన్ని సందర్శించిన జడ్జి శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మీ బుధవారం నగరంలోని మనసా మానసిక చికిత్స కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, ఇతర సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అదే విధంగా చికిత్స పొందుతున్న రోగులతో, వారి కుటుంబ సభ్యులతో కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని రోగులకు, వారి కుటుంబ సభ్యులకు సూచించారు.

## పిఠాపురం అభివృద్ధికి

# మాస్టర్ ప్లాన్ సిద్ధం

**- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్**

**- శానిటేషన్ మెరుగుకు పిఠాపురం,గొల్లప్రోలుకు 56 మంది అదనపు సిబ్బంది నియామకం**



పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 25:

పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీలను సర్వతోముఖాభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ (ఐఏఎస్ ) పి. సంపత్ కుమార్ బుధవారం పిఠాపురంలో పర్యటించారు. ఏపీ అర్బన్ టీంకు చెందిన నిపుణుల బృందం గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి రూపొందించిన అభివృద్ధి నివేదికలను ఆయన సమీక్షించారు.

**నివేదిక ఆధారంగానే పనులు**

ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనపై నిపుణుల బృందం సమగ్ర నివేదిక అందజేస్తుందని తెలిపారు. ఈ రిపోర్టును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అందజేస్తామని, ఆయన సూచనలు మరియు ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.

**శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి**

పట్టణాల్లో పారిశుద్ధ్య లోపాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పిఠాపురానికి 40 మందిని, గొల్లప్రోలుకు 16 మందిని పట్టణ స్థాయి సమైక్య ద్వారా నియమించనున్నట్లు ప్రకటించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా పనిచేయాలని ఆదేశించారు.

**ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛ పిఠాపురం'**

"విజిబుల్ క్లీనింగ్" నినాదంతో ప్రతి దుకాణదారుడు, వీధి వ్యాపారి తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతినెల మూడో శనివారం 'స్వచ్ఛ స్వర్ణాంధ్ర'లో భాగంగా ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇచ్చి, నిధుల లభ్యతను బట్టి మిగిలిన పనులు పూర్తి చేస్తామని వివరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పర్యటనలో మున్సిపల్ సహాయ సంచాలకులు నాగ నరసింహారావు, కమిషనర్ నామ కనకారావు, వివిధ శాఖల అధికారులు, ఏపీ అర్బన్ టీం సభ్యులు శ్రీ కమల్, రాజేష్ బాబు, ఇర్ఫాన్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన ప్రాంగణానికి భూమి పూజ

**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 25;** పెదపూడి మండలం సంపర ముక్తేశ్వర క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం షెడ్డు నిర్మాణానికి మల్లిడి శ్రీనివాసరెడ్డి దంపతులు బుధవారం భూమి పూజ నిర్వహించారు. శతాబ్దాల చారిత్రిక ప్రాణానికి గలిగిన సంపర ముక్తేశ్వరం లోని వీక్షణ ముక్తేశ్వర స్వామి ఆలయ దర్శనాలకు తరలి వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు గ్రామస్తులు భక్తులు కోరికపై షేక్ నిర్మాణానికి శ్రీనివాసరెడ్డి సంకల్పించారు. సప్తమహర్షిలు, శ్రీనాథశ్రీనాథ మహాకవి బాల త్రిపుర సుందరి సమేత వీక్షణా ముక్తేశ్వర స్వామిని దర్శించి పూజించినట్లు ఆలయ చరిత్ర వివరిస్తుంది. అంతేకాకుండా శ్రీనాథ మహాకవి తన ప్రసిద్ధ భీమా ఖండంలో సాంప్రయనపురములోని వీక్షణ ముక్తేశ్వర స్వామి విశిష్టతను వివరించడం విశేషం. బుధవారం ఆలయ ఈవో వడ్డాది సత్యనారాయణ, అర్చకులు సోమ సుందర శర్మ ఆధ్వర్యంలో శ్రీనివాసరెడ్డి దంపతులు అన్నదాన షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులు, భక్తులు, యాత్రికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగిన తర్వాత మేల్కొంటున్న అధికారులు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 25..** రాజమహేంద్రవరం కల్తీ పాల వ్యవహారం ఘటన తో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పాల కేంద్రాల పై ఆహార నియంత్రణ జిల్లా అధికారి జీ. ఏ.బి నందా, సుబ్బారావు బృందం తనిఖీల నిర్వహించారు. కాకినాడ గాంధీనగర్, సినిమా రోడ్డు లో గల రైతుపాలు , కేశవ మిల్క్బాల కేంద్రం లో అపరిశుభ్ర వాతావరణం గమనించారు. శాంపిల్స్ కలెక్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆహార నియంత్రణ అధికారి నందా మాట్లాడుతూ గ్రామాల నుండి సేకరించిన పాలను ప్యాకెట్ ల తో విక్రయిస్తున్న కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఐస్ వినియోగించి పాలను నిల్వ చేయటం గమనించామనీ పాల కేంద్రాల్లో పాలు నిల్వలకు ఫ్రీజర్ లు వినియోగించాలని, కాలం చెల్లిన ధర్మ కోల్ బాక్స్ లు వినియోగిస్తే కఠినచర్యలుతీసుకుంటామన్నారు పాల కేంద్రాలలో శాంపిల్స్ తీసుకుని ల్యాబ్ కు పంపించేస్తున్నామన్నారు. కెమికల్స్ వినియోగించినట్టు నిర్ధారణ అయితే వారిపై ఆహార భద్రత చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాలు తయారీకి పాల పౌడర్ వాడుతున్నట్లు గమనించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు.

# నరాల రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 25..** నరాల రుగ్మతల వలన, వెన్నుపాము కు సంబంధించిన ఇబ్బందుల వలన మెదడులో ఏదైనా ఇబ్బంది వచ్చి రక్తస్రావం జరిగినప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని దానిని త్వరగా గుర్తిస్తే పక్షవాతం నుంచి బయటపడవచ్చు అని అందుకుగాను నరాలకు సంబంధించిన రుగ్మతలపై అవగాహన పెంచుకోవాలని పి ఎం పి వైద్యులు కుమార యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ సమయం కుర్చీలో ఒకే భంగిమలో కూర్చుంటే స్థూలకాయం వస్తుందన్నారు. అదేవిధంగా ఎక్కువ సమయం నిలబడితే శరీర బరువు వెన్ను మీద పడి నొప్పి వచ్చే అవకాశం ఉందన్నారు .వీటి బారిన పడకుండా ఉండాలంటే జీవన శైలిలో, అలవాట్లలో ,శరీర భంగిమల్లో మార్పులు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా బరువులు లేపేటప్పుడు మోకాళ్ల నుండి లేపాలి అన్నారు. స్థూలకాయలైతే బరువు తగ్గాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం బి పి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అడబాల రత్న ప్రసాద్ బుద్ధరాజు సత్యనారాయణ రాజు చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కొలువైన శ్రీశ్రీశ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

**- అధ్యక్షుడు గా వాకాడ కనకరాజు, కార్యదర్శి గా గొర్ల శివ**



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 25..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ఏలేశ్వరం పట్టణంలో స్థానిక ది లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ కళ్యాణ మండపంలో శ్రీశ్రీశ్రీ లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక లాంఛనంగా బుధవారం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షులుగా జ్యోతుల రమణ, అధ్యక్షులుగా వాకాడ కనకరాజు, ఉపాధ్యక్షులుగా కేసనకుర్తి వీరబాబు , కార్యదర్శిగా గొర్ల శివ , సహాయ కార్యదర్శిగా కరిమెరకల కృష్ణ , కోశాధికారిగా పోరాబత్తుల సత్తిబాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వాకాడ కనకరాజు మాట్లాడుతూ, కార్యవర్గ ఎన్నిక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇదే ఐక్యత మనం ఎల్లప్పుడూ కలిగి ఉండాలని ఆయన యూనియన్ సభ్యులను అభినందిస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ సభ్యులంతా పాల్గొన్నారు.



## పాల కేంద్రాలతో పాటు ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్**

**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 25..** ఆహార భద్రత అధికారులు జగ్గంపేట మండల పరిధిలోని పాల కేంద్రాల తో పాటు ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్ అన్నారు.ఇటీవల రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనతో చిన్నారి సహా ఐదుగురు చనిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో పాల బూత్ లు, మంచినీళ్లు ప్లాంట్లు హోటల్ పై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.ఆహార పదార్థాలు కల్తీ జరుగుతున్నట్లు సమాచారం వచ్చిన తర్వాత కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా తనిఖీలు నిర్వహించాలన్నారు.కొన్ని హోటల్ లో నిల్వ మాంసం ఉంచుతున్నారని ఆహార పదార్థాలు తయారీ కేంద్రాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పులి ప్రసాద్ అన్నారు.వాటర్ ప్లాంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వారు ప్రతి సంవత్సరం ప్లాంట్ పర్మిషన్ రెన్యువల్ చేస్తున్నారా లేదా,ఫిల్టర్ వాటర్ ను ప్రతిరోజు శాంపిల్స్ సేకరించి టెస్టింగ్ చేస్తున్నారా.. లేదా అని అంశాలపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి, ప్రజలకు మంచినీరు అందే విధంగా అధికారులు దృష్టి సారించాలని పులి ప్రసాద్ అన్నారు.

## అన్ని సమస్యలకు మల్లాడి వైఖరే కారణం

**- ఎంపి వైధిలింగం ఆరోపణ**



**యానాం (మనసులో మాట) ఫిబ్రవరి 25:** యానాం నియోజకవర్గంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢీల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రతి విషయంలోనూ తలదూర్చడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్ని సమస్యలకు ఆయనే ప్రధాన కారణమని పుదుచ్చేరి ఎంపి వైధిలింగం ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మల్లాడి వైఖరి వల్ల యానాం లో పారిశుద్య సమస్య, ఇండ్ల పట్టాల సమస్య, రీజెన్సీసిరామిక్స్ పునః ప్రారంభం కాకుండా ఉన్న సమస్య, కార్మికుల సమస్య తదితర సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. తాను జనరల్ ఆసుపత్రిలో జనరేటర్ నెలకొల్పడానికి ఎంపి నిధులు మంజూరుచేసానని కాని ఇప్పటి వరకు దానిని పెట్టలేదని, దీనికి కారణం మల్లాడి అనుచరుడు జనరేటర్ను జిజిహెచ్లో అద్దెకు పెట్టడమేనని అన్నారు. ఎందువల్ల జనరేటర్ ను పెట్టనీయకుండా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అన్నింటిని బ్లాక్ చేసేస్తున్నారని అన్నింటిలోను మల్లాడి ప్రమేయం పెరిగి పోయిందన్నారు. అదేవిధంగా ఎంపిదే కాకుండా ఎమ్మేల్యే విధులకు సైతం ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. మల్లాడి పట్ల యానాం ప్రజలు సంతోషంగా లేరన్నారు. దరియాలతిప్ప నిరసన శిబిరం వద్దకు తాను వెళ్తే అడ్డుకున్నారని ఆ ఘటన పట్ల మల్లాడి వ్యవహార శైలిని ప్రజలు విమర్శిస్తున్నారన్నారు. గ్యాస్ ఘటనపై ఇప్పటికే పార్లమెంట్ జీరో అవర్లో ప్రస్తావించినట్లు తెలిపారు. పెట్రోలియం స్టాండింగ్ కమీటీకి వద్దకు సెతం దానిలో సభ్యుడిగా తీసుకువెళ్లానన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి, మల్లాడి అసలు ఇష్టం లేదని కారణం బాధితులంతా ఎస్సీలే కాబట్టి అని ఆరోపించారు. అతను ఎస్సీ వ్యతిరేకి అని కాబట్టే దాని పరిష్కారం కాకుండా అడ్డుకుంటున్నారన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ సిఎం నారాయణసామి, అనంతరామన్, వైద్యనాధన్, బ్లాక్ కాంగ్రెస్ కమీటీ అధ్యక్షుడు అర్ధాని దినేష్, కాంగ్రెస్ పార్టీ యానం ఇన్చార్జ్ కాటంశెట్టి రామ్మూర్తి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలు పోతున్నా.. ప్రభుత్వం పట్టించుకోదేం?

- వైద్య శాఖ మంత్రి ఎక్కడ..రాజమండ్రి రావద్దా?
- సీఎం వచ్చి బాధితులను పరామర్శించాల్సిన అవసరం లేదా..
- హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి..
- ఫుడ్ సేఫ్టీ అధికారులపై చర్యలేవి..
- రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ పదార్థాల విక్రయాలే, హాస్టల్ విద్యార్థుల ఆహార పదార్థాల్లోనూ కల్తీయే
- మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందో లేదో తెలియని పరిస్థితిలా వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, ఎవరూ పట్టించుకోవటం లేదని, ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక వైసీపీ సిటీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 'కూటమి' ప్రభుత్వం ప్రజారోగ్యంపై చూపిస్తున్న నిర్లక్ష్య విధానంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలు, మాజీ మంత్రులు మంగళవారం స్థానికంగా ఉన్న వివిధ ఆసుపత్రుల్లో 'కల్తీ పాల' ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న బాధితులను చూశారన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో తప్పిస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు వైద్యం చేయకపోవడం పట్ల మాజీ మంత్రులు నిరసన వ్యక్తం చేశారన్నారు. చికిత్స పొందుతున్న వృద్ధులను, చిన్నారి పిల్లలను చూసిన తరువాత.. ఈ ఘటన ఎంతో హృదయ విదారకంగా అనిపించిందన్నారు. అన్నెం పున్నెం ఎరగని పసి పిల్లలు ఐసీయూలో కిడ్నీ సమస్యలతో బాధపడటం కలచివేసిందన్నారు. అందరికంటే ముందు 80 సంవత్సరాల కనకరత్నం అనే ఆమె ఈ పాల కల్తీ విషయంలో చనిపోయారు కానీ.. ఆమె పేరు చనిపోయిన వారి జాబితాలో లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. అసలు పోలీసు వ్యవస్థ గాని, హాస్పటల్ సిబ్బంది గానీ పోస్టుమార్టం ఆగ మేఘాల మీద నిర్వహించేశారన్నారు

వైద్యం పొందుతున్న పసి పిల్లలు వారి తల్లిదండ్రుల మాటలను గాని, వాళ్ళ పరిస్థితి గాని చాలా హృదయ విధారకంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాణం విలువను రూ.10 లక్షలు వెలకట్టడం అత్యంత దారుణమన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి ప్రభుత్వం చేతులు దులుపేసుకుంటోంది అన్నారు. 'కల్తీ పాల' ఘటనపై తొలుతగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించడం వలనే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి..ఈ పరిహారం తూతూ మంత్రంగా కానిచ్చేశారన్నారు. లేకపోతే మొత్తం ఈ ఘటనను నీరు గార్చే విధంగా కూటమి ప్రభుత్వం విధానం ఉండేదని భరత్ అన్నారు.

**పాల వ్యాపారిని కాపాడేందుకు కొత్త కథ..**

అనధికారికంగా పాల శీతలీకరణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న పాల వ్యాపారి గణేష్ ని కాపాడటానికి కూటమి ప్రభుత్వం చూస్తోందని భరత్ ఆరోపించారు. ఇందు కోసం కొత్త కథను తెరమీదకు తీసుకువచ్చి..ఎథిలిన్ గ్లైకాల్ కలిసిందని కొత్త చరణం అందుకుందని.. ఒక వేళ అదే కలిసి ఉంటే పాల రంగు నీలి రంగులోకి మారి ఉండేదన్నారు. కల్తీ జరగలేదని కొత్త కథకు కూటమి ప్రభుత్వం తెర లేపిందన్నారు. అప్పుడు పుష్కరాలు తోపులాటలో సుమారు 29 మంది మరణాలు సంభవిస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటన అతి ఉత్సాహంతో జరిగిందని చెప్పేసి కొట్టిపారేశారన్నారు. అలాగే పోలీసు శాఖ వీడియో ఫుటేజ్ హుటాహుటిన మాయం చేశారని, చంద్రబాబు ఇటువంటి నీఛ రాజకీయాలకు తెర లేపడంలో సిద్ధహస్తులని విమర్శించారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు లేవు..**

ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వైద్య సదుపాయాలు లేవని, మొట్ట మొదటిగా చేరిన కనకరత్నం అనే మహిళను రాజమండ్రి నుంచి కాకినాడ పంపించడం.. కాకినాడలో వైద్యం తీసుకుంటుండగా ఆమె ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అన్నారు. నిజంగా జగనన్న చెప్పినట్లుగా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తయి ఉండి ఉంటే వసతులన్నీ సక్రమంగా ఉండేవన్నారు. ఇప్పుడు ఆ కాలేజీ పనులన్నీ అర్థాంతరంగా ఆగిపోయాయి.. అందుకని కనీసం వసతులు లేవు, సిబ్బంది లేరన్నారు. డయాలసిస్ యంత్రం, వెంటిలేటరు ఇటువంటి ఏ సదుపాయాలూ లేవన్నారు. వివిధ విభాగాలకు సంబంధించి వైద్యులు లేరన్నారు. నిర్లక్ష్యం ప్రభుత్వానిదైతే.. ఆసుపత్రి సూపరింటెండెంటు ను సస్పెండ్ చేయడం దేనికని భరత్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు, వైద్యులు ఉన్నప్పుడు విధుల్లో నిర్లక్ష్యం గా ఉన్నారని చర్యలు తీసుకుంటే అందరూ హర్షించేవారన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో 20 లక్షల లీటర్ల పాల వాడకం జరుగుతోందని, వీటిపై నియంత్రణ ప్రభుత్వానికి ఉండాలన్నారు.

**మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి..**

మృతిచెందిన బాధిత కుటుంబాలకు పరిహారం కింద పది లక్షలు ఇవ్వడం కాదని, కనీసం పాతిక లక్షలు పరిహారం ఇవ్వాలని భరత్ డిమాండు చేశారు. అలాగే చికిత్స పొందుతున్న పిల్లలకు భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా దానికి ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. రక్త నమోనాలు నేషనల్ ఫొరెన్సిక్ ల్యాబ్స్ కి ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. కల్తీ మా ప్రభుత్వంలో జరగలేదని చెప్పడం కోసం రకరకాల కారణాలు చెబుతున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ఘటనకు ప్రస్తుత ప్రభుత్వమే కారణమని..తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

**హాస్టల్స్ లో కల్తీ..కల్తీ..**

ఇప్పటికీ రాష్ట్రంలో ఎక్కువ శాతం.. చదువుకునే పిల్లలు ఉండే హాస్టల్లో గాని, మధ్యాహ్న భోజన పథకంలో గాని సుమారు 36 కేసులు నమోదయ్యాయన్నారు. కుళ్ళిన గుడ్లు, తాగే నీటిలో టాయిలెట్ వాటర్ కూడా కలుస్తుందంటే పరిపాలన ఎంత దౌర్భాగ్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

రాజమండ్రి సిటీలో ఇంత భయంకరమైన ఘటన జరిగితే కనీసం వైద్య శాఖ మంత్రి జాడే లేదని, ముఖ్యమంత్రి వచ్చి హెల్త్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేయాలన్నారు. కల్తీ పాల కారణంగా ఇంతమంది అనారోగ్యాలకు గురైతే, ఇప్పటికి ఆరుగురు మరణిస్తే ఆరోగ్య శాఖ మంత్రి రావాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే రావాలన్నారు. కానీ బాధ్యత గల సంబంధిత మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని భరత్ ప్రశ్నించారు.

# క్షేత్రస్థాయి పర్యటన ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం

**కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**





**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 25..** కాకినాడ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్డు అక్రమణలు, మౌలిక వసతుల లోపాలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు ఎంతో దోహద పడుతున్నాయని నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన డిమార్ట్ ప్రాంతంలోని శ్రీవిద్యా కాలనీలో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న వివిధ సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా డిమార్ట్ వీధిలో రహదారిని ఆక్రమించి బట్టికొట్లు ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు. దీనిని గమనించిన కమీషనర్, రోడ్డును అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బట్టికొట్లను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అలాగే కాలనీలో నగరపాలక సంస్థకు చెందిన స్థలం ప్రహారి లేకుండా ఉండటాన్ని గుర్తించిన కమీషనర్, ఆ స్థలాన్ని పరిరక్షించేలా వెంటనే ప్రహారిగోడ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

తదుపరి శ్రీవిద్యా కాలనీ నగరపాలక సంస్థ పార్కును సందర్శించిన కమీషనర్‌కు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్కును అభివృద్ధి చేసిన విధానాన్ని వివరించారు. పార్కులో ప్రజలకు సౌకర్యంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలు ఆడుకునేందుకు క్రీడ సామాగ్రిని ఏర్పాటు చేయాలని, త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమీషనర్ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని శ్రీవిద్యా కాలనీలో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని కమీషనర్ వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఏఈ రత్నమాల, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శ్రీవిద్యా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ గూడవర్తి సత్యమూర్తి, ఎ. లక్ష్మీనారాయణ, కె. నరసింహారావు, ఎన్. సత్యనారాయణ, రామకృష్ణ, బాబురావు, సూరిబాబు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి అంబటిని మర్యాదపూర్వకంగా కలసిన మేడపాటి షర్మిళ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబుని, ఆయన కుమార్తెను గుంటూరు రూరల్ లో ఆయన స్వగృహంలో ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్, రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అంబటి విడుదలైన తరువాత గుంటూరు వెళ్ళి ఆయనతోను, ఆయన తనయురాలితోనూ బుధవారం షర్మిళా రెడ్డి భేటీ అయ్యారు. కుశల ప్రశ్నలు వేశారు. రాజకీయాలకు అతీతంగా కేవలం మర్యాదపూర్వకంగా కలిసి, అంబటికి శాలువా కప్పి షర్మిళ సత్కరించారు అలాగే అంబటి రాంబాబు సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల పట్ల ధైర్యంగా తన నిరసనను వ్యక్తం చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అభినందనలు అందుకున్న అంబటి కుమార్తెతో షర్మిళ కొద్ది సేపు ముచ్చటించారు. మేడపాటి షర్మిళ రెడ్డితో పాటు రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాజమండ్రి 32 వ వార్డు ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్, వైఎస్ఆర్సీపీ ఎస్సీ సీనియర్ నాయకులు కాటం సంజయ్ కాంత్, గురాన రమణ తదితరులు మాజీ మంత్రి అంబటి రాంబాబు ను కలసిన వారిలో ఉన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన అవసరం



**మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 25..** వ్యాధులు పట్ల అవగాహన అవసరమని రేడియాలజిస్టు డాక్టర్ శశిధర్ పేర్కొన్నారు.పేద ప్రజలకు మేలైన వైద్యం అందించాలంటే వ్యాధులపై అవగాహన అవసరమని పేర్కొన్నారు .బుధవారం మండపేటలో స్కానింగ్ సెంటర్ ఆవరణలో కమ్యూనిటీ పారామెడిక్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కోన సత్యనారాయణ అద్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. మండపేట, రూరల్, కపిలేశ్వరపురం, రాయవరం, ఆలమూరు మండలాల సభ్యులతో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాద్యక్షులు గంగుమళ్ల రాంబాబు అవయవదానం గురించి వివరించారు. పల్లెల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవయవ దానాన్ని ప్రోత్సహించాలన్నారు. డాక్టర్లకు అసోసియేషన్ ఆద్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఎం పి గౌరవ అద్యక్షులు బళ్ల వెంకట రమణ, పీఎంపీ మండల ప్రదానకార్యదర్శి ఇరవాడ రవికుమార్, పీఎంపీ కోశటధికారి వానపల్లి కనకరాజు వివిధ మండలాల పీఎంపీ అసోసియేషన్ అద్యక్ష,కార్యదర్శులు 150మంది సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సిబ్బందికి ఏఐ ఫైలింగ్ పై వర్క్ షాప్ నిర్వహణ..

**వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ అపూర్వ భరత్..**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 25..** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకుని ఫైలింగ్ నిర్వహణ పద్దతులను మెరుగు పరచడం వంటి అంశాలపై బుధవారం కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందికి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ అపూర్వ భరత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజువారి ప్రభుత్వ కార్యకలాపాల్లో ఏఐ టెక్నాలజీని భాగం చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు చర్చించారు. వర్క్ షాప్ లో భాగంగా ఏఐ టూల్స్ ని ఎలా ఉపయోగించి మానవ తప్పులను తగ్గించుకోవాలి, కార్యాలయ పనితీరును మెరుగుపరచుకోవడాని అనుసరించాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. కలెక్టరేట్ లో పత్రాల నిర్వహణకు భవిష్యత్తులో సరైన మార్గదర్శకాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వర్క్ షాప్ లో సీపీవో పీ.త్రినాథ్, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరం

**- ఎస్సై శ్రీను నాయక్**



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 25:** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అనపర్తి ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాల అమలులో భాగంగా అనపర్తి పోలీస్ స్టేషన్ వద్ద అనపర్తి ఎస్సై శ్రీను నాయక్, ఇతర పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డు లేనివారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.



# పాల వ్యాపారులకు లైసెన్సు ఇవ్వాలి...

- నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలి...
- రూ 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి....
- కామన డిమాండ్....

మండపేట (మనసులో మాట )ఫిబ్రవరి 25
రాష్ట్రం లో అన్ని పాల కేంద్రం లను, ప్రతి గ్రామంలో ఉన్న పాల వ్యాపారాలు చేసే వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ పరిధిలో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు.రాజమండ్రిలో కల్తీ పాల ఘటన తీవ్ర భయాందోళనకు గురిచేసిందనీ పేర్కొన్నారు.విషపు పాలు తాగి మూడు రోజుల్లో 9 మంది చనిపోవడం,పాలు తాగిన చాలామంది ప్రాణాలతో కొట్టుమిట్టడుతూ ఆసుపత్రి లో ఉండడం అత్యంత బాధాకరమన్నారు.
కిడ్నీ సమస్యతో పరిస్థితి విషమించి 8 మంది ఆసుపత్రుల్లో చేరడం ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆసుపత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారికి తక్షణం మెరుగైన వైద్యసేవలు అందించాలనీ డిమాండ్ చేశారు.చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు రూ 50 లక్షల రూపాయలు ఎక్సేసియా గా చెల్లించాలని డిమాండ్ చేశారు.
కల్తీ పాల సరఫరాపై నిజాలు నిగ్గుతేల్చాలనీ కోరారు.
ఉన్నత స్థాయి కమిటీ నియమించి దర్యాప్తు ముమ్మరం చేయాలన్నారు.
కల్తీ పాలు ఘటనలో బాధితుల సంఖ్య పెరగకుండా తక్షణం మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ఆదుకోవాలని కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ జోలికి పోవద్దు

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

## టౌన్ సి ఐ సురేష్




మండపేట (మనసులో మాట ) ఫిబ్రవరి 25
యువత ముఖ్యంగా విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిస కావద్దని మండపేట టౌన్ సి ఐ సురేష్ అన్నారు. మండపేట భాష్యం స్కూల్ లో మంగళవారం సి ఐ సురేష్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో రేపటి తరం కోసం గంజాయి రహిత సమాజం ఇదే మా సంకల్పం పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, గుట్కా, సిగరెట్, డ్రగ్స్ వంటివి హాని చేస్తాయని వివరించారు. జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వీటి జోలికి పోవద్దని సూచించారు. ఇటీవల సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోక్సో చట్టం ను వివరిస్తూ బాలికలు, మహిళలు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టాలు కటినంగా ఉన్నాయని తెలిపారు. మహిళల ను గౌరవించాలని వారికి కష్టం నష్టం కలిగే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్యామలాంబ దేవి ఉగాది జాతర మహోత్సవాలకు రాట ముహూర్తం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 25:** స్థానిక గీత అప్సర థియేటర్ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ దేవి ఉగాది జాతర మహోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం పందిరి వేసేందుకు రాట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి జోగి వెంకటేశ్వర రావు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కడియాల వీరభద్రరావు, సభ్యులు రాట ముహూర్తం కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరభద్రరావు మాట్లాడుతూ అత్యంత వైభవంగా శ్యామలంబ అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఐవీవీ సత్యనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లాడ వెంకట సత్య అప్పారావు, బోను ఈశ్వరి, మల్లపరెడ్డి వరలక్ష్మి, తాడివలస వెంకటలక్ష్మి, తొర్లపాటి శాలిని, అందూరి చంద్రశేఖర్, కారుమూరి సురేష్, కెల్లా జయలక్ష్మి, మాదిరెడ్డి పద్మావతి (ఎక్స్ అఫీషియో) హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు దొండపాటి సత్యంబాబు, రుంకాని విజయ్, బీజేపీ నాయకులు కమలేష్ జైన్ తదితరులు పాల్గొని పూజలు చేశారు.

## పంచాయతీ అధికారులు

# మురికి నీటిని తొలగించరా...

- మా పిల్లలు రోగాలు బారిన పడుతున్నాం బాబోయ్...
- మర్రివీడు ప్రజల ఆక్రందన....



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 25..** ఏలేశ్వరం మండలం మారుమూల గ్రామపంచాయతీ మర్రివీడు గ్రామంలో సుమారు నాల్గు నెలల నుండి మురికి నీరు పల్లపు ప్రాంతమైన తమ వీధిలో నిల్వ ఉండి దోమలతో రాత్రులు పగలు నిద్ర లేకుండా చంటి బిడ్డలతో అల్లాడు పోతున్నామని ఆ గ్రామానికి చెందిన సిరిపరపు శివ తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోవటం లేదని బుధవారం వాపోయారు . తమ వీధిలో సుమారు మూడు నెలలు పై బడే గ్రామంలో ప్రజల వాడుక నీరు అంతా వచ్చి తమ ఇంటి ముందరే ఉంటుందని కనీసం కాల్వ లో పూడిక తీయించేందుకైనా అధికారులు చొరవ తీసుకుపోకవడంతో చిన్న బిడ్డలతో ఆరోగ్య సమస్యలు కలిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని శివ ఆవేదన వ్యక్తం చేశారు . అంతేకాక నా ఇంట్లో ఉన్న చిన్న బిడ్డలు బయటకు వస్తే ఆ మురికి నీటితో ఆరోగ్య సమస్యలు రావచ్చు అని ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీలో ఉన్న పారిశుద్ధ్య నిర్మూలనకు అధికారులు సత్వర చర్యలు తీసుకోమని హెచ్చరించిన ఈ గ్రామపంచాయతీ అధికారులకు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహ రిస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీలలో పారిశు ద్ధ్యం తొలగించే క్రమాన్ని ఎప్పటికప్పుడు మండల ఎంపీడీవో క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడంతో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలని సిరిపురపు శివ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యను పత్రిక ద్వారా తెలియపరుస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఏలేశ్వరం మండల అభివృద్ధి అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని పత్రిక పరంగా విజ్ఞప్తి చేశారు.

# నిరక్షరాస్యత తగ్గించడమే అక్షర ఆంధ్ర కార్యక్రమం - కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 25:** నిరక్షరాస్యత తగ్గించి, ప్రతి ఒక్కరికీ విద్య అందించాలనే లక్ష్యంతో అక్షర ఆంధ్ర కార్యక్రమం కొన సాగుతోందనీ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, వయోజన విద్య డైరెక్టర్ రంజిత్ భాషాలు వీడియో కాన్ఫరెన్స్ వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి అక్షరాంధ్ర కార్యక్రమం పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వయోజన విద్య నేర్వడం సామాజిక ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమైన ముందడుగు అన్నారు.అక్షర ఆంధ్ర ప్రభుత్వం చేపట్టిన వయోజన విద్య కార్యక్ర మమని చదువు మానేసిన లేదా చదవడం, రాయడం రాని పెద్దలకు మౌలిక విద్య అందించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు.నిరక్షరాస్యులైన 15 ఏళ్లు పైబడిన వారికి చదవడం, రాయడం, లెక్కలు నేర్పడం వంటి అంశాలతో పాటుగా మహిళలు, గ్రామీణ ప్రజలు, వెనుకబడిన వర్గాలకు విద్యావకాశాలు డిజిటల్ అక్షరాస్యత కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 5340 మంది వాలంటీర్లు 53, 092 వయో జనులకు విద్యాబోధన ఆన్లైన్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక అవగాహన, ఆరోగ్యం, ఆర్థిక సాక్షరత పెంపొందించాలన్నారు.
గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యేక వయోజన విద్యా కేంద్రాలు ఏర్పాటు చేస్తారని సులభమైన పాఠ్యపుస్తకాలు, ప్రాథమిక గణితం, దైనందిన జీవితానికి ఉపయోగపడే విషయాలు బోధిస్తారన్నారు. దీంతో వ్యక్తిగత ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.బ్యాంకింగ్, డిజిటల్ సేవలు వినియోగించుకునే సామర్థ్యం వస్తుందని, ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకునే అవగాహన పెరిగి తద్వారా కుటుంబం , సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. 2029 నాటికి రాష్ట్రాన్ని 100% అక్షరాస్యత రాష్ట్రంగా మార్చ డమే ప్రధాన ధ్యేయంగా బ్యాంకింగ్, వ్యవసాయం, ఆరోగ్యం వంటి జీవన నైపు ణ్యాలు కూడా బోధించడం జరుగుతుందన్నారు. అక్షరతా కార్యక్రమం లో భాగంగా ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ (ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి) ఫ్రీ పరీక్ష లు ఈ నెల 28న నిర్వహి స్తారన్నారు. ఫైనల్ పరీక్షలు మార్చి 15న నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా నైపుణ్యాలను అంచనా వేయ డానికి, ఖీచీూ చదవడం, రాయడం మరియు సంఖ్యా నైపుణ్యాలను అంచనా వేస్తుం దన్నారు.ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యత, రేటు సంఖ్యా శాస్త్రం, క్లిష్టమైన జీవిత నైపుణ్యా లను అందించడం ద్వారా జీవితాంతం నేర్చు కోవడాన్ని పెంపొందిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో నూటికి నూరు శాతం వయో జనులను కవర్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు . ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి జి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ సర్వేను పూర్తి చేయాలి

- జగన్నాథగిరి, గొల్లపాలెం సచివాలయాల సందర్శనలో ఎంపీడీవో రాంబాబు



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 25..** మండలంలో జరుగుతున్న యూనిఫైడ్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాంబాబు సిబ్బందికి ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో రాంబాబు డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణిరావు, సత్యనారాయణమూర్తి జగన్నాథగిరి , గొల్లపాలెం సచివాలయాలను సందర్శించి సర్వే పనుల పురోగతిని సమీక్షించారు.
సచివాలయాల్లో జరుగుతున్న గృహ, కుటుంబ వివరాల సేకరణ, లబ్ధిదారుల సమాచారం నమోదు, ఆధార్ ధృవీకరణ తదితర అంశాలను పరిశీలించిన ఎంపీడీవో, పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. యూనిఫైడ్ సర్వే ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ఖచ్చితమైన డేటా సేకరణ ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.
సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకారం పొందాలని ఆయన కోరారు.
ప్రభుత్వం పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యం ఇస్తోందని, యూనిఫైడ్ సర్వే విజయవంతంగా పూర్తయితే సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థవంతంగా సాగుతుందని ఎంపీడీవో రాంబాబు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారం సమయానికి అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూనిఫైడ్ సర్వేలో కాజులూరు మండలం లో 73% పూర్తయిందని కాకినాడ జిల్లాలో కాజులూరు మండలం రెండో స్థానంలో ఉందని తెలిపారు.
ఈ సందర్శనలో సంబంధిత సచివాలయ కార్యదర్శులు మల్లెల శ్రీనివాస్ ,సూర్య ప్రకాష్ , భాగ్య , సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నా క్యాంటిన్‌లో లోపాలు లేకుండా నిర్వహించాలి...

- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 25..** అన్నా క్యాంటిన్ నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. బుధవారం ఉదయం సర్పవరం జంక్షన్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటిన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటిన్‌లో అల్పాహారం తీసుకుంటున్న ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడారు. క్యాంటిన్ సమయానికి తెరుస్తున్నారా, ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమాధానాలతో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులతో మాట్లాడుతూ క్యాంటిన్ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్రత కనిపించకూడదని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఏఈ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట) ఫిబ్రవరి 25.** నిత్య కళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి కరపత్రాలను బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఏప్రిల్ 20వ తేదీ వైశాఖ శుక్ల చవితి నుండి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా 21వ తేదీ వైశాఖ శుక్ల పంచమి పర్వదినాన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు రోజుల పాటు వివిధ విశేష పూజా కార్యక్రమాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, అర్చకులు, పురోహితులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై నలంద పాఠశాల విద్యార్థులకు అవగాహన ర్యాలీ




**రాజోలు ఫిబ్రవరి 25 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం ములికిపల్లి నలంద పాఠశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. నలంద విద్యాసంస్థల అధినేత బి. రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి రాజోలు ఎస్సై రాజేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి కడలి గ్రామం ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుణ నాథ్, నలంద పాఠశాల సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ తీరుపై వీఆర్వోల నిరసన

- వేధింపులు ఆపాలని డిమాండ్



**ఏలూరుజిల్లా (బుట్టాయి గూడెం), ఫిబ్రవరి 25(మనసులో మాట)..** బుట్టాయిగూడెం మండల తహశీల్దార్ వైఖరిపై స్థానిక వీఆర్వోలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. తహశీల్దార్ తమను విధుల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మానసిక వేధింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. గతంలోనే ఈ వేధింపుల విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వీఆర్వోలు గుర్తుచేశారు. ఆయన ప్రవర్తనలో మార్పు వస్తుందని ఇన్నాళ్లూ ఓపిక పట్టినప్పటికీ, రోజురోజుకూ వేధింపులు మరింత ఎక్కువయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తహశీల్దార్ తీరుపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**- ప్రతిపాడు నియోజకవర్గం సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్**

**రౌతులపూడి, (మనసులో మాట)ఫిబ్రవరి 25 :** గురువారం దేశవ్యాప్తంగా ప్రారంభం అవుతున్న జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రతిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రౌతులపూడిలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్క జనసైనికుడు పాల్గొని ఈ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని సూర్యకిరణ్ పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యమని జన సైనికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ క్రియాశీలక సభ్యత్వం మన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని తద్వారా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగిన తక్షణమే ఆ కుటుంబానికి సహాయం అందుతుందని ఈ కార్యక్రమం మీద ప్రజల్లో అవగాహన తేవాలని ఇది మహోత్తర కార్యక్రమం అని సూర్యకిరణ్ తెలిపారు.

## పాల ముసుగులో ప్రాణాంతక విషం

**అమలాపురం( మనసులోమాట) ఫిబ్రవరి 25:** ఆహారంలో అత్యంత పవిత్రంగా ఆరోగ్యదాయకంగా భావించే 'పాలు' నేడు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఇటీవల రాజమండ్రిలోని లాలాచెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో పాల కల్తీ కారణంగా ఆరుగురు వ్యక్తులు మృతి చెందడం, పదుల సంఖ్యలో ఆసుపత్రి పాలు కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ మరణాలకు ప్రధాన కారణం పాలలో ఇథిలిన్ గ్లైకాల్ అనే ప్రమాదకర రసాయనం కలవడమేనని ప్రాథమిక ఆధారాలు చెబుతున్నాయి.

ఏమిటీ ఇథిలిన్ గ్లైకాల్? పాలలోకి ఎలా వస్తోంది?

సాధారణంగా వాహనాల రేడియేటర్లలో ఇంజిన్ చల్లబరచడానికి వాడే ఈ రసాయనం పాలలోకి చేరడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి:

నిర్వహణ లోపం పాల చిల్లింగ్ సెంటర్లలో పాలను నిల్వ చేసే వ్యవస్థల్లో ఈ రసాయనాన్ని కూలెంట్‌గా వాడుతుంటారు. పైపులు పాతబడటం లేదా లీకేజీలు ఏర్పడటం వల్ల ఇది పాలలో కలిసే అవకాశం ఉంది.

**ఉద్దేశపూర్వక కల్తీ ;**

పాలు పాడవకుండా ఉండటానికి లేదా నాణ్యత పరీక్షల్లో చిక్కగా కనిపించేలా చేయడానికి కొందరు అక్రమార్కులు దీనిని వాడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది రంగు లేకుండా, స్వల్ప తీపి రుచితో ఉండటం వల్ల పాలలో కలిసినా వినియోగదారులు గుర్తించడం కష్టమవుతోంది.

శరీరంలోకి చేరిన ఇథిలిన్ గ్లైకాల్ అత్యంత వేగంగా విషపూరితమైన ఆమ్లాలుగా మారుతుంది. ఇది రక్తంలో కలిసిన తర్వాత జరిగే ప్రక్రియ భయంకరంగా ఉంటుంది. దీని వలన కిడ్నీ ఫెయిల్ అయిన తరువాత శరీరంలో ఇది 'ఆక్సాలిక్ యాసిడ్'గా మారి, కాల్షియంతో కలిసి స్ఫటికాలుగా ఏర్పడుతుంది. ఇవి కిడ్నీ నాళాలను మూసివేసి అనూరియా (¤ూఅబతీఱ్శ) అంటే మూత్రం నిలిచిపోయే స్థితికి దారితీస్తాయని డాక్టర్లు చెబుతున్నారు.

దీంతో బాధితులకు వాంతులు, కడుపునొప్పి, తీవ్రమైన అస్వస్థత కనిపిస్తాయి. రాజమండ్రి ఘటనలో బాధితుల్లో క్రియాటినిన్ స్థాయిలు అసాధారణంగా పెరగడం ఈ విషప్రభావాన్నే సూచిస్తోందని సీనియర్ డాక్టర్లు చెప్పడం గమనార్హం. దీనికి పరిష్కారం పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల ప్రకారం, పాల శీతలీకరణలో ఇథిలిన్ గ్లైకాల్‌కు బదులుగా సురక్షితమైన ప్రొపిలిన్ గ్లైకాల్ వాడటం తప్పనిసరని. ఇది విషరహితం, ఆహార భద్రతా ప్రమాణాలకు లోబడి ఉంటుందన్నారు. అయినప్పటికీ, తక్కువ ఖర్చు కోసం ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డైరీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంకేతికతను సరైన పద్ధతిలో వాడితే అది జీవనాధారం, కానీ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే అది ప్రాణాంతక విషంగా మారుతుంది. పాల పరిశ్రమలో ఫుడ్ గ్రేడ్ కూలెంట్లు వాడటం ఐచ్ఛికం కాదు, అది ప్రాథమిక బాధ్యత."వినియోగదారులు పాలు కొనేముందు వాటి నాణ్యతను, వనరులను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని, కొంచెం తేడా అనిపించినా (ఉదాహరణకు: పాలు చేదుగా ఉండటం) వెంటనే వాడటం ఆపివేయాలని నిపుణులు చెబుతున్నారు.

### విజన్ యాక్షన్ ప్లాన్ కోసం నిర్దేశంచిన కి కే. పి. ఐ

# పి. 4 ప్రక్రియ వేగవంతం చేయండి..

**- అధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పియాష్ కుమార్**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 26..** విజన్ యాక్షన్ ప్లాన్ కోసం నిర్దేశించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపీఐ) వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ పీయూష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలు, దాతలు, ప్రజల భాగస్వామ్యం పీ4, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారాలు, అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. జిల్లా అధికారులు ఇతర సిబ్బంది కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు పీ4 కార్యక్రమంలో 60 శాతం బంగారు కుటుంబాలను వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. పీ4 బంగారు కుటుంబాలకు వెరిఫికేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఈ కార్యక్రమంపై జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో విజన్ యూనిట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను మండలాలు వారిగా నమోదు చేసి వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, తమ శాఖలకు సంబంధించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపీఐ) కింద నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సక్రమంగా వివరాలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో కాకినాడ కమిషనర్ ఎన్. వి. వి. సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పోలవరం పోలీసుస్టేషను పరిశీలించిన ఐ.జి

**అంతర్ రాష్ట్ర సరిహద్దు కావడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు ఐ.జి జివిజి అశోక్ కుమార్**



**ఐ. పోలవరం మండలం, ( మనసులో మాట) ఫిబ్రవరి 25.** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం పోలీస్ స్టేషనులో ఏలూరు రేంజ్ ఐ.జి జివిజి అశోక్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. ఆయనకు పోలీసు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఐ.జి మాట్లాడుతూ. ఇది అంతర్ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న పోలీస్ స్టేషను, మనకు యానాం సరిహద్దులో ఉండటం వల్ల ఈ పోలీస్ స్టేషన్ ఇంపార్టెన్స్ మారింది. ఎందుకంటే స్మగ్లింగ్.. అక్కడ డ్యూటీ తక్కువ ఉండటం వల్ల లిక్కర్ గానీ, పెట్రోల్, డీజిల్ గానీ ఎక్కువ ఇటు పక్కకి స్మగ్లింగ్ అవ్వడం, అలాగే నేరస్థుల కదలికలు కూడా ఉండటం మా దృష్టికి వచ్చింది. వీటిని అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము, చైన్ స్నాచింగ్ గ్యాంగ్స్ కొన్ని యాక్టివ్ ఉన్నాయి. ఆ స్నాచింగ్ గ్యాంగ్స్‌ను కూడా త్వరగా వెరిఫై చేసి వారిని కూడా పట్టుకుంటాము. మరొక ముఖ్య సమస్య ఇక్కడ రోడ్డు యాక్సిడెంట్స్. ఇది ఇంటర్ స్టేట్ చెక్‌పోస్ట్‌కు దగ్గరగా ఉండటం, ట్రాఫిక్ చాలా ఎక్కువ ఉండటం వల్ల రోడ్డు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. దాని మీద కూడా మేము ప్రత్యేక ప్రణాళిక చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాలలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్స్ అన్నీ వెరిఫై చేసి ఇక్కడ బ్లాక్ స్పాట్స్ మేము తయారు చేశాము. అంటే తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు. ఈ ఐ. పోలవరం లిమిట్స్‌లో రెండు బ్లాక్ స్పాట్స్.. ఒకటి పాత ఇంజరం ఎదుర్లంక బ్రిడ్జి దగ్గర ఒకటి, తర్వాత కొమరగిరి. ఈ రెండు స్పాట్స్‌లో మనకు ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

ఈ కొమరగిరి స్పాట్‌లో గత మూడు సంవత్సరాలలో ఎనిమిది మంది చనిపోవడం జరిగింది. తర్వాత ఈ పాత ఇంజరం ఎదుర్లంక బ్రిడ్జి దగ్గర దాదాపు 16 మంది చనిపోయారు గత మూడు సంవత్సరాలలో. సో ఈ విధంగా నెంబర్ ఆఫ్ డెత్స్, నెంబర్ ఆఫ్ యాక్సిడెంట్స్ మీద జిల్లాలో అన్నీ తయారు చేశారు ఎస్పీ తయారుచేసారు. వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఇక్కడ అన్నీ మెజర్స్ తీసుకొని ఈ యాక్సిడెంట్స్ అనేది తగ్గించడానికి ట్రై చేస్తాము. ఇంకొక ప్రాబ్లం ఇక్కడ మిస్సింగ్ కేసులు. గోదావరి నదికి దగ్గరగా ఉండటం వల్ల సూసైడ్‌లు కూడా జరుగుతున్నాయి. ఎక్కడెక్కడి నుండో వచ్చి ఇక్కడ గోదావరిలో దూకడం జరుగుతోంది. దాని మీద కూడా ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసాము. సీసీ కెమెరాస్ చూస్తే దాదాపు 52 వరకు సీసీ కెమెరాస్ పెట్టారు. బ్రిడ్జి మీద కూడా సీసీ కెమెరాస్ ఉన్నాయి. తర్వాత లైటింగ్ కూడా ఇంప్రూవ్ చేశామని చెప్పారు. ఎవరైనా సస్పీషియస్‌గా తిరుగుతున్నా బ్రిడ్జి మీద, ఇటువంటి అటెంప్ట్ చేస్తే పెట్రోలింగ్ టీమ్స్ వెళ్లి వాళ్ళని ఆపి సూసైడ్ చేసుకోకుండా నిరోధించే ప్రయత్నాలు కూడా చేయడం జరుగుతుంది. తర్వాత కొన్ని పోస్టర్స్ సూసైడ్ చేసుకోకూడదని కొన్ని అడ్వైజరీ పోస్టర్స్ కూడా ఈ బ్రిడ్జి మీద కొన్ని చోట్ల డిస్ప్లే చేస్తే బాగుంటుంది అనుకుంటున్నాము. అన్ని విధాలుగా ఇది చాలా ఇంపార్టెంట్ పోలీస్ స్టేషన్. ఇక్కడ అన్ని రకాల చర్యలు తీసుకున్నారు, ఇంకా కూడా ఇంప్రూవ్ చేసి భవిష్యత్తులో ఇక్కడ క్రైమ్ తగ్గేటట్టుగా మేము చర్యలు తీసుకుంటాము. తర్వాత రెండు మూడు పోక్సో కేసులు కూడా ఇక్కడ రిపోర్ట్ అయ్యాయి. చిన్న పిల్లల మీద నేరాలు.. ఒక స్కూల్ టీచర్ ఒకతను, ఇంకొకతను ప్రైవేట్ ఉద్యోగం టీచర్‌గా చేస్తూ విద్యా వాలంటీర్‌గా వచ్చి అతను కూడా ఒక పాప మీద అతను ఈ పోక్సో కేసు ఒకటి చేయడం జరిగింది. అటువంటి కార్యక్రమాలు జరగకుండా అవేర్నెస్ చేస్తున్నాము. ఇటువంటి కేసులలో నిందితులు ఆ పిల్లల యొక్క ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్, అక్కడ తల్లులు వాళ్ళ తండ్రులు ఎవరూ లేకపోవడం, పేదరికాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకొని వాళ్ళు ఇటువంటి పనులు చేశారు. ఇటువంటి వాళ్ళ మీద కేసులు అన్నీ ఇన్వెస్టిగేషన్ చేసి ఛార్జ్ షీట్ కూడా చేయడం జరిగింది. వాళ్ళ మీద సస్పెక్ట్ షీట్స్ కూడా ఓపెన్ చేశాము. ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుంది. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు జరగకుండా ముమ్మరంగా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్, పిల్లలకి సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్స్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.జి వెంట జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె ప్రసాద్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ పుల్లారావు, ముమ్మిడివరం సి.ఐ మోహన్ కుమార్, స్దానిక ఎస్.ఐ రవీంద్ర బాబు, పోలీసు స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళరేవు మండలం పాలేకూరులోని హెచ్.పీ ఎల్పీజీ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



**తాళ్ళరేవు (మనసులో మాట) ఫిబ్రవరి: 25..** తాళ్ళరేవు మండలం పాలేకూరు గ్రామంలోని లక్ష్మి హెచ్.పీ ఎల్పిజీ గోదామును బుధవారం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పౌర సరఫరాల అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి స్టాకు వివరాలు ఆరా తీశారు. అనంతరం పీ. మల్లవరంలోని ఖండవల్లి హయగ్రీవాచార్యులు లబ్ధిదారని ఇంటికి గ్యాస్ డెలివరీ బాయ్‌తో పాటు స్వయంగా వెళ్లి పంపిణీ విధానాన్ని, గ్యాస్ సిలిండర్ల బరువును పరిశీలించారు. సిలిండర్లు పూర్తిగా నిబంధనల ప్రకారమే ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేశారు. అలాగే గ్యాస్ డెలివరీ బాయ్ ప్రవర్తన, లబ్ధిదారులతో ఉన్న తీరును వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు, మోసాలు జరగడానికి వీలు లేదన్నారు. దీపం -2 పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తుందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో సేవలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసులు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సుంకటరేవులోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఆర్ఎస్కె ద్వారా రైతులు అందిస్తున్న సేవలు, ఎరువులు పంపిణీ, ఈకేవైసీ వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసీ.. రైతులతో మాట్లాడి ఆర్ఎస్కె ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో పిల్లంక గ్రామంలోని పుష్కర ఘాట్లను జేసీ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఘాట్లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ ఆదేశించారు. ఈ పర్యటనలో జేసీ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ఎస్ఎస్. సత్యనారాయణ రాజు, తాళ్లరేవు మండలం తహసీల్దార్ ఎం.సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, ఏఎస్వో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి భాషోత్సవాలలో జిల్లా ప్రజా పరిషత్ అనపర్తి విద్యార్థినుల ప్రతిభ

**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి 25:** అనపర్తి మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓల్డ్ టౌన్, అనపర్తి విద్యార్థినులు జిల్లా స్థాయి భాషోత్సవాలలో, ప్రతిభ కనబరచి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన భాషోత్సవాలలో భాగంగా, ఫిబ్రవరి 20న పాఠశాల స్థాయిలో జరిగిన తెలుగు మరియు హిందీ వ్యాసరచన పోటీలలో, అర్హత సాధించిన విద్యార్థినులు ఫిబ్రవరి 23న మండల స్థాయిలోనూ తమ ప్రతిభను నిరూపించుకుని, జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఫిబ్రవరి 24 న జిల్లాస్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. వాసుదేవ రావు చేతుల మీదుగా, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు

జిల్లా స్థాయి పోటీలలో, ఎం. మల్లిక తెలుగు వ్యాసరచనలో 3వ స్థానం, జి. హర్షిణి హిందీ వ్యాసరచనలో 3వ స్థానం, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత విజేతలైనవిద్యార్థినులను అభినందించారు. అలాగే వారిని పోటీలకు సన్నద్ధం చేసిన అధ్యాపక బృందాన్ని, గైడ్ టీచర్ డి. స్రవంతి ని ప్రశంసించారు.

ఉపాధ్యాయ బృందంలోని జి. సత్తిరెడ్డి, జి. పట్టాభి, బి. హరి ప్రసాద్ రావు, బి.వి. పద్మకుమారి, కె. పద్మావతి, ఏ. శ్రీలత, డి. శేషాయమ్మ, కె. సూర్య సతీష్ రాజా, ఎం. సురేష్, ఎం.డి. సఫీర్ అహమద్, వి.వి.సత్యనారాయణమూర్తి

, టి. బంగారు నాయుడు , కాలేషా, కె. శివశంకర్, ఎన్. ప్రశాంతి, కె. విజయ కుమారి, పి. మణికంఠ కుమార్, టి. ఉమ, ఎం. అనిరుధ్, ఎం. మాలత కూడా విద్యార్థినుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న మా పాఠశాల యాజమాన్యం, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలియజేసింది. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు ప్రారంభం

**ఐదు లక్షల ప్రమాద బీమా తో కార్యకర్తల కుటుంబాలకు భరోసా**

**జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్**



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 25:** పోలవరం జిల్లా ఎటపాక మండలం లో నేటి నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అని జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇవ్వటం కోసం ఒక ప్రతిష్టాత్మకంగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వాలు చేయించుకోవాలని ఈ సభ్యత్వం చేయించుకోవడం వలన కార్యకర్త కుటుంబానికి భరోసా ఉంటుందని ఏదైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే ప్రమాద తీవ్రతను బట్టి పదివేల నుంచి యాభై వేల వరకు పార్టీ నుంచి అందించడం జరుగుతుందని ప్రమాదవశాత్తు మరణశీ సంభవిస్తే 5 లక్షల వరకు భీమా అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.

## మెనూ ప్రకారం వసతి గృహంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, స్వంత బిడ్డల్లాగా చూసుకోవాలి

**ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు సూచించారు ...**



**ఏలూరు, ఫిబ్రవరి 25(మనసులో మాట)** రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, బుధవారం శనివారపేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో అందుకున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రతినెల గ్రహాన్ని సందర్శించి గృహంలోని బాలురకు అందిస్తున్న వసతులుపై విచారణ నిర్వహించి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారికి నివేదిక పంపించే కార్యక్రమంలో భాగంగా బుధవారం వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని అన్నారు. అలాగే అబ్జర్వేషన్ లోని బాలురకు న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలుపైన అవగాహన కలిగించడం జరిగిందని తెలియజేశారు. ఈ వసతి గృహంలో కొన్ని రకాలు కూరగాయలను, ఆకుకూరలను పండించి విద్యార్థులకు అందిస్తున్నారని, ఇది సూపరింటెండెంటును మరియు సిబ్బందిని అభినందించటం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రకృతి సేద్యం ద్వారా పండించిన కూరగాయలు పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని సూచించారు.

## ఈసీ ఆదేశాలపై రాజకీయ పార్టీలతో సమీక్ష



**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 25;** రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ ఆదేశాల మేరకు పెద్దాపురం రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటలక్ష్మి వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రతినిధులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ జాబితాల పరిశీలన, మృతుల తొలగింపు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై తాసిల్దార్ వెంకటలక్ష్మి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఆయా పార్టీల ప్రతినిధులు ఈసీ ఆదేశాలకు సహకారం అందించాలని, ప్రణాళిక బద్ధంగా ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధం కావాలని తాసిల్దార్ వెంకటలక్ష్మి ఆదేశించారు. వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ప్రైవేట్ పాఠశాల బస్సులకు సీనియర్ డ్రైవర్లను నియమించాలి

**- డిటిఓ శ్రీనివాసరావు**

**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 25:** ప్రైవేట్ పాఠశాల బస్సులకు అన్ని విధాల అర్హులైన వాహన చొధకులను మాత్రమే నియమిస్తూ పిల్లల భద్రత పట్ల అప్రమత్తతో వ్యవ హరించాలని జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు పాఠశాల యాజమాన్యా లకు పేరెంట్ కమిటీలకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు స్కూలు కాలేజీ యజమా నులు, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు పోలీసు రవాణా విద్యా శాఖల సంయుక్త సమావేశం బడుల భద్రతా అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా డి టి ఓ ప్రసంగిస్తూ పిల్లల భద్రత మొదటి ప్రధాన బాధ్యత తీసుకుంటూ బస్సు భద్రతా నిబంధనలు, పూర్తిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో ఉండాలన్నారు; బ్రేకులు, టైర్లు, లైట్లు అన్నీ సరిగ్గా పనిచేయాలన్నారు. అత్య వసర ద్వారాలు, అగ్నిమా పక పరికరాలు, సహాయక సిబ్బంది (అసిస్టెంట్), ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పని సరిగా ఉండాలన్నారు. డ్రైవర్లు, యాజమాన్యాల బాధ్యతలు పైసమీక్షిస్తూ
విద్యా సంస్థలు అనుభ వజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని అతివేగం, సెల్‌ఫోన్ ఉపయోగం జరిగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓవర్‌లోడింగ్ నిషేధమని రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించితే బస్సులను సీజ్ చేసి, జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల సహకారంపిల్లలు బస్సు ఎక్కి ఇంటికి వచ్చే సమయంలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం 185 జి లోని 32 నిబంధన లను తప్పనిసరిగా అను సరించాలన్నారు. ఒక బస్సులో 40 మంది పిల్లలు ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయన్నారు 2011 మోటార్ వాహనాల చట్టాన్ని తప్పని సరిగా పాటించాలన్నారు. బడి బస్సు పిల్లలను ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి ఇంటికి సురక్షితంగా తీసుకెళ్లే ముఖ్యమైన వాహనం అన్నారు. అందువల్ల బస్సు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించా లన్నారు. బస్సు డ్రైవర్ బాధ్యతలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నా రు.వేగ పరిమితిని మించకూడదన్నారు. పిల్లలు బస్సు ఎక్కి/దిగే సమయంలో పూర్తిగా ఆపి జాగ్రత్తగా చూడాలన్నారు
వాహనం ఫిట్‌నెస్, బ్రేకులు, సిగ్నల్స్ సరిగా ఉన్నాయో చూసుకోవాలన్నారు ప్రతి
బస్సులో సహాయకుడు అటెండర్ ఉండేలా చూడాలన్నారు. కిటికీ బయటకు చేతులు,తల బయట పెట్టకూడదని,
బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే ఎక్కా లి,దిగాలన్నారు.బడి బస్సు భద్రత ఒకరి బాధ్యత కాదని డ్రైవర్, పాఠశాల, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరి కలిసి పిల్లల ప్రాణ భద్రతను చేపట్టాలన్నారు.
భద్రతే ప్రథమ కర్తవ్యమ మని,బడి బస్సు ప్రమా దాల నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు.
రవాణా శాఖ ప్రతి సంవ త్సరం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి బస్సుల ఫిట్ నెస్, అత్యవసర ద్వారా లు, అగ్నిమాపక పరికరా లు తనిఖీలు చేస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటుందన్నారు ఎమర్జెన్సీ ద్వారాలు, బ్యాగ్ స్థానాలు ఏర్పాటు చేయా లి.సీటింగ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కించకూడదన్నారు.. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు రాజేంద్రప్రసాద్ వంశీధర్ పాఠశాల యజమాన్యాలు పోలీస్ రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు లేగ పెయ్య దూడల ప్రదర్శన



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 25..** గురువారం మండల కేంద్రమైన కాజులూరు పశు వైద్యశాల వద్ద లేగ పెయ్య దోడల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కాజులూరు మండల పశు వైద్యాధికారి చెక్కపల్లి శ్రీరామ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కాజులూరు పశు వైద్యశాల వద్ద పశు వైద్యాధికారి చెక్కపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ గురువారం కాజులూరు పశువైద్యశాల వద్ద లేగ పెయ్య దూడల ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనకు కాజులూరు పరిసర ప్రాంత పాడి రైతులు పాల్గొని ప్రదర్శించాలని ఈ దూడల ప్రదర్శనలో ఉత్తమ వెయ్య దూడలకు బహుమతులు అంద చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ పశువైద్యశాల జెడిఎ కొల్లా కృష్ణమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి బి ఆర్ అంబేద్కర్ డి ఎల్ డి ఏ డిప్యూటీ డైరెక్టర్ కాంతారావు తాళ్లరేవు ఏడీఏ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ప్రధానమంత్రి ముఫ్తీ బిజిలీ యోజన పథకం సంబంధిత అధికారులు, బ్యాంకర్స్ సమన్వయంతో పనిచేసి

# ప్రగతిని సాధించాలి

- వివిధ బ్యాంకుల్లో పెండింగులో ఉన్న 600 ఋణ ధరఖాస్తులు రెండురోజుల్లో క్లియర్ చెయ్యాలి.
- పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపథకం క్రింద జిల్లాలో 37 వేల ధరఖాస్తులు రాగా 7,320 రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేశాం.
- పియం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ...



**ఏలూరు, ఫిబ్రవరి 25(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలుపై ప్రగతిని మండలాలు వారీగా సమీక్షించారు. పియం సూర్యఘర్ యోజన పథకం అమలుపై విద్యుత్తు శాఖ అధికారులు, వివిధ బ్యాంకర్ల అధికారులు, వెండర్లు ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం ద్వారా ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడానికి భారీ సబ్సిడీ లభిస్తుందన్నారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్‌ను విక్రయించి ఆదాయం పొందవచ్చునని అన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు వారీగా విస్తృతమైన సూర్య ఘర్ సదస్సులు అన్ని గ్రామాలలో డిపార్ట్‌మెంటల్ సిబ్బంది నిర్వహించి ఇంటింటి అవగాహన ప్రచారాలు కారణంగా 37 వేల ధరఖాస్తులు నమోదు కాగా 23,905 కిలో వాట్స్ సామర్థ్యం గల 7,320 గృహాలకు గ్రూప్ రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశామన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ధరకు సంబంధించి వినియోగ దారులు ఎంప్యానెల్డ్ విక్రేతలతో చర్చలు జరిపి జాప్యం లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా బ్యాంకు రుణాలు వివిధ ఆర్థిక సంస్థలతో వివిధ దశల్లో ప్రాసెసింగ్‌లో ఉన్నవాటికి విధానపరమైన జాప్యాలను తొలగించాలన్నారు. జిల్లాలో చింతలపూడి నియోజక వర్గంలో 5,061, దెందులూరు లో 6,262, ఏలూరులో 8,593, గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమలో 1,391, పోలవరంలో 3,946, ఉంగుటూరులో 6,724, నూజివీడు నియోజకవర్గంలో 1,995, కైకలూరు నియోజక వర్గంలో 2,631 ధరఖాస్తులు రావడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 41,615 వ్యవసాయ సంబంధిత ధరఖాస్తులు రాగా వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మార్చి మాసంలో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను అమర్చటం జరుగుతుందని వెల్లడించారు. పీఎం సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ఫ్రీ పవర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్ పవర్‌కు రూ 30 వేల వరకు సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని, 2 కిలోవాట్ పవర్ కెపాసిటీ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుంటే రూ 60 వేలు, 3 కిలోవాట్ ప్యానళ్లు అయితే రూ 78 వేలు రాయితీ అందిస్తోందని తెలిపారు. 3 కిలోవాట్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే రూ 1.45 లక్షల ఖర్చు అవుతుందని అందులో కేంద్ర ప్రభుత్వం రూ 78 వేలు రాయితీ అందించగా మిగిలిన మొత్తాన్ని బ్యాంకులు నుంచి రుణాలు రూపంలో పొందవచ్చునని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటే, ఇంటింటా సౌర విద్యుత్ తో పాటు, అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను విక్రయించడంతో పాటు లాభాలు ఆర్జించవచ్చునని తెలిపారు. తద్వారా నెలానెలా వచ్చే విద్యుత్ బిల్లులు నుంచి ఉపశమనం పొందవచ్చునని తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 25** స్థానిక తణుకు ఆల్ ఇండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు 10వ తరగతి సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ విధంగా అనేకమైన కార్యక్రమంలో చేయడం జరుగుతుందని విద్యార్థులు బాగా చదివి ఉన్న స్థాయికి ఎదగాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదులో ఉంటున్న మేనల్లుడు పాక ఈతన్ మారంపూడి రాజేష్ మారంపూడి రాకేష్ పుట్టినరోజు సందర్భంగా పరీక్ష సామాగ్రి ఎమ్మార్వో చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తణుకు ఎమ్మార్వో వర్మ జిల్లా జేఏసీ నాయకులు గంజి మధుగా హాస్టల్ వార్డెన్ అరుణ్ చంద్రకళ సారమ్మ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మార్వో వర్మ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సురేష్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు చేయటం చాలా ఆనందదాయకం గతంలో గొడుగులు దుప్పట్లు అనేక రకాలుగా హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఆనందదాయకమని అదే విధంగా సుమారు 20 సంవత్సరాల నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ విధంగా పరీక్ష సామాగ్రి ఇవ్వటం ఆ విధంగా వాళ్లని ఉన్నత చదువులకి ప్రోత్సహించడం చాలా మంచి విషయమని పిల్లలందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సురేష్ మధు అరుణ చంద్రకళ చారమ్మ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నదాతల అభివృద్ధికి మార్కెట్ యార్డ్ లు దోహదం

- మార్చి 8 న చైర్మన్ గా అక్కల రిశ్వంతరాయ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సన్నాహాలు
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి



**కాజులూరు మనసులో మాట ఫిబ్రవరి 25..** అన్నదాతలకు అండగా, వారి అభివృద్ధికి తోడుగా మార్కెట్ యార్డు లు నిలుస్తాయని కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం కాజులూరులో కూటమి పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ద్రాక్షారామం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా అక్కల రిశ్వంతరాయ్ తో పాటు నూతన డైరెక్టర్ల బృందం మార్చి 8 న ఘనంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఈ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వ్యవసాయ శాఖ మంత్రి కే అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ గా అక్కల రిశ్వంతరాయ్ ప్రమాణ స్వీకారానికి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఏఎంసి చైర్మన్ రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తోందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుందని తెలిపారు. మార్కెట్ యార్డ్‌ల ఆధునీకరణ, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, పారదర్శక కొనుగోలు విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తనకు చైర్మన్గా అవకాశం కల్పించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ద్రాక్షారామం మార్కెట్ యార్డ్‌కు నూతన కమిటీ బాధ్యతలు చేపట్టడం ద్వారా రైతులకు మరింత సేవలు అందుబాటులోకి వస్తాయని, ప్రాంతీయ వ్యవసాయ వాణిజ్యానికి కొత్త ఊపిరి పోసే దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కూటమి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండ వెంకన్న, కాజులూరు మండల టిడిపి అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి ( డాక్టర్ బాబు) మండల బిజెపి అధ్యక్షులు శివాజీ, డైరెక్టర్లు వళ్ళు అర్జునరావు,రెడ్డి శేష రావు, కొల్లు వెంకటేశ్వరరావు, గుండారపు శ్రీనివాసరావు, సలాది పుష్పవతి, ఖండవల్లి శ్రీనివాస్, ఓటమి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పవన్ కళ్యాణ్ చొరవ పై ప్రజాసంఘాల హర్షం



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 25:** పిఠాపురం మున్సిపాలిటీలో పారిశు ధ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ అవసరాల దృష్ట్యా అదనంగా 40 మంది పారిశుధ్య కార్మికులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల స్థానిక ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పిఠాపురం విచ్చేసిన మున్సిపల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ ని ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

**పవన్ కళ్యాణ్ కృషితోనే సాధ్యం..**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పట్టణంలో పారిశుధ్య కార్మికుల కొరత వేధిస్తోందని, ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించారని కొనియాడారు. డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవతోనే అతి తక్కువ సమయంలో నియామక ఉత్తర్వులు వెలువడ్డాయని ప్రజా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ గారు చూపిస్తున్న శ్రద్ధకు ఇది నిదర్శనమని వారు అభినందించారు.
మున్సిపల్ డైరెక్టర్ సంపత్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన వారిలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిఎస్ రెడ్డి, శ్రీకాంత్, కోనేటి రాజు, బంగారు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మల్లినకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు (మనసులో మాట) ఫిబ్రవరి 25..** ప్రముఖ పారిశ్రామికవేత్త, గౌతమి సాల్వెంట్స్ అధినేత మల్లిన రామచంద్రరావు భౌతిక కాయాన్ని బుధవారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సందర్శించి నివాళులు అర్పించారు. ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించిన ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. రోటరీ క్లబ్, రామకృష్ణ సేవా సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతోపాటు సీఎస్ఆర్ నిధులతో పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు తన తోడ్పాటు అందించారని గుర్తు చేశారు.రామచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నాణ్యమైన బస్సులు నడపాలి




**నిడదవోలు మనసులో మాట ఫిబ్రవరి 25..** నిడదవోలు బస్ డిపోలో నాణ్యమైన బస్ లు నడపాలని విజయవాడ ఇచ్ఛాపురం వరకు సర్వీసులు నడపాలని విద్యుత్ బస్సుల పేరుతో డిపోల మూసివేతను నిరసిస్తూ నిడదవోలు ఆర్టీసీ డిపోలో పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 11నగరాల్లో 12డిపోల్లో 750ప్రైవేటు విద్యుత్ బస్సులు ప్రవేశపెడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యుత్ బస్సు పథకం అసలు ఉద్దేశ్యం బస్సు రూట్లు. బస్సు డిపోలను విలువైన ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్ర ఉందని విమర్శించారు రెండో విడతగా మరో 1050బస్సులు వస్తాయని దీనితో రాష్ట్రం లో ఆర్టీసీ డిపోలు మూత పడతాయని తక్షణమే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే చర్యలు ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజు అప్పారావు శ్రీను తది తరులు పాల్గొన్నారు.


# డ్రైన్ పూడిక పనిలో ప్రానం కోల్పోయిన కొమ్మారెడ్డి వీరబాబు కుటుంబానికి అండగా నిలిచిన వైయస్ఆర్‌సీపీ శ్రేణులు

- ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ
- నాయకులు, కార్యకర్తలు సమకూర్చిన ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం అందజేత
- బాధిత కుటుంబానికి అండగా నిలబడిన వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**అనపర్తి (మనసులో మాట) ఫిబ్రవరి25:** అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి వీరబాబు, ఇటీవల తొస్సిపూడి గ్రామంలో డ్రైన్ పూడిక పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బాధిత కుటుంబాన్ని సోమవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపం తెలియజేశారు. స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాకూర్చిన ఆర్థిక సహాయాన్ని మరియు 25 కేజీల బియ్యాన్ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ పోతుల దుర్గాప్రసాద్ రెడ్డి (బుజ్జి), పందలపాక గ్రామ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, రంగాపురం సర్పంచ్ గండికోట వీరభద్రరావు, కోమారపు శ్యాంబాబు, సాగి సూర్యనారాయణరాజు, వత్సవాయి రామచంద్రరాజు, నీలపాల కృష్ణ, పొట్టు రాంబాబు, గండికోట గోవిందు, గండికోట పెద్ద సుబ్బారావు, గండికోట చిన్న సుబ్బారావు, నీలపాల సుబ్రహ్మణ్యం, విత్తనాల ఎంకన్న, నక్క వీరస్వామి, గండికోట దానయ్య, గార్లపాటి వెంకట్రావు, గార్లపాటి కృష్ణ, కేత సుబ్రహ్మణ్యం, బర్రెల వెంకన్న, నక్క సాయిబాబు సాగర్, గుర్రాల తిరపయ్య, తుమ్మల దుర్గయ్య తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్-20 పోటీలలో కారుమూరి లేఖా నీహారిక అద్భుత ప్రతిభ



**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 25:** న్యూఢిల్లీలోని కె డి జావేద్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్-20 పోటీలలో రామచంద్రపురానికి చెందిన కారుమూరి లేఖా నీహారిక అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు, ఒక రజత పతకాలను సాధించి కోనసీమ జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించింది. లేఖా నీహారిక లైట్ కాంటాక్ట్ విభాగంలో రెండు బంగారు పతకాలను గెలుచుకోగా, క్రియేటివ్ ఫామ్ వెపన్ విభాగంలో ఒక రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా బెంగళూరులో నిర్వహించనున్న కేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపింది.
ఈ సందర్భంగా లేఖా నీహారిక డా . బి.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్‌ను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లేఖా నీహారిక విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, కోచ్ బికె రత్నం, కోచ్ అంజనీకుమార్‌లను జిల్లా కలెక్టర్ అభినందించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
|---|---|---|---|---|
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

గురువారం 26 ఫిబ్రవరి 2026


# యూట్యూబర్ కోమలి సూసైడ్

## ప్రేమికుడి తిరస్కరణతోనే ఆత్మహత్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** రాయదుర్గం పరిధిలో ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మ హత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో డిగ్రీ చదువుతు.. పార్ట్ టైమ్‌లో యూట్యూబ్ వీడియోలు చేస్తుం ది. అయితే.. కోమలి అఖిల్ రెడ్డి అనే యువకుడిని ప్రేమించింది. పలు కారణాల వల్ల వీరి ద్దరూ విడిపోయారు. ప్రస్తుతం అఖిల్ అండ్ ఫ్యామిలీ పరారీలో ఉంది. కోమలి ఆత్మహత్యకి ఒకరోజు ముందు కోమలి ఫ్లాట్‌కు అఖిల్ వెళ్లి ఆ యువతితో మాట్లాడాడు. తనను ప్రేమిం చి.. మరో అమ్మాయితో ప్రేమలో ఉండటాన్ని కోమలి జీర్ణించుకోలేక పోయింది.. ఇద్దరు అమ్మాయిలతో ప్రేమాయణం నడిపించాడు అఖిల్.. ఆత్మహత్యకి ముందు అఖిల్‌కి కోమలి మెసేజ్ చేసింది. ఈ విషయాన్ని తన అక్కకు చెప్పాడు అఖిల్.. అఖిల్ అక్క కోమలి ఫ్లాట్‌కి వెళ్ళి డోర్ కొట్టింది. ఎంతసేపటికీ తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయింది కానీ.. పోలీసు లకు సమాచారం ఇవ్వలేదు. ఇదిలా ఉండగా.. కోమలికి ఫ్లాట్‌లో సూసైడ్ లెటర్ లభ్యమైం ది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'నేను ముందుకు సాగడానికి భయపడుతున్నాను.. ఎందుకంటే అతను తిరిగి వస్తే? వదిలేయాలి అని నాకు తెలుసు. అతను నా వాడు కాదు అని తెలుసు.. అతను నాతో ఉండడానికి కూడా ప్రయత్నించడం లేదు అని తెలుసు.. కానీ నా లోపల చిన్న భాగం ఇంకా ఎదురు చూస్తోంది.. ఇంకా ఆశిస్తోంది.. ఒక రోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు ఊహిస్తోంది. అందుకే ముందుకు సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది.. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచి వెళ్లిన క్షణంలో.. అతను తిరిగి వచ్చి నన్ను వెతికితే..' అని సూసైడ్ లెటర్‌లో రాసుకొచ్చింది.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

- కడియం, దానంపై తుది విచారణ
- 27,28 తేదీల్లో విచారణకు సిద్ధం



తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు.

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

## విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



# రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

## తొలి దశలో 60 తహసీల్దార్, 5 ఆర్డీవో కార్యాలయాలు

### ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార అండ్‌పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కు వ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాల యంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లే ని భవనాలు వివరాలను సేకరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధతలేకుండా మం డలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెం డు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందిం చిందని విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు. స్టాంప్స్ అండ్‌రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.



# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఇూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## 17 నిముషాలు ఆలస్యం

**రాజన్నసిరిసిల్ల:** ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి-బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.





# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

## బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు

## కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డీజీపీకి బీజేపీ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

# రేవంత్‌తో అడోబ్ సిఇవో భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.





# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## రామావతారంలో హనుమంత వాహన సేవలో నారసింహుడు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 25:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు. రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. దీనికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్తర మాడవీధుల్లో ప్రత్యేకమైన కల్యాణ వేదికను సిద్ధం చేశారు. వీవీఐపీ, వీఐపీ, ఇతర భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించే విధంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కొండపైన పలు ప్రాంతాల్లో ఎల్ ఈ డీ స్క్రీన్లను ఉంచారు. ఈ సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ



- దోషులకు కఠిన శిక్షలు విధించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 25:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా జరిగిన ఘోర ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించిన కేటీఆర్, వారి ఆందోళన శిబిరానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దేవుడి దర్శనం అడిగినందుకు పసిపాప ప్రాణాలు తీసిన ఘటన మానవత్వానికే మచ్చ" అని మండిపడ్డారు. రెండు నెలల పసిగుడ్డును కాలితో తన్నడం వల్లే ప్రాణాలు కోల్పోయిందని పేర్కొంటూ, దీనికి బాధ్యులైన వారిపై వెంటనే హత్యానేరం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. "యూనిఫామ్‌కు విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నాలు చేయకూడదు. కులం, మతం అనే భేదం లేకుండా బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీసం కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించాలి," అని ఆయన కోరారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపవద్దని బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ, అవసరమైతే శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

### జీనుగురాలలో 200 చెట్ల నరికివేతపై ఆగ్రహం

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలో 200 చెట్లు నరికివేత ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులే ఈ దారుణానికి పాల్పడ్డారని ఆరోపించారు. పల్లెల్లో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమని విమర్శించారు. పదేళ్లపాటు అభివృద్ధి చెందిన గ్రామాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. "చెక్‌డ్యామ్‌లను పేల్చివేస్తున్నారు, చెరువులను చెరబెడుతున్నారు, వ్యవసాయాన్ని కుప్పకూలుస్తున్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా నరికేస్తున్నారు," అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "పల్లె కన్నీరు పెడుతుందో అనే పరిస్థితి మళ్లీ రావొద్దు. తెలంగాణ గ్రామాలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉంది," అని ఆయన హెచ్చరించారు.

# జీవో 252 రద్దు చేయాల్సిందే!

- మీడియా అకాడమీ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన
- అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్
- సర్క్యులేషన్‌తో లింకు పెడితే సంక్షేమం దూరం చేసినట్లేనని ఆవేదన



హైదరాబాద్, ఫిబ్రవరి 25: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సవరణ జీవో 252ను తక్షణమే రద్దు చేసి, అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం డెస్క్ జర్నలిస్టుల సంఘం, టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజే (143), ఎలక్ట్రానిక్, ప్రింట్, కేబుల్ నెట్‌వర్క్ సంఘాల ప్రతినిధులు హైదరాబాద్‌లోని గన్ పార్క్ నుంచి తెలంగాణ మీడియా అకాడమీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అకాడమీ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. జర్నలిస్టులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ అకాడమీ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టుల సంఘం ప్రెసిడెంట్ బాదిని ఉపేందర్ మాట్లాడుతూ.. కొత్త జీవోతో డెస్క్ జర్నలిస్టులు తీవ్ర అన్యాయానికి గురవుతారని, అక్రిడేషన్లు తగ్గించడం అంటే సంక్షేమాన్ని దూరం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడిషన్ సెంటర్ల పరిధిలోని అన్ని జిల్లాల డెస్కులకు కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య మాట్లాడుతూ.. పత్రికల సర్క్యులేషన్‌కు అక్రిడేషన్ల సంఖ్యకు ముడిపెట్టడం సరికాదన్నారు. సర్క్యులేషన్ ఎంత ఉన్నా పనిచేసే జర్నలిస్టుల సంఖ్య తగ్గదని, కాబట్టి సర్క్యులేషన్ నిబంధనను ఎత్తేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికల్లో పనిచేస్తున్న అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని టీయూడబ్ల్యూజే (143) ట్రెజరర్ యోగానంద్ ఆరోపించారు. జర్నలిస్టులను అన్ని విషయాల్లోనూ చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. టీజేఎస్ ప్రధాన కార్యదర్శి రాజారాం మాట్లాడుతూ.. జిల్లా అక్రిడేషన్ కమిటీల్లో డెస్క్ జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, కార్టూనిస్టులకు, డిజిటల్ మీడియా డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో డెస్క్ జర్నలిస్టుల సంఘం నేతలు సత్య ప్రసాద్, రమేష్, వెంకటరమణ, ఇతర జర్నలిస్టులు ఎస్. వెంకటేష్, టి. శ్రీనివాస్, రవి, పద్మ, సైదిరెడ్డి, వెంకటేష్, ఆర్. రమేష్, కృష్ణారావు, జనార్ధన్, సదానందం, రాజు, యాదగిరి రెడ్డి, రవీందర్, నరేష్, రాజశేఖర్ గౌడ్, వెంకటేశ్వరరావు, ఉదయ్ కుమార్, విజయ్, కేబుల్, డిజిటల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూరియా కోసం సిపిఎం ధర్నా

**నల్లగొండ, ఫిబ్రవరి 25 :** రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. వానకాలం, యాసంగిలోనూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకొచ్చి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా నల్లగొండలో యూరియా సమస్యలు తీర్చాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పానగల్లు పీఏసీఎస్ గోదాం దగ్గర స్మార్ట్ ఫోన్ పట్టుకుని బుకింగ్ కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఎప్‌సెట్ అభ్యర్థులకు టీ-శాట్ 'స్పెషల్ లైవ్'

**హైదరాబాద్, ఫిబ్రవరి 25:** మే నెలలో జరగనున్న తెలంగాణ ఎప్‌సెట్ (జూరాజజు-2026) పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు టీ-శాట్ నెట్‌వర్క్ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం ఉదయం 11 గంటలకు టీ-శాట్ 'నిపుణ' ఛానల్‌లో ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో ఎప్‌సెట్ కన్వీనర్ కె. విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇస్తూ, మెరుగైన ర్యాంకు సాధనకు సూచనలు చేస్తారు. విద్యార్థులు 040-23556037 లేదా టోల్ ఫ్రీ 1800 425 4038 నంబర్లకు కాల్ చేసి మాట్లాడవచ్చు. ఇదే సమయంలో టీ-శాట్ 'విద్య' ఛానల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'చైల్డ్ సేఫ్టీ'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం కానుంది.

# లిటిల్ బేగంపేటలో 'హైడ్రా' యాక్షన్

- కాలనీ రోడ్డుపై ఆక్రమణల తొలగింపు
- ప్రకాశ్‌నగర్ వాసుల పోరాటం ఫలించింది.. అధికారుల భారీ ఆపరేషన్
- వో ఎంఎస్191 ప్రకారం రంగంలోకి దిగిన కూల్చివేత బృందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** నగరంలోని ప్రకాశ్‌నగర్ పరిధిలో ఉన్న లిటిల్ బేగంపేట కాలనీలో బుధవారం ఉదయం హైడ్రా, జీహెచ్ఎంసీ యంత్రాంగం భారీ కూల్చివేత చేపట్టింది. కాలనీ వాసుల రాకపోకలకు అడ్డుగా ఉన్న అక్రమ కట్టడాలను అధికారులు నేలమట్టం చేశారు. లిటిల్ బేగంపేట కాలనీ ఉత్తర దిశలో ఉన్న రోడ్డును కొందరు వ్యక్తులు ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా రూఫ్ షెడ్‌లను నిర్మించారు. దీనివల్ల కాలనీ వాసులకు వాహనాల రాకపోకలు సాగించడం కష్టతరంగా మారింది. ఈ ఆక్రమణలపై ప్రకాశ్‌నగర్ కమ్యూనిటీ వాసులు ఏమాత్రం వెనకడుగు వేయకుండా నిరంతరం పోరాటం చేశారు. జీహెచ్ఎంసీ మరియు హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తూ, క్షేత్రస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. కాలనీ వాసుల విన్నపాలను పరిశీలించిన జీహెచ్ఎంసీ అధికారులు మొదట అక్రమ కట్టడాలపై 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఆదేశాలు ఇచ్చారు. విచారణ అనంతరం ఇవి అక్రమమని తేలడంతో, 15 రోజుల్లోగా తొలగించాలని డిమాలిషన్ ఆర్డర్ జారీ చేశారు. ముఖ్యంగా, అక్రమ కట్టడాల తొలగింపులో సహాయం కోసం జీవో ఎంఎస్ 191 ప్రకారం హైడ్రా యంత్రాంగానికి లేఖ రాశారు. డిమాలిషన్ ఆర్డర్ గడువు ముగియడంతో, బుధవారం ఉదయం 11:10 గంటలకు హైడ్రా మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది భారీ యంత్రాలతో రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు



బందోబస్తు ఏర్పాటు చేశారు. తమ సుదీర్ఘ పోరాటం ఫలించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు తొలగించిన వెంటనే రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని వారు అధికారులను కోరుతున్నారు.

# ఆటో వాలాలకు హరీష్ అన్న ఆత్మీయ భరోసా!

- బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల బీమా చెక్కుల అందజేత
- సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా సాయం
- పిల్లల చదువుల బాధ్యత తీసుకుంటానని మాజీ మంత్రి హామీ



**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్లుగా ఆటో కార్మికులను అభివర్ణించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ. హరీష్ రావు.. వారి సంక్షేమం కోసం 'సిద్దిపేట ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ'ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవిస్తున్న ఆటో కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో ఈ సొసైటీని స్థాపించారు. ఈ సొసైటీ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఆటో కార్మికుల కుటుంబాలకు నాలుగు లక్షలు, సహజ మరణం సంభవించిన కుటుంబాలకు బీమా సాయం అందే విధంగా చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 18 మంది మృతిచెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున మొత్తం 36 లక్షల చెక్కులను అందజేశారు.

సొంత ఇంటి స్థలాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి మరీ సొసైటీకి ఆర్థిక బలం చేకూర్చడం ద్వారా కార్మికులకు అండగా నిలవడం హరీష్ రావు ప్రత్యేకతగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులతో అప్పులు తెచ్చుకుని తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న ఆటో కార్మికులకు ఈ సొసైటీ ద్వారా రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నారు. ఈ సొసైటీకి గౌరవ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు పాల సాయిరాంను నియమించి, కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సడిమేల రాజు, నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లికి చెందిన గ్యాదపాక రమేష్ కుటుంబాలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఈ రెండు కుటుంబాలకు రెండు లక్షల చొప్పున మొత్తం నాలుగు లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, పిల్లల చదువుల బాధ్యతను తాను చూసుకుంటానని భరోసా ఇచ్చారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయిన వారికి పెద్దన్నలా అండగా నిలుస్తూ ఆర్థిక ప్రయోజనం కల్పిస్తున్న హరీష్ అన్నకు ఆటో కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి!

- వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్సై సౌజన్య
- ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సూచన
- 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకంపై స్పష్టీకరణ




**బెజ్జంకి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బెజ్జంకి ఎస్సై బోయిని సౌజన్య కోరారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు బుధవారం 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా బెజ్జంకి గ్రామంలోని బేగంపేట రోడ్డులో గల బతుకమ్మ తెప్ప వద్ద ఆమె వాహనదారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రమాదాల నియంత్రణ, సురక్షిత ప్రయాణం, ప్రాణాల రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రతి వాహనదారుడు ఓవర్ టేక్ చేసే సమయంలో కుడివైపు నుంచే వెళ్లాలని, రోడ్డుపై ఉన్న వైట్ లైన్ గమనించుకుంటూ ప్రయాణించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవచ్చని స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్టు విధిగా వినియోగించాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ లాంటి ధ్రువపత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి పోలీసు సిబ్బందితో పాటు వాహనదారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన టీజీ ఐఐసీ చైర్మన్, ఎమ్మెల్యే

**సదాశివపేటలో అన్నిశెట్టి సుకుమార్ కుమారుడి వివాహం**

**హాజరైన టీజీ ఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**పాల్గొన్న వీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు, నాయకులు**



**సదాశివపేట, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** సదాశివపేట పట్టణంలో అన్నిశెట్టి సుకుమార్ కుమారుని వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీ ఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల రెడ్డి, స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఒకటైన నూతన దంపతులను వారు ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. దంపతుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వివాహ వేడుకలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పటేల్, మాజీ కౌన్సిలర్ చింతల్ గోపాల్, ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్ పాల్గొన్నారు. వీరితో పాటు వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారులు అన్నిశెట్టి జయప్రకాష్, సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు అడిగే జగదీశ్వర్, కోటా గుండప్ప, శివచంద్ర కుమార్ పాటిల్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్ పాటిల్, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్, నాయికోటి రామప్ప, న్యాయవాది బసవరాజు, చేల్మెడ బసవరాజు, యువజన అధ్యక్షులు మల్లికార్జున్, గందిగా రాజు, సింధూల రవి, సతీష్, రాచప్ప తదితరులు వేడుకలో పాల్గొని దంపతులను దీవించారు.




# మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట బీఎంఎస్ ధర్నా!

- కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏవోకు వినతిపత్రం అందజేత
- అంగన్వాడీ, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- డిమాండ్ చేసిన బీఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

**మంచిర్యాల, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** జాతీయ, రాష్ట్ర భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. బీఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజేశ్వర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర కార్మిక శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కుంటాల శంకర్, కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్ మాట్లాడుతూ.. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అన్ని రంగాల్లోని అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ వసతులు కల్పించాలని కోరారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ కనీస వేతన పరిమితిని పెంచాలని, ఈపీఎస్-95 ప్రకారం ప్రస్తుతం ఉన్న వెయ్యి రూపాయల పెన్షన్‌ను ఏడు వేల ఐదు వందలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంక్ ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని, మిడ్ డే భోజన కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 16, 21 ప్రకారం స్కీమ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎంకేఎస్ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి లగిసెట్టి కమలాకర్, ఉపాధ్యక్షుడు పి. కిషన్ రెడ్డి, ఎస్టీపీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట శ్రీధర్, నాయకులు భూంపల్లి రమేశ్, రాజారామ్ కిరణ్, జెల్ల తిరుపతి, చల్ల ప్రశాంత్, కాంపెల్లి తిరుపతి, చల్లా శ్రీనివాస్, కుమ్మరి చంద్రశేఖర్, కుంట రాజు, మల్లెపల్లి రవీందర్, కలవేన స్వామిరాజు, రత్నాకర్ మహానంద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌లో సంగారెడ్డి విద్యార్థికి కాంస్యం

**సీఎం కప్-2025 పోటీల్లో సత్తా చాటిన ప్రణవ్**

**గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి టోర్నీ**

**అభినందించిన శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్-2025 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన విద్యార్థి ప్రణవ్ కాంస్య పతకం సాధించాడు. పోతిరెడ్డిపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రణవ్.. కఠిన సాధనతో రాష్ట్రస్థాయిలో ఈ ఘనత సాధించడం గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్‌ను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరింత సత్తా చాటి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ శెట్కార్ వర్ధంతి

**సమాధి వద్ద నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు**

**పాల్గొన్న బిచ్కుంద మఠాధిపతి సోమలింగ శివాచార్య మహాస్వామి**

**షాహిల్ శెట్కార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**




**జుక్కల్, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ నూతన చైర్మన్ సీమ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్ శెట్కార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిచ్కుంద మఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామి హాజరై, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన వారికి షాహిల్ శెట్కార్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణవ్యాప్తంగా 108 ఆదిశంకరాచార్యుల విగ్రహాలు!

**వెల్లడించిన బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్**

**తొలి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న మంత్రి దామోదర రాజనరసింహ**

**ఆధ్యాత్మిక విలువలు, అద్వైత సిద్ధాంత ప్రాచుర్యమే లక్ష్యం**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** తెలంగాణవ్యాప్తంగా 108 జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా తొలి విగ్రహాన్ని బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనరసింహ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశానికి అఖండ మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానంద స్వామి కూడా హాజరయ్యారు. ఆధ్యాత్మిక విలువల పెంపు, అద్వైత సిద్ధాంత ప్రాచుర్యం లక్ష్యంగా ఈ విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు అవధూత గిరి మహారాజ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు!

**హెచ్చరించిన వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**అవగాహన ప్రచార రథం ప్రారంభం**

**హన్మకొండ, ఫిబ్రవరి 25:** బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ స్వచ్ఛంద సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాల ఆధ్వర్యంలో రూపొందించిన బాల్యవివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని బుధవారం ఆయన కమిషనరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. బాల్యం అమూల్యమైనదని, చిన్నవయసులో పెళ్లిళ్లతో పిల్లల చదువు, భవిష్యత్తు నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్ఐ సుధాకర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శిరీష, జ్ఞానేశ్వరి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్‌బి పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు**

**సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు కృషి చేస్తానన్న శ్రీనివాస్**



**పెద్దపల్లి (మనసులో మాట):** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించారు. జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు. మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని శ్రీనివాస్‌కు జోజిరెడ్డి సూచించారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వ విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కొలిపాక శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ సంస్థాగత బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించేలా వినూత్న కార్యక్రమాలు చేపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శ్రీనివాస్ నియామకంతో జిల్లాలో పార్టీ మరింత బలపడుతుందని శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# సంక్షేమ పథకాల పేరిట మోసం సిగ్గుచేటు!

**కాంగ్రెస్ ఉచిత హామీలన్నీ నీటిమూటలే: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్**

**రాంపూర్ ఉప సర్పంచ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరు**



**కొల్చారం (మనసులో మాట):** సంక్షేమ పథకాల పేరిట రైతులను, పేద ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం కొల్చారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రాంపూర్ గ్రామ ఉప సర్పంచ్ శ్రీశైలం కుమార్తె వివాహానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు రైతు భరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి వంటి ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్, ఇప్పుడు ప్రజలను దారుణంగా వంచించిందని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాయని, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి అమలు చేసిన ఘనత ఆ ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె గుర్తుచేశారు. ఉచిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచితే కొల్చారం మండల రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందని, తక్షణమే ఎత్తు పెంపు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గౌరీ శంకర్, సంతోష్ రావు, పోచయ్య, ఉప సర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి కూల్ డ్రింక్స్ దుకాణం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే షిండే

**బిచ్కుందలో ఘనంగా ప్రారంభోత్సవం**

**నాణ్యత, విశ్వాసంతో వ్యాపారంలో ఎదగాలని ఆకాంక్ష**

**స్థానిక యువత ఉపాధికి ఇలాంటి వ్యాపారాలు దోహదం**



**బిచ్కుంద (మనసులో మాట):** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ సాయి కూల్ డ్రింక్స్' దుకాణాన్ని జుక్కల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వ్యాపారంలో నాణ్యతతో పాటు వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ ఎదగాలని ఆయన సూచించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే ఇలాంటి వ్యాపారాలు పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నుగ్గిళ్ల మల్లయ్య

- బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం
- వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు పరిష్కరించాలి
- క్షేత్రస్థాయిలో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది
- పాలకవర్గానికి ఎమ్మెల్యే విజయరమణ రావు దిశానిర్దేశం



**పెద్దపల్లి (మనసులో మాట):** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అంతకుముందు కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన పాలక వర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ముప్పై ఆరవ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ నయ్యర్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. కౌన్సిలర్లు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. క్షేత్రస్థాయిలో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుందని, పట్టణ ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కొల్చారంలో ఏర్పాట్ల పరిశీలన**

**సీసీటీవీల పనితీరు, మౌలిక వసతులపై ఆరా**

**పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశం**



**మెదక్ (మనసులో మాట):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తొలి రోజైన బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది నిశితంగా గమనించారు. పరీక్షా హాళ్లలో సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిఘా కొనసాగాలని స్పష్టం చేశారు.

కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్ల వసతులతో పాటు మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉన్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాపీయింగ్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకతతో పరీక్షలు జరగాలన్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను తగిన పోలీసు బందోబస్తు మధ్య సురక్షితంగా తరలించాలని సూచించారు. ఈ తనిఖీలో పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హెల్మెట్.. ప్రాణాలను కాపాడే ఆయుధం!

**వాహనదారులకు అవగాహన కల్పించిన డీసీపీ రామ్ రెడ్డి**

**నిబంధనలు పాటించిన వారికి గులాబీ పూలతో అభినందన**

**సుల్తానాబాద్‌లో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం**

**పెద్దపల్లి (మనసులో మాట):** 'అరైవ్-అలైవ్' రెండో విడత కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వారికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ కలిసి గులాబీ పువ్వులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై తరచుగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్లే అనేక మంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. హెల్మెట్‌ను బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలన్నారు. ఇది పోలీసుల శాసనం కాదని, ప్రజల సంక్షేమం కోసమేనని స్పష్టం చేశారు. "హెల్మెట్ కేవలం ఒక వస్తువు కాదు.. ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం" అని ఆయన అభివర్ణించారు. రోడ్డు చిన్నదైనా, పెద్దదైనా ప్రమాదం ఎప్పుడైనా ముంచుకురావచ్చని, అందుకే ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఈ చంద్ర కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన ఆపరేషన్లు!

- మహిళ కడుపులోంచి 2.5 కిలోల గడ్డ తొలగింపు
- మరొకరికి లాప్రోస్కోపిక్ విధానంలో విజయవంతంగా శస్త్రచికిత్స
- వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



**పెద్దపల్లి (మనసులో మాట):** పెద్దపల్లి ప్రభుత్వ మాతా శిశు కేంద్రం క్లిష్టమైన ఆపరేషన్లకు నిలయంగా మారుతోంది. తాజాగా ఇద్దరు మహిళలకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించారు. పట్టణానికి చెందిన 45 ఏళ్ల మహిళ గర్భసంచిలో పెద్ద గడ్డ ఏర్పడి తీవ్రమైన కడుపు నొప్పి, రక్తస్రావంతో ఆసుపత్రికి వచ్చింది. విధుల్లో ఉన్న డాక్టర్ రవళిక అవసరమైన పరీక్షలు నిర్వహించి రెండు రోజుల క్రితం ఆమెను అడ్మిట్ చేసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం బృందం అత్యంత నైపుణ్యంతో ఆపరేషన్ చేసి ఏకంగా 2.5 కిలోల గడ్డను తొలగించారు.

**పీసీఓడీ సమస్యకు చెక్..**

పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల మహిళ పీసీఓడీ సమస్యతో గర్భం రావడం లేదని ఆసుపత్రిని ఆశ్రయించింది. వైద్యులు లాప్రోస్కోపిక్ పద్ధతిలో పరీక్షించి ట్యూబుల పనితీరును పరిశీలించారు. అనంతరం లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ భవాని బృందం విజయవంతంగా ఓవేరియన్ డ్రిల్లింగ్ శస్త్రచికిత్సను పూర్తి చేశారు. ఈ ఆపరేషన్ వల్ల సదరు మహిళకు ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు మెరుగవుతాయని వైద్యులు తెలిపారు.



**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

ఈ రెండు క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాలను, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి సర్పంచుల సన్మానం

**కొల్చారం (మనసులో మాట):** మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని బుధవారం పలు గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాంపూర్, చిన్నఘనాపూర్, అప్పాజిపల్లి గ్రామాలకు చెందిన సర్పంచులు ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. గత పదేళ్ల కాలంలో గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అనంతరం మదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రులతో మాట్లాడి ఆయా గ్రామాల అభివృద్ధి కోసం తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకట్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, సంగమేశ్వర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సిద్దిపేటలో బీఎంఎస్ భారీ ధర్నా

- ప్రభుత్వాలు కార్మికులను నిర్లక్ష్యం చేశాయన్న జాతీయ అధ్యక్షుడు సుంకరి మల్లేశం
- ఈపీఎఫ్ కనీస పెన్షన్ పెంచాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినదించిన స్కీమ్ వర్కర్లు







**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం జరిగింది. కార్మికుల వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు. ఈపీఎఫ్-95 కనీస పెన్షన్‌ను ప్రస్తుతం ఉన్న వెయ్యి రూపాయల నుంచి ఏడు వేల ఐదు వందలకు పెంచాలని బీఎంఎస్ నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలకు సంబంధించిన జీఓలను వెంటనే అమలు చేయాలని, బీడీ కార్మికుల జీవన భృతి, మరణ భృతి రూపంలో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.

అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు కనీసం ఐదు వందల రూపాయల కూలి ఇవ్వాలని పేర్కొన్నారు. ధర్నాలో పాల్గొన్న ఆశా, అంగన్‌వాడి, మిడ్ డే మీల్స్, సీహెచ్ ఓ, ఫార్మా ల్యాబ్స్ ఉద్యోగులు తమ సమస్యలను వెల్లడించారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సామాజిక భద్రతతో పాటు గ్రాట్యుటీ, పెన్షన్ వంటి ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని బీఎంఎస్ జాతీయ అధ్యక్షులు సుంకరి మల్లేశం విమర్శించారు. రెండు వేల పంతొమ్మిదిలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన చట్టపరమైన మార్పులు తీసుకువచ్చిందని, ఆ చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా నలభై నాలుగు కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు లబ్ధి పొందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిబంధనలు ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చేలా చూస్తున్నారని చెప్పారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కార్మికులకు సామాజిక భద్రత విస్తరించేందుకు కృషి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మిక సంక్షేమం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, నాయకులు ముద్దం రాజిరెడ్డి, ఉమేష్, ఆర్టీసీ నేత కొండల్ రెడ్డి రాజన్న, పయ్యావుల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు!



- కాళ్లకుంట కాలనీలో వివాహితపై అత్యాచారయత్నం దారుణం
- నిందితుడైన అధికార పార్టీ నాయకుడిని కఠినంగా శిక్షించాలి
- విలేకరుల సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి

**మనసులో మాట - సిద్దిపేట**

రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి విమర్శించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాళ్లకుంట కాలనీకి చెందిన వివాహితపై కాంగ్రెస్ నాయకుడు అత్యాచారయత్నానికి పాల్పడటం దారుణమన్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికక్కడ మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆమె మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులమనే అహంకారంతో తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో ఓ మహిళపై దాడి చేసి గాయపరచడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి దుండగుల పట్ల పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రభుత్వాలు మహిళా సాధికారత అంటూ ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా ప్రయోజనం శూన్యంగా మారిందన్నారు. నేరాలకు పాల్పడే వారికి రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా కఠిన శిక్షలు అమలు చేసినప్పుడే ఇలాంటి దారుణాలను అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు. బాధిత మహిళకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉమారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# ధర్మాజీపేటలో 400 ఏళ్ల పురాతన శివాలయ కోనేరు పునరుద్ధరణ

- గ్రామ యువత చొరవతో ప్రక్షాళన
- ముందుకు వచ్చిన వేద సేవా ఫౌండేషన్
- చారిత్రక కట్టడాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- అభినందించిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు





**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని ధర్మాజీపేట గ్రామంలో ఉన్న దాదాపు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శివాలయంలోని కోనేరు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ యువత, వేద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శప్రాయంగా పునఃప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన ఈ ప్రాచీన శివాలయ కోనేరు కాలక్రమేణా మురికి, చెత్తతో నిండిపోయి పరిసరాలు సైతం నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోనేరులోని చెత్తను తొలగించి, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా వేద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారి సందీప్ మాట్లాడుతూ.. చారిత్రక కట్టడాలను, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వేద సేవా ఫౌండేషన్ సభ్యులను గ్రామ పెద్దలు, యువకులు, శివాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. గ్రామ ప్రజలంతా ఏకమై పురాతన కట్టడాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావడం ప్రశంసనీయమని, ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఏడు, ఎనిమిదో వార్డు కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మెరుపుల సాయి కుమార్ గౌడ్, గ్రామ పండితులు విజయ లక్ష్మణ శర్మ, సందుగుల లక్ష్మణాచార్యులు, శివాలయం అధ్యక్షులు కారంపురి రవి, నాగరాజు గౌడ్, లోకాని నర్సింలు, సుతారి కనుకయ్య, గ్రామ యువకులు రామస్వామి, శంకర్, సాయి కృష్ణ, రాజశేఖర్, సాయితేజ, దివిటీ రాజు, సురేష్, నరేష్, భాను, సందేశ్, రవితేజ, బాబు, రవి, బొల్లి సాయి, విజయ్, అరవింద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2 నుంచి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**వెల్లడించిన ఎంపీడీఓ కడవెరుగు ప్రవీణ్**

**రెండో విడతలో మిగిలిన వారికి తర్ఫీదు**

**హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులదే**




**బెజ్జంకి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** బెజ్జంకి మండలంలో ఇటీవల జరిగిన సాధారణ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు మార్చి 2 నుంచి 7వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కడవెరుగు ప్రవీణ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ తరగతులు కొనసాగుతాయని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 210 మంది వార్డు సభ్యులు ఉండగా, ఇప్పటికే తొలి విడతలో 105 మందికి శిక్షణ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

తొలి విడతలో బెజ్జంకి, బేగంపేట, గూడెం, బెజ్జంకి ఎక్స్ రోడ్, దాచారం, గుగ్గిళ్ళ, గాగిల్లాపూర్, దేవక్కపల్లి, చిలాపూర్, చిలాపూర్ పల్లి, గుండారం గ్రామ పంచాయతీల నుంచి ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ అందించినట్లు ఎంపీడీఓ వివరించారు. ఇప్పుడు రెండో విడతగా మిగిలిన వారికి ఈ శిక్షణ ఇవ్వనున్నారు. ఆయా గ్రామాల నుంచి ఎన్నికైన వార్డు సభ్యులంతా తప్పనిసరిగా ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత**

**ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా**



**మనసులో మాట - సిద్దిపేట**

గజ్వేల్ నియోజకవర్గంలోని రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన దండు మల్లయ్య అత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగళవారం మంతూర్ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వారి ఆవేదనను పంచుకున్నారు. అనంతరం తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసి, ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద స్థానికుల డిమాండ్**

**నిత్యం రోడ్డు దాటుతున్న 824 మంది విద్యార్థులు**

**ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (మనసులో మాట):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు బుధవారం డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం 824 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో విద్యార్థులు నిత్యం రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాహనాలు అతి వేగంగా వెళ్తుండటం వల్ల విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



తెలుగుదేశం పార్టీ భవిష్యత్తునేత పట్టాభిషేకం కోసం పార్టీలో విస్తృత స్థాయి చర్చ జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. 2027లో లోకేష్ కు పట్టాభిషేకం చేయాలన్న లక్ష్యంలో పార్టీ నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 45 ఏళ్ళ సుధీర్ఘ ప్రస్థానం, లక్షలాది మంది కార్యకర్తలు, వేలాది మంది నేతలు, మేధావులను కలిగి ఉన్న అతి పెద్దపార్టీకీ నాయకత్వం చేయాలంటే అంకిత భావం, సమర్ధత, దూర దృష్టి, భవిష్య దర్శనం, వ్యూహాత్మక చతురత ఉండాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పాలనలో పార్టీ నిర్వహణలో అన్నీ తానై వ్యవహరించాల్సి ఉంటుంది. ఇవన్నీ చంద్రబాబులో కనిపిస్తాయి.1995లో తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. అక్కడి నుండి చంద్రబాబు రాజకీయ ప్రస్థానం ఏ విధంగా సాగిందో సీనియర్ నేతలకు, ప్రజలందరికీ తెలిసిందే. అనేక అంశాలలో తనకు వ్యతిరేకత వ్యక్తమవుతోన్న తరుణంలో సైతం తనకు అనుకూలంగా మార్చుకునే వ్యూహాత్మక చతురత కలిగిన నేత. ఇదిలావుండగా చంద్రబాబు రాజకీయ శైలి ఇప్పటి వరకు ఏ నేతలో కానరాదు.

అమరావతి, మనసులో మాట
(పొలిటికల్ బ్యూరో)
బలుగూరి నరసింహారావు



## చంద్రబాబులో అంకితభావం, సమర్ధత, దూరదృష్టి మెండు

వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రత్యర్ధులకు
**చుక్కలు చూపెట్టే నేత**

ఏ పరిస్థితులనైనా తనకు అనుకూలంగా మార్చుకునే దిట్ట

రాజకీయ వ్యూహాత్మకతో సరైన నిర్ణయాలు తీసుకోవడం
**ఆయన సొంతం**

లోకేష్ పట్టాభిషేకానికి ముందు పార్టీ సీనియర్లలో చర్చోపచర్చలు

# పెద 'బాబు' రాజకీయశైలి చినబాబులో ఉందా..!?

## పార్టీ వర్కింగ్ అధ్యక్షులుగా లోకేష్‌ను నియమించే అవకాశం !

- అడ్డంకులు లేకుండా ఎమ్మెల్యేలు, వారి కుటుంబాలతో వశీకరణం
- ఇప్పటికే పార్టీలో 90 శాతం అన్నీ తానై వ్యవహరిస్తోన్న వైనం

### వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న మంత్రి లోకేష్

- లోకేష్, చంద్రబాబు వ్యవహారశైలిని నిశితంగా గమనిస్తోన్న సీనియర్లు
- లోకేష్ నాయకత్వ సమర్ధతపై యువతలో పెరుగుతున్న నమ్మకం

### లోకేష్‌లో రాజకీయంలో లోపాలేమిటీ ?

అధికారం వచ్చిన తరువాత లోకేష్ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నా ఆయనలో సైతం అనేక లోపాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చంద్రబాబులోని రాజకీయ నైజంకు లోకేష్‌లోని రాజకీయానికి అనేక వ్యత్యాసాలు కనిపిస్తున్నాన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చంద్రబాబు తరువాత గద్దెనెక్కే విధంగా పావులు కదుపుతోన్న లోకేష్ ఇటు ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తన సమర్ధతపై నమ్మకం కలగాలి. తాను ఏమి చేయాలను కుంటున్నాడో స్పష్టంగా చెప్పాలి. తాను గద్దె నెక్కితే ప్రజలకు ఒనకూరే ప్రయోజనం ఏమిటన్నది ఇంత వరకు చెప్పలేదు. ముఖ్యంగా చంద్రబాబు రాజకీయశైలి, లోకేష్ వ్యవహారశైలి పరికిస్తే అనేక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు ను పరికిస్తే ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన సమయంలో డబ్బు గురించి ఆలోచించరన్న భావన వ్యక్తమవులోంది. అభివృద్ధి మంత్రంగా పనిచేసుకుంటూ పోయేవారని పార్టీ సీనియర్ నేతలెవరికైనా అవగతమే. అయితే ఇప్పటి రాజకీయంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దానికనుగుణంగా లోకేష్ వ్యవహరిస్తున్నారు. ఏగ్రసివ్ రాజకీయాలు లోకేష్ చేస్తున్నారన్న భావన వ్యక్తమవుతోంది. కాంట్రాక్టర్లకే ఎక్కువగా ప్రాధాన్యత కనిపిస్తోంది. అదే విధంగా లోకేష్‌ను కలవాలనుకున్న నేతలు ఎవరికైనా ముందుగా ఆయన వ్యక్తిగత కార్యదర్శుల అనుమతి కావాల్సి వస్తుంది .అప్పుడే ఆయనను కలిసే అవకాశం ఉంది. ఇవన్నీ లోకేష్ సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో వస్తున్న మైనస్‌ను సరిదిద్దుకోవాలన్న భావనతో ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో విందు దౌత్యం ఏర్పాటు చేసుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు.



### టిడిపి భవిష్య నేత లోకేష్ !

2029 ఎన్నికల నాటికి చంద్రబాబు వయస్సు సుమారు 80 సంవత్సరాలు . ఆ తరుణంలో పార్టీకీ అంత చతురత, అంకితభావం, వ్యూహాత్మకంగా అడుగులు వేయటం, భవిష్యత్తు పరిణామాలను ముందుగానే తెలుసుకుని తన వైపుకు తిప్పుకోగల చతురత, కలిగిన నాయకుడు పార్టీకీ అవసరం. కాగా, సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన తెలుగుదేశం పార్టీకి భవిష్య నేతగా ముఖ్యమంత్రి తనయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌కు పట్టం కట్టాలని కొందరు సీనియర్ నేతలతో పాటుగా పార్టీ కేడర్ కూడా బలంగా కోరుకుంటుంది. లోకేష్ కూడా అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారని ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలను బట్టి అర్ధమవుతుంది. 2027 లో లోకేష్‌కు పట్టాభిషేకం చేయాలని భావిస్తున్న నేపథ్యంలో పార్టీలో ఈనేక చర్చలు జరుగుతున్నాయి. 2019 నుంచి 2024 వరకు వైసిపి అధికారం లోన్న నేపథ్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పార్టీ భావిస్తోంది. వారందరిని ఆదుకోవాలన్న భావన పార్టీ లోని ప్రతి ఒక్కరిలో ఉంది. వీరందరికి నేనున్నా నన్న భరోసా లోకేష్ ఇవ్వడంతో పార్టీ కేడర్ ఆయనే భవిష్యత్తు నేతగా భావిస్తున్నారు.

### యువగళంతో పరిణితి చెందిన లోకేష్

పార్టీ అధికారంలోకి రావడానికి లోకేష్ తన వంతు ప్రయత్నాలు చేశారు. ఎక్కడ టిడిపి నేతలు ,కార్యకర్తలపై దాడులు చేశారో అక్కడకు వెళ్ళి వారికి భరోసా ఇచ్చేవారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పడంలో తోపాటుగా. వారిలో ఉన్న నైరాశ్యాన్ని పోగొట్టి యాక్టివ్ చేయడానికి యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేశారు. ఎక్కడ సదస్సులు సమావేశాలు ఏర్పాటు చేసినా పార్టీ కేడర్ లో ఉత్తేజాన్ని నింపారు. మనల్ని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తు పెట్టుకుంటున్నానని దానికోసం 'రెడ్ బుక్'ను రెడీ చేశానని చెప్పుకొచ్చారు. దానికి అనుగుణంగా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నాడు. అయితే పాద యాత్ర చేస్తున్న సమయంలో ఆయన గమనించిన అనేక కుటుంబాల పరిస్థితులు, పలు అంశాలపై అవగాహన చేసుకున్నట్లు తెలుస్తోంది. అందుకేనేమో రాష్ట్రంలో ఎక్కడ ఏ సమస్య ఎదురైనా తన కార్యాలయం ద్వారా, ఎక్స్ వేదికగా తెలుసుకుంటున్నారు. ఆయా ప్రాంతాలలో ఉన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. అదే విధంగా పార్టీ కి చెందిన కార్యకర్తల విషయంలో తక్షణమే స్పందిస్తున్న తీరు వారిలో భరోసాను నింపుతుంది.

### ఎమ్మెల్యేల వద్ద వశీకరణ మంత్రం ఫలిస్తుందా..?

2027లో పట్టాభిషేకం కోసం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న లోకేష్ ముందుగా ఎమ్మెల్యేలు, వారి కుటంబ సభ్యులతో విందులను ఏర్పాటు చేసుకుని వారితో ఆప్యాయంగా.. ఎంతో సంతోషంగా గడుపుతున్నారు. రోజుకు రెండు పార్ల మెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను, వార కుటుంబ సభ్యులను పిలిచి విందు చేసి వారితో మమైకం అవుతున్నారు. అయితే ఇక్కడ సైతం కొంత లోటు కనిపిస్తుందని చెప్పడానికి అవకాశముంది. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులను పిలిచినప్పుడు ఆయన తల్లి భువనేశ్వరి,ఆయన సతీమణి బ్రాహ్మణి ఉంటే బాగుండేదన్న భావన వ్యక్తమవుతోంది. ఇంటికి వచ్చిన మహిళా అతిధికి ఇంట్లోని మహిళలు బొట్టుపెట్టి చీరలు, లేదా జాకెట్లు ఇవ్వడం ఆనవాయితి. మగవాళ్ళు చీరలు అందించడం వస్త్రదానం చేసినట్లేనని భావిస్తున్నారు. భువనేశ్వరీ, బ్రాహ్మణి కూడా కార్యక్రమంలో ఉండి అన్నీ తామై వ్యవహరిస్తే కార్యక్రమానికి నిండుతనం ఉండేదన్న భావన వ్యక్తమవుతోంది



### యువతను, ప్రజలను ఆకర్షించేలా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను ఆకర్షించే పని ఏమైనా ఉందా..?అన్న కోణంలో సైతం చర్చ జరుగతోంది. విద్యాశాఖా మంత్రిగా అనేక నిర్ణయాలు తీసుకున్న లోకేష్ అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ వేశారు. నిరుద్యోగులకు ఆసరాగా నిలిచారు. విద్యా వ్యవస్థలో నాటుకు పోయిన పోకడను ప్రక్షాళన చేశారు. ఐటి శాఖా మంత్రిగా అనేక కంపెనీలు వచ్చే విధంగా కృషి చేశారు. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా భావించే అన్నీ పనులను చక్కదిద్దారు. తండ్రి చంద్రబాబు దావోస్ లాంటి సమావేశాలకు వెళ్ళితే తనతో పాటు లోకేష్‌ను తీసుకువెళ్ళేవారు. పార్టీ సమావేశాలలో కూడా లోకేష్ ను ఎక్స్ పోజ్ చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఆంధ్రలో బడా కంపెనీలు నెలకొల్పేందుకు లోకేష్ అనేక విధాలుగా కృషి చేవారని చంద్రబాబు చెప్పుకొచ్చేవారు.



# న్యూజిలాండ్ సూపర్ విక్టరీ

## శ్రీలంక ఔట్

**కొలంబో:** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో సూపర్-8 పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. కొలంబో వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో శ్రీలంకను 61 పరుగుల తేడాతో ఓడించింది న్యూజిలాండ్ జట్టు... ఈ విజయంతో న్యూజిలాండ్ సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, శ్రీలంక టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. టాస్ గెలిచిన శ్రీలంక ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేసింది. ఆరంభంలో ఫిన్ అలెన్ త్వరగా ఔటైనా, టిమ్ సీఫెర్ట్ (34) కొంత స్థిరత్వం ఇచ్చాడు. గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర కీలక భాగస్వామ్యంతో స్కోరును ముందుకు నడిపించారు. మధ్య ఓవర్లలో వికెట్లు పడినా, చివర్లో మిచెల్ సాంట్నర్, కోల్ మెక్‌కాంచీ వేగంగా పరుగులు జోడించి జట్టును పోటీదక్షమైన స్కోరుకు చేర్చారు.

### శ్రీలంక బ్యాటింగ్ వైఫల్యం

ఇక, 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. తొలి బంతికే పాతుమ్ నిస్సాంక ఔటవడంతో ఒత్తిడి పెరిగింది. వరుసగా వికెట్లు కోల్పోయిన లంక జట్టు కోలుకోలేకపోయింది. కమిందు మెండిస్ (31) మాత్రమే కొంత ప్రతిఘటన చూపించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో రచిన్ రవీంద్ర అద్భుత ప్రదర్శనతో నాలుగు వికెట్లు తీసి మ్యాచ్‌ను తమవైపు తిప్పాడు. మాట్ హెన్రీ రెండు వికెట్లు పడగొట్టగా, సాంట్నర్, ఫిలిప్స్ తలా ఒక వికెట్ సాధించారు. శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లకు 107 పరుగులకే పరిమితమైంది.

### పాయింట్ల పట్టికలో పరిస్థితి

గ్రూప్-2లో ఇంగ్లాండ్ ఇప్పటికే రెండు విజయాలతో సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. న్యూజిలాండ్ ఈ విజయంతో రెండో స్థానంలో నిలిచి ఆశలను నిలబెట్టుకుంది. ఇక శ్రీలంకకు పాయింట్లు లేకపోవడంతో టోర్నమెంట్ నుంచి అధికారికంగా బయటపడింది. మరోవైపు పాకిస్తాన్‌కు ఇంకా అవకాశాలు ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్‌ల ఫలితాలపై వారి భవితవ్యము ఆధారపడి ఉంది. న్యూజిలాండ్ తన తదుపరి మ్యాచ్‌లో గెలిస్తే నేరుగా సెమీస్ చేరే అవకాశాలు బలపడతాయి. మొత్తంగా చూస్తే, కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్ టోర్నమెంట్ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. న్యూజిలాండ్ అద్భుత ప్రదర్శనతో సూపర్ విక్టరీ సాధించగా, శ్రీలంక సెమీఫైనల్ రేస్ నుంచి నిష్క్రమించడం అభిమానులకు నిరాశ కలిగించింది.






# ఐసీసీ ఈవెంట్ సాంగ్

**అభిమానులకు ప్రత్యేక ట్రీట్ అందించనున్న అనిరుధ్ లైవ్ పెర్ఫార్మెన్స్!**

**చెన్నై:** క్రికెట్, సంగీతం కలిసే అరుదైన వేడుకకు చెన్నై సిద్ధమవుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు అనిరుధ్ రవిచందర్ ఐసీసీ అధికారిక ఈవెంట్ సాంగ్ "ఫీల్‌ది థ్రిల్"ను ఫిబ్రవరి 26న చెన్నైలోని ప్రసిద్ధ ఎంఏ చిదంబరం స్టేడియం (చెపాక్)లో లైవ్‌గా ప్రదర్శించనున్నారు. ఇండియా ఉ జింబాబ్వే మ్యాచ్‌కు ముందు ఈ ప్రత్యేక సంగీత కార్యక్రమం జరగనుంది. ఈ టీ20 టోర్నమెంట్ ప్రారంభమైనప్పటి నుంచి అభిమానుల్లో ఉత్సాహం కొనసాగుతుండగా.. అనిరుధ్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఈ మ్యాచ్‌కు మరింత ప్రత్యేకతను తీసుకురానుంది. తన ఎనర్జిటిక్ మ్యూజిక్, స్టేజ్ ప్రెజెన్స్‌తో ప్రసిద్ధి చెందిన అనిరుధ్ ఈ అధికారిక గీతాన్ని స్వయంగా కంపోజ్ చేసి పాడారు. దీంతో ఈ సాంగ్ ఐసీసీ ఈవెంట్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "ఫీల్‌ది థ్రిల్" పాట టీ20 క్రికెట్ ను ప్రతిబింబించేలా రూపొందించబడింది. దేశభక్తి, క్రికెట్‌పై అభిమానుల అభిమానం, ఆటలోని భావోద్వేగాలను ఈ పాట ప్రతిబింబిస్తుంది. ఈ పాట ఐసీసీ చేపట్టిన పెద్ద ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించబడింది. ఈ క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశ్యం దేశాల మధ్య పోటీ ఉన్నప్పటికీ, క్రికెట్ ప్రపంచాన్ని ఒకటిగా కలుపుతుందనే సందేశాన్ని ఇవ్వడం. అభిమానులు కేవలం మ్యాచ్‌ను చూడటం మాత్రమే కాదు, ప్రతి క్షణాన్ని అనుభవిస్తారని ఈ పాట తెలియజేస్తుంది. ఈ సాంగ్ గురించి అనిరుధ్ మాట్లాడుతూ.. క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా ఒకే భావోద్వేగాన్ని కలిగిస్తుందని అన్నారు. "ప్రతి చీర్, ప్రతి నిశ్శబ్దం, ప్రతి హార్ట్ బీట్ క్రికెట్ సమయంలో ఒకే రీతిలో కలుస్తాయి" అని అన్నారు. ఈ ఐసీసీ అధికారిక పాటతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

# రన్ రేట్ లైట్!

## టీమిండియా సెమీస్‌కు చేరే ఒకే ఒక మార్గం



**ఢిల్లీ: ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026లో వరుస విజయాలతో దూసుకుపోతున్న టీమిండియాకు సౌతాఫ్రికా షాక్ ఇచ్చింది.. దీంతో, లెక్కలు మారిపోయాయి.. వరల్డ్‌కప్‌లో టీమ్ ఇండియా ప్రయాణం ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితమైన దశకు చేరుకుంది. సూపర్-8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం భారత సెమీస్ అవకాశాలను క్లిష్టతరం చేసింది. ప్రస్తుతం భారత్ నెట్ రన్ రేట్ -3.00 కంటే తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.**

### వెస్టిండీస్ దెబ్బ.. రన్ రేట్ కష్టాలు!

ఒకవైపు భారత్ భారీ ఓటమితో కుదేలైతే, మరోవైపు వెస్టిండీస్ జట్టు జింబాబ్వేపై 107 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసి తన రన్ రేట్‌ను +5.00 దాటించింది. దీనివల్ల రన్ రేట్ పరంగా వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలను భారత్ అధిగమించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.

### భారత్ ముందున్న ఏకైక మార్గం (1):

నెట్ రన్ రేట్ గందరగోళం లేకుండా భారత్ సెమీస్‌కు వెళ్లాలంటే ఇలా జరగాలి..

- భారత్ తన తదుపరి రెండు మ్యాచ్‌ల్లో (జింబాబ్వే మరియు వెస్టిండీస్) తప్పనిసరిగా భారీ తేడాతో గెలవాలి.. అదే సమయంలో, దక్షిణాఫ్రికా జట్టు వెస్టిండీస్‌ను ఓడించాలి.
- ఒకవేళ దక్షిణాఫ్రికా తన మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిస్తే అది 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటుంది. అప్పుడు భారత్ తన రెండు మ్యాచ్‌లు గెలిచి 4 పాయింట్లతో రెండో స్థానంలో సెమీస్‌కు చేరుకుంటుంది.

### మరో క్లిష్టమైన మార్గం (2)

ఒకవేళ వెస్టిండీస్ జట్టు దక్షిణాఫ్రికాను ఓడించినట్లయితే.. జింబాబ్వే జట్టు దక్షిణాఫ్రికాను ఓడించాలని మనం కోరుకోవాలి. అప్పుడు దక్షిణాఫ్రికా 2 పాయింట్లతో ఆగిపోతుంది. భారత్ తన రెండు మ్యాచ్‌లు గెలిస్తే 4 పాయింట్లతో వెస్టిండీస్‌తో కలిసి సెమీస్‌కు వెళ్తుంది.


### నేడే నిర్ణయాత్మక మ్యాచ్..

గురువారం జరగబోయే మ్యాచ్‌లు సెమీఫైనల్ రేసును ఖరారు చేయనున్నాయి. దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మ్యాచ్ ఫలితం మొదట వస్తుంది. ఆ తర్వాతే భారత్ వర్సెస్‌జింబాబ్వే మ్యాచ్ జరుగుతుంది. అంటే భారత్ మైదానంలోకి దిగే సమయానికి తాము సెమీస్ రేసులో ఉండాలంటే ఎంత తేడాతో గెలవాలి.. లేదా ఏ సమీకరణం పని చేస్తుందనే దానిపై పూర్తి స్పష్టత వస్తుంది. మొత్తంగా ప్రస్తుతానికి రన్ రేట్ గురించి ఆలోచించడం కంటే, జింబాబ్వే మరియు వెస్టిండీస్‌లపై భారీ విజయాలు నమోదు చేయడమే టీమ్ ఇండియా ముందున్న ఏకైక లక్ష్యం.

# షోయబ్ మాలిక్ నాలుగో పెళ్లి?

**ఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆయన నాలుగో పెళ్లికి సిద్ధమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వైరల్ పోస్టులు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా పాకిస్థాన్ నటి లైబ ఖాన్ తో వివాహం చేసుకోబోతున్నారనే వార్త తెగ వైరల్ గా మారింది. దీంతో అభిమానుల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్, ఫ్యాన్ పేజీలు షోయబ్ మాలిక్ త్వరలో లైబా ఖాన్‌ను పెళ్లి చేసుకోబోతున్నారంటూ పోస్టులు షేర్ చేశాయి. గతంలో ఇద్దరి పేర్లు గాసిప్‌ల్లో వినిపించిన నేపథ్యంలో ఎలాంటి అధికారిక ధృవీకరణ లేకుండానే ఈ వార్త పెళ్లి రూమర్లుగా మారింది. అయితే వైరల్ అయిన ఈ వార్త పూర్తిగా అసత్యమని తేలింది. షోయబ్ మాలిక్ మరో పెళ్లికి సిద్ధమవుతున్నారనే విషయానికి ఎలాంటి అధికారిక ప్రకటన, విశ్వసనీయ సమాచారం లేదా ఆధారాలు లేవు. ఇది కేవలం సోషల్ మీడియాలో వ్యాపించిన నిర్ధారణలేని గాసిప్ మాత్రమే. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే.. లైబా ఖాన్ ఇప్పటికే 2026 జనవరిలో మదీనాలో వ్యాపారవేత్త జవాద్‌ను వివాహం చేసుకున్నారు. ఆమె తన పెళ్లి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో షోయబ్ మాలిక్‌తో ఆమె వివాహం జరుగుతుందన్న వార్త పూర్తిగా అబద్ధం. ప్రస్తుతం షోయబ్ మాలిక్ పాకిస్థాన్ నటి సనా జావేద్ తో వివాహ బంధంలో ఉన్నారు. 2024 ప్రారంభంలో వీరు పెళ్లి చేసుకున్నారు. ఇటీవలే తమ వివాహ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకున్నారు.





# రింకు సింగ్ ఈజ్ బ్యాక్!



**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ 2026లో సూపర్-8 దశలో ఉన్న టీమ్ ఇండియాకు భారీ ఊరట లభించింది. వ్యక్తిగత కారణాలతో స్వల్ప విరామం తీసుకున్న స్టార్ ఫినిషర్ రింకూ సింగ్ తిరిగి జట్టుతో చేరనున్నారు. గురువారం (ఫిబ్రవరి 26) జింబాబ్వేతో జరగనున్న కీలక పోరుకు ముందు అతను జట్టులోకి రావడం భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపింది. అయితే, రింకూ సింగ్ తండ్రి ఖంచంద్ సింగ్ తీవ్ర అనారోగ్యం పాలవ్వడంతో, కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా రింకూ.. మంగళవారం జట్టును వీడి ఇంటికి వెళ్లారు. దీనితో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో అతను ఆడటంపై సందిగ్ధత నెలకొంది. అయితే, తాజా సమాచారం ప్రకారం అతని తండ్రి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉండటంతో, రింకూ తిరిగి జాతీయ విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాడు. భారత బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రింకూ సింగ్ తిరిగి జట్టులో చేరడాన్ని ధృవీకరించారు. "రింకూ సింగ్ బుధవారం (ఫిబ్రవరి 25) సాయంత్రం కల్లా తిరిగి జట్టులో చేరుతాడు. అతని తండ్రి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. ఇది పూర్తిగా వ్యక్తిగత విషయం. అతను తిరిగి రావడంతో జట్టులో తుది ఎంపికకు మరిన్ని అవకాశాలు మెరుగుపడతాయి," అని కోటక్ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచకప్‌లో రింకూ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో అతను కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన గత మ్యాచ్‌లో డకౌట్ అయినప్పటికీ, డెత్ ఓవర్లలో అతని హిట్టింగ్ సామర్థ్యంపై యాజమాన్యం పూర్తి నమ్మకంతో ఉంది. ఈ టోర్నీలో ఖూూా: 6 పరుగులు, నమీబియా: 1 పరుగు, పాకిస్తాన్: 11 పరుగులు, నెదర్లాండ్స్: 6 పరుగులు చేసిన రింకూ సింగ్.. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు..

### జింబాబ్వేపై తిరుగులేని రికార్డు


గతంలో జింబాబ్వేపై రింకూ సింగ్ ఆడిన రికార్డులు అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా హరారే వేదికగా జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన 48 నాటౌట్ ఇన్నింగ్స్ జట్టును ఆదుకుంది. రేపటి మ్యాచ్ చెన్నైలోని చేపాక్ స్టేడియంలో జరగనుండటంతో, స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల రింకూ ఉనికి జట్టుకు కీలకం కానుంది. భారత్ ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తేనే సెమీఫైనల్ రేసులో తమ అవకాశాలను మెరుగుపరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో రింకూ 'మిడాస్ టచ్' తిరిగి కనిపిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ఇద్దరూ ఇద్దరే

### విజయ్, రష్మికల డిగ్రీలపై సోషల్ మీడియా షేర్



టాలీవుడ్ ప్రేమజంట విజయ్ దేవరకొండ– రష్మిక మంధాన ఫిబ్రవరి 26న పెళ్లి బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వీరి వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇప్పటికే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఈ జంట అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా విద్యాభ్యాసానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లోకి రాకముందు విజయ్, రష్మిక ఇద్దరూ తమ చదువును పూర్తి చేసి తర్వాతే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ తొలుత హైదరాబాద్‌లోని లోకల్ స్కూల్‌లో చదివారు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హయర్ సెకండరీ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని లిటిల్ ప్లవర్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని భద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కామర్స్ డిగ్రీ చేశారు. డిగ్రీ పూర్తయ్యాకే సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. మొదట క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి, తరువాత 'పెళ్లిచూపులు' సినిమాతో హీరోగా గుర్తింపు పొందారు. ఇక రష్మిక మందన్న మొదట కూర్గ్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గొనికొప్పలోని స్కూల్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.అనంతరం బెంగుళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ లో సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశారు. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్ ప్రారంభించిన రష్మిక, తరువాత కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా సక్సెస్‌తో దక్షిణాది ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఇలా విజయ్ ? రష్మిక ఇద్దరూ డిగ్రీ పూర్తిచేసి తర్వాతే సినిమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో స్టార్ హోదాలో కొనసాగుతున్నారు. ఇప్పుడు పెళ్లి బంధంతో ఒకటవుతున్న ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వెడ్డింగ్ ఫోటోల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చదువులోనూ మెరుపులు మెరిపించిన ఈ స్టార్ కపుల్? జీవితంలోనూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.



# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.





# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

### తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదు-రవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు‘ అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్

ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.



CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861